# ప్రజా విముక్తి



## ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం 20 యేళ్ళ వార్షికోత్సవాల ప్రత్యేక సంచిక

# దేశవ్యాప్తంగా విప్లవ వర్గ పోరాటాన్ని- గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేయండి!

# భారత విప్లవోద్యమ నిర్మూలనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్' వ్యూహాత్మక దాడిని క్రియాశీలక ఆత్మరక్షణా యుద్ధం ద్వారా తిప్పికొట్టండి!

**పీఎల్‌జీఏ 20వ వార్షికోత్సవాలను 2020 డిసెంబర్ నుండి 2021 డిసెంబర్ వరకు విప్లవోత్సాహంతో, ఘనంగా జరపండి !**

**పీఎల్‌జీఏ ద్విదశాబ్ది ఉత్సవాల సందర్భంగా యావత్తు పార్టీ కమిటీలకు, సభ్యులకు; పీఎల్‌జీఏ కమాండ్లకు, కమాండర్లకు, పోరాట యోధులకు, ప్రజా మిలిషియా బలగాలకు, విప్లవ ప్రజా ప్రభుత్వాల, ప్రజా సంఘాల నాయకులకు, కార్యకర్తలకు సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎమ్‌సీ), సీపీఐ (మావోయిస్టు) పిలుపు!**

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

2000 డిసెంబర్ 2 భారత పీడిత ప్రజలు తమదైన ప్రజా విముక్తి గెరిల్లా సైన్యాన్ని (పీఎల్‌జీఏ) ఏర్పాటు చేసుకున్న రోజు. భారత విప్లవోద్యమ నిర్మాతలు, మన పార్టీ సంస్థాపకులు, ఉపాధ్యాయులు, అమరులు కామ్రేడ్స్ చారు మజుందార్, కన్హయ్ చటర్జీల దిశానిర్దేశంలో, అమరులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళీల సూర్తితో, వేలాది అమరుల కలలను సాకారం చేయడానికి ఆరోజు మన పీఎల్‌జీఏ నిర్మాణమయింది. రానున్న డిసెంబర్ 2 నాటికి మన వీర పీఎల్‌జీఏకు 20 ఏళ్లు నిండుతాయి. ఈ సందర్భంగా యావత్తు పార్టీ కమిటీలకు, కమాండ్లకు, పార్టీ సభ్యులకు, పీఎల్‌జీఏ కమాండర్లకు, యోధులకు, విప్లవ ప్రజా ప్రభుత్వాల, ప్రజాసంఘాల నాయకులకు-కార్యకర్తలకు, ప్రజా మిలిషియా కమాండర్లకు, సభ్యులకు, విప్లవ ప్రజానీకానికీ సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎమ్‌సీ), సీపీఐ (మావోయిస్టు) విప్లవాభినందనలు తెలియజేస్తోంది. గత 20 సంవత్సరాలుగా భారత విప్లవోద్యమ పురోగమనానికి కృషి చేస్తున్న కామ్రేడ్స్‌కందరికీ, విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్' దాడిని ఓడించేందుకు గత సంవత్సర కాలంగా సాగుతున్న రాజకీయ, సైనిక, నిర్మాణ, సాంస్కృతిక కృషిలో పాల్గొంటున్న కామ్రేడ్స్‌కందరికీ ఈ సందర్భంగా సీఎమ్‌సీ విప్లవాభినందనలు తెలియజేస్తోంది.




ఈ రెండు దశాబ్దాల కాలంలో భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతోనూ 4,483 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. ఇందులో 839 మంది మహిళా కామ్రేడ్స్ వున్నారు. ఇందులో శత్రువుపై మన పీఎల్‌జీఏ బలగాలు చేసిన దాడులలో, కౌంటర్ దాడుల్లో 283 మంది కామ్రేడ్స్ అమరులు కాగా మిగతా కామ్రేడ్స్ శత్రువు మన పీఎల్‌జీఏ బలగాలపై, విప్లవ ప్రజలపై చేసిన దాడులలో (ఎన్‌కౌంటర్లలో-శత్రు కోవర్ట్ ఆపరేషన్లలో-బూటకపు ఎన్‌కౌంటర్లలో), జైళ్లల్లో, అనారోగ్యాలతో, దుర్ఘటనలతో, ఇతర కారణాలతో అమరులయ్యారు. విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో భారత దోపిడీ పాలకవర్గాలు దఫదఫాలుగా సాగించిన పలు విప్లవ ప్రతిఘాతుక వ్యూహాత్మక దాడి పథకాలను

ఓడించేందుకు ఎత్తుగడల ఎదురుదాడులను, క్యాంపెయిన్‌లను సాహసోపేతంగా విజయవంతం చేసే క్రమంలో; శత్రు సాయుధ బలగాలు మన బలగాలపై చేసిన దాడులను సాహసోపేతంగా ప్రతిఘటిస్తూ నాయకత్వ కామ్రేడ్స్‌ను, పార్టీ, పీఎల్‌జీఏ బలగాలను, విప్లవ ప్రజానీకాన్ని కాపాడే క్రమంలో; ఇతర కారణాలతో అసువులు బాసిన వీర గెరిల్లాలకూ, అమరులందరికీ సీఎమ్‌సీ తలవంచి వినమ్రంగా విప్లవ జోహార్లర్పిస్తోంది. అమరులు ఆచరించిన కమ్యూనిస్టు జీవన విలువలను, శతృవుకు తలవంచని వారి ధీరోదాత్తతను, చావుకు వెరువని, అలుపెరుగని పోరాట శైలిని, ప్రజల పట్ల వారి అంకిత భావాన్ని ఆదర్శాలుగా తీసుకుని ఆచరిద్దాం. వారి ఆశయసాధనకై, వారి కలల సాఫల్యం కోసం చివరి వరకు పోరాడుదామని శపథం చేద్దాం.

దేశవ్యాప్తంగా మన ఉద్యమ ప్రాంతాలలో శతృవు సాగించిన దాడుల్లో, శత్రువుపై మన పీఎల్‌జీఏ నిర్వహించిన గెరిల్లాయుద్ధ చర్యల్లో గాయపడ్డ కామ్రేడ్స్ త్వరగా కోలుకొని సమరోత్సహంతో సమర రంగంలోకి దూకుతారని సీఎమ్‌సీ విశ్వసిస్తోంది.

పీఎల్‌జీఏ ఏర్పడి 20 యేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ సంవత్సరం డిసెంబర్ 2 నుండి 2021 డిసెంబర్ 2 వరకు సంవత్సర కాలంపాటు దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలంతటా గ్రామాల్లో, పట్టణాల్లో పీఎల్‌జీఏ 20వ వార్షికోత్సవాలను విప్లవోత్సాహంతో, ఘనంగా జరపాల్సిందిగా యావత్తు పార్టీ శ్రేణులకు, పీఎల్‌జీఏ యూనిట్లకు, విప్లవ ప్రజా ప్రభుత్వాలకు, ప్రజాసంఘాలకు, విప్లవ ప్రజానీకానికీ సీఎమ్‌సీ పిలుపునిస్తోంది. శతృవు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్' వ్యూహాత్మక దాడి నుంచి పార్టీనీ, పీఎల్‌జీఏనీ పరిరక్షించి బలోపేతం చేసే లక్ష్యంతో, గత సంవత్సరం మన కేంద్రకమిటీ పిలుపునుసరించి, దేశవ్యాప్తంగా 2020 డిసెంబర్ నుండి 2021 డిసెంబర్ వరకు కన్సాలిడేట్ క్యాంపెయిన్‌ను కొనసాగించాలనీ, ఆయా రాష్ట్రాల పరిస్థితులను బట్టి ఈ సంవత్సర కాలంలో విప్లవ ప్రచారం, ప్రతిఘటన, కన్సాలిడేషన్ కార్యక్రమాలను సమన్వయంతో నడపాలనీ సీఎమ్‌సీ పిలుపునిస్తోంది.

**గత 20 సంవత్సరాల కాలంలో పీఎల్‌జీఏ సాధించిన విజయాలు:**

మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సిద్ధాంతం ప్రకారం దోపిడీ వర్గాలను అధికారం నుండి కూలదోసి పీడిత వర్గాల అధికారాన్ని స్థాపించడమే విప్లవపు మౌలిక కర్తవ్యం, కేంద్ర కర్తవ్యం. ఈ కర్తవ్య సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ బలమైన ప్రజాసైన్యాన్ని, బలమైన విప్లవ ఐక్యసంఘటనను నిర్మిస్తుంది. అవి బలమైన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పనిచేస్తాయి. అందులో భాగంగా మన పీఎల్‌జీఏ కూడా మన పార్టీ నాయకత్వంలో పని చేస్తున్నది. అందుకే గత 20 సంవత్సరాల పీఎల్‌జీఏ విజయాలను పార్టీ విజయాల నుండి విడదీసి చూడలేము. కాబట్టి ఈ 20 సంవత్సరాల్లో విప్లవ వర్గ పోరాటాన్ని అభివృద్ధి చేస్తూ మన రాజకీయ-మిలిటరీ పంథాను సుసంపన్నం చేసుకోవడంలో, ప్రజాసైన్య నిర్మాణం-ప్రజాయుద్ధ నిర్వహణలో, విప్లవ ప్రజా రాజ్యాధికార నిర్మాణంలో మనం సాధించిన విజయాల గురించి సంక్షిప్తంగా చూద్దాం.

మన దేశ నిర్దిష్ట పరిస్థితులకు మా-లె-మా సిద్ధాంతాన్ని అన్వయించుకుని మనం (మునుపటి ఎంసీసీ, సీపీఐ (ఎమ్-ఎల్)) 1970లోనే మౌలికంగా సరైన రాజకీయ-మిలిటరీ పంథాను నిర్ణయించుకున్నాం. ఆ పంథాను అమలు చేస్తూ భారత విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేసే క్రమంలో 2000 డిసెంబర్ 2 నాడు ప్రజా విముక్తి గెరిల్లా సైన్యాన్ని నిర్మించాం. 2004లో ఐక్య పార్టీ - భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) స్థాపనానంతరం 2007లో జరిగిన ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్‌లో మన రాజకీయ-మిలిటరీ పంథాను మరింత సంపద్వంతం చేసుకున్నాం. ఈ పంథాపై ఆధారపడి సైద్ధాంతికంగా, రాజకీయంగా, మిలిటరీపరంగా, నిర్మాణపరంగా, సాంస్కృతికంగా ఎన్నో విలువైన అనుభవాల్ని సంపాదించాం.

పీఎల్‌జీఏని ప్రజా విముక్తి సైన్యం(పీఎల్ఏ)గా, గెరిల్లాయుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేయడం ద్వారానే గెరిల్లా జోన్లను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేయగలుగుతామనే సైద్ధాంతిక స్పష్టతతో మన ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ దండకారణ్యం, బిహార్-ఝార్ఖండ్‌లను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేసే కేంద్ర కర్తవ్యాన్ని రూపొందించింది. ఇది సైద్ధాంతికంగా, రాజకీయంగా మా-లె-మా అన్వయింపులో, మావోయిస్టు ప్రజాయుద్ధ నియమాల అన్వయింపులో సకారాత్మక అనుభవం.

2007 నాటి ఐక్యతా కాంగ్రెస్ అనంతరం మన రాజకీయ-మిలిటరీ పంథాను ఆచరణలోకి తీసుకెళ్తూ పీఎల్‌జీఏని పీఎల్ఏగా అభివృద్ధి చేయడం కోసం కృషి చేసాం. ఈ క్రమంలో బేస్ ఫోర్స్‌గా వందలాది ప్రజా మిలీషియా యూనిట్లను, సెకండరీ బలగాలుగా పలు ఎల్‌జీఎస్‌లను (Local Guerilla Squad), ఎల్ఓఎస్‌లను (Local Organisational Squad), గెరిల్లా ప్లాటూన్లను, మెయిన్ ఫోర్స్‌గా పలు గెరిల్లా ప్లాటూన్లు, గెరిల్లా కంపెనీలను ఏర్పరచాం. గెరిల్లా బెటాలియన్ ఫార్మేషన్లను కూడా ప్రారంభించాం. పీఎల్‌జీఏను రాజకీయంగా, సైనికంగా, నిర్మాణపరంగా సరిగా నడపడం కోసం కేంద్ర, స్పెషల్ ఏరియా/స్పెషల్ జోన్/రాష్ట్ర మిలటరీ కమీషన్లను, ఆయా పీఎల్‌జీఏ ఫార్మేషన్లలో పార్టీ నిర్మాణాలతో పాటుగా పంచాయతి మిలిషియా కమాండ్ల నుండి మొదలుకుని వివిధ కేంద్ర రీజనల్ బ్యూరోల స్థాయి వరకు కమాండ్లను, వివిధ స్థాయిల్లో వివిధ అనుబంధ విభాగాలను నిర్మించాం.

వివిధ గెరిల్లా జోన్లలో ఉద్యమ బలాబలాల ఆధారంగా విప్లవ వర్గపోరాటాన్ని అభివృద్ధి చేసేందుకు, తద్వారా ఏర్పడిన/అభివృద్ధి చెందిన ప్రజాపునాదిపై ఆధారపడి గెరిల్లాయుద్ధాన్ని ఉన్నతస్థాయికి అభివృద్ధి చేసేందుకు ప్రజాకృషిని, సైనిక కృషిని సమన్వయించి నడపడంలో అనుభవాన్ని సంపాదించుకున్నాం. గెరిల్లాయుద్ధాన్ని చిన్న, మధ్య, పెద్ద రకం చర్యల ద్వారా వికేంద్రీకృత, కేంద్రీకృత చర్యల ద్వారా, క్యాంపెయిన్‌ల రూపంలో సాగించే అనుభవాన్ని సంపాదించుకున్నాం. ఈ అనుభవాలను సంశ్లేషించుకున్నాం. 2007 నుండి 2011 మధ్యకాలంలో గెరిల్లాయుద్ధాన్ని వున్నత స్థాయిలో సాగిస్తూ, మొబైల్ యుద్ధ లక్షణాలతో కూడిన కొన్ని గెరిల్లా చర్యలను నిర్వహించాం. వీటన్నింటి ద్వారా పీఎల్‌జీఏని పీఎల్ఏగా, గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేసే ప్రక్రియ, క్రమం గురించి మనకు అనుభవపూర్వక స్పష్టత చేకూరింది.

విముక్తి ప్రాంతాలను స్థాపించే లక్ష్యంతో విశాల ప్రాంతాలలో ప్రజా

పోరాటాలను, విప్లవ వర్గ పోరాటాన్ని, గెరిల్లా యుద్ధాన్ని విస్తృతంగా-తీవ్రంగా కొనసాగిస్తూ విప్లవ ప్రజా రాజ్యాధికార అంగాలను డీకే, బీజే, ఏఓబీ, పశ్చిమ బెంగాల్, ఒడిశా, మహారాష్ట్ర (బాలాఘాట్-గోందియా)లలో గ్రామస్థాయిలో, డీకే, ఏఓబీల్లో ఏరియా స్థాయిలో నిర్మించాం. డీకేలో మరింత ఉన్నతస్థాయిలో డివిజనల్ (జిల్లా) స్థాయిలో విప్లవ ప్రజా రాజ్యాధికార అంగాల్ని నిర్మించాం. ఇందులో డీకేలో ప్రాథమిక స్థాయిలో నూతన ప్రజాస్వామిక ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక వ్యవస్థలను నిర్మించడంలో అనుభవం సంపాదించాం. ఈ ప్రాంతాలు గెరిల్లా యుద్ధ వ్యూహాత్మక కర్తవ్యాల సాధనకు గెరిల్లా బేసులుగా ఉపయోగపడుతున్నాయి. ఏరియా, డివిజనల్ గెరిల్లా బేసుల ఆధారంగా డీకే సెంట్రల్ రీజియన్‌లోని ఇతర రాష్ట్రాల ఉద్యమాలకు దన్నుగా నిలబడింది. బీజే ప్రధాన గెరిల్లాజోన్‌గా నిలబడి ఈస్ట్రర్న్ రీజియన్‌లోని ఇతర రాష్ట్రాల ఉద్యమాలకు దన్నుగా నిలబడింది.

మావోయిస్టు ప్రజాయుద్ధ నియమాల అన్వయింపులో భాగంగా ప్రజాసైన్య నిర్మాణంతో పాటు, ప్రజాయుద్ధ నిర్వహణలో భాగమైన ఆత్మరక్షణ-దాడి, తిరోగమనం-పురోగమనం, ఓటమి-గెలుపు స్థితుల్లో అనుసరించాల్సిన ఎత్తుగడలను రూపొందించడంలో కొంత అనుభవం సంపాదించాం. ఎప్పటికప్పుడు శత్రు దాడి స్థాయిలో, స్వభావంలో వస్తున్న మార్పులను విశ్లేషిస్తూ శత్రుదాడిని తిప్పికొట్టడం కోసం మన పార్టీ-పీఎల్‌జీఏ అనుసరించాల్సిన దాడి-ఆత్మరక్షణ ఎత్తుగడలను రూపొందిస్తున్నాం.

వేలాది సంఖ్యలో, అనేక బ్యాచులుగా పోలీసు, పారా మిలిటరీ, కమాండో బలగాలు గెరిల్లా బేసుల్లో చొరబడ్డప్పుడు, మన పీఎల్‌జీఏ బలగాలను కేంద్రీకరించి, ఆ శత్రు బలగాల్లో ఒక భాగాన్ని విడదీసి నిర్మూలించే ఎత్తుగడను అమలు చేయడంలో ఒక మేరకు అనుభవం సంపాదించాం.

ప్రాథమిక స్థాయి ఇంప్రూవైజ్‌డ్ ఆర్టిలరి ఆయుధాలను అభివృద్ధి చేసుకున్నాం.

గత 20 సంవత్సరాల్లో మన వీర పీఎల్‌జీఏ 208 పెద్దరకం, 318 మధ్యరకం, 3,948 చిన్నరకం గెరిల్లా చర్యల్ని నిర్వహించింది. ఈ కాలంలో అనేక రకాల ఎత్తుగడల ద్వారా ఈ గెరిల్లా చర్యల్ని నిర్వహించింది. వాటి గురించి ఇక్కడ పేర్కొంటున్నాం.

గత రెండు దశాబ్దాల కాలంలో, 2006 వరకు బిహార్-ఝార్ఖండ్ (బీజే), దండకారణ్యం (డీకే), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ (2001 నుంచి ఏఓబీ), ఉత్తర ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్‌లలో పీఎల్‌జీఏ గెరిల్లాయుద్ధాన్ని విస్తృతంగా-తీవ్రంగా సాగించింది. 2007 నుండి బీజే, డీకేలతో పాటు, 2011 వరకు పశ్చిమబెంగాల్‌లో, 2014 నుంచి నూతన తూర్పు బిహార్-ఈశాన్య ఝార్ఖండ్ (తూ.బి.-ఈ.ఝా.) ప్రాంతంలో అది కొనసాగింది. 2006 నుంచి ఆంధ్ర-ఒడిశా బార్డర్ (ఏఓబీ)లో కొన్ని పెద్ద, మధ్యరకం చర్యలతో పాటు పలు చిన్న గెరిల్లా చర్యలు నిర్వహించింది. తెలంగాణ, బాలఘాట్-గోందియాలలో/2016 నుంచి మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్ (ఎమ్ఎమ్‌సీ) ప్రాంతంలో, ఒడిశా, కర్ణాటక/2012 తర్వాత ట్రైజంక్షన్‌లో చిన్న గెరిల్లా చర్యలను నిర్వహించింది.

గత రెండు దశాబ్దాల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విప్లవ ప్రతిఘాతక పథకాల్ని-దాడుల్ని పార్టీ నాయకత్వంలో, ప్రజల క్రియాశీల భాగస్వామ్యంతో పీఎల్‌జీఏ గెరిల్లాయుద్ధ చర్యల ద్వారా తిప్పికొడుతూ వస్తోంది. ఈ క్రమంలో శత్రువు దెబ్బతిన్న ప్రతిసారి ముందుకు తెచ్చిన నూతన ఎత్తుగడలను నూతన ప్రతిదాడి ఎత్తుగడలతో తిప్పికొట్టింది.

2005 నుండి 2009 మధ్యకాలంలో సల్వాజుడుం, సేంద్ర, శాంతివాహిని/శాంతిసేన, నాగరిక్ సురక్షా సమితి లాంటి విప్లవ ప్రతిఘాతక శ్వేత మిలిషియాలను ముందుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగించిన దాడులను దేశంలోని ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాల్లో, గెరిల్లా జోన్లలో వందలాది గెరిల్లా చర్యల్ని నిర్వహించి ఓడించింది.

మైన్‌ప్రూఫ్ వాహనాల (ఎంపీవీ) ద్వారా ఉద్యమ ప్రాంతాల్లో దాడులకు వచ్చే శత్రు సాయుధ బలగాలపై డీకేలో పదేడ ఆంబుష్ నుండి కాసారం వరకు, బీజేలో సరండా ఆంబుష్ నుంచి అవస్పత్ ఆంబుష్ వరకు, ఏఓబీలో తెల్లరాయి ఆంబుష్‌లోనూ, ఇలా ఉద్యమ ప్రాంతాలంతటా అనేక చోట్ల ఎంపీవీలను పేల్చివేసి, శత్రువును నిర్మూలించి వాడి ఈ ఎత్తుగడను తిప్పికొట్టింది.

బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ధరించి మోటారు సైకిళ్లపై వేగంగా ప్రయాణించి గెరిల్లాలను దెబ్బతీయడానికి పూనుకున్న శత్రువుపై ఉద్యమ ప్రాంతాల్లో అనేక చోట్ల ఆంబుష్‌లు చేసి శత్రువును దెబ్బతీసింది.

కాలినడకన ఎక్కువ సంఖ్యలో లోతట్టు ప్రాంతాల్లోకి చొరబడి మాపింగ్‌అప్ చర్యలు, కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్న శత్రు బలగాల వెంటబడి వాడిని ఎక్కువ సంఖ్యలో నిర్మూలించిన చర్యగా, యుద్ధ విన్యాసాల్లో గుణాత్మక మార్పును ప్రారంభించిన చర్యగా ఉర్పల్‌మెట్ట ఆంబుష్‌కు ఒక విశేష ప్రాధాన్యత వుంది. ఆ తర్వాతి కాలంలో కాలినడకన వచ్చే శత్రువును దండకారణ్యంలో, బిహార్-ఝార్ఖండ్‌లో అనేక చోట్ల, ఇతర ప్రాంతాలలో కూడా దెబ్బతీసింది.

గెరిల్లాయుద్ధాన్ని అడ్డుకునే లక్ష్యంతో శత్రువు అమలు చేస్తున్న కార్పెట్ సెక్యూరిటీ ఎత్తుగడను ఎదుర్కొంటూ గత 15 సంవత్సరాలుగా కార్పెట్ సెక్యూరిటీ ప్రాంతాలలో వందలాది గెరిల్లా చర్యలను నిర్వహిస్తున్నది.

శత్రు రోడ్డు ఓపెనింగ్ పార్టీ(ఆర్ఓపీ)లను దెబ్బతీస్తూ శత్రు సప్లయిలను, శత్రు బలగాల తరలింపులను, ప్రభుత్వ, పోలీసు అధికార్ల పర్యటనలను ఒక మేరకు అడ్డుకుంటున్నది.

గెరిల్లాయుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చేయాలనే 2007 ఐక్యత కాంగ్రెస్ నిర్ణయాన్ని అనుసరించి ఏప్రిల్ 6, 2010న ముకరం (డీకే) వద్ద ఒక పెద్ద ఆంబుష్ నిర్వహించి సీఆర్‌పీఎఫ్‌కు చెందిన ఒక కంపెనీ బలగాల్ని (మొత్తం 76 మందిని) తుడిచిపెట్టింది. ఇదే వరుసలో డీకేలో కొంగెర, మదన్‌వేడ, కన్సల్‌పాడు, బుర్కపాల్, బిహార్-ఝార్ఖండ్‌లో కజరా-లఖీసరాయ్, ధర్‌ధరియా, ఛిపాదొహార్, భండరియా, కాలాపహాడ్, చక్కర్‌బాంధా, బుధాపహాడ్, సరైకేలా-ఖర్‌సావా-తిరిడీహ్ ఆంబుష్‌లలో, బాందు-పందువా, అమువాటీకర్, ఆపరేషన్ హిల్ విజయ్, ఆపరేషన్ మాన్‌సూన్‌లకు వ్యతిరేకంగా ఎదురుదాడి చర్యలలో, ఏఓబీలో మంత్రియాంబ (బయిపరిగుడా), రాల్లగడ్డ, సుంకి-సుపాల్‌పుట్, ఒడిశాలో సన్‌బయిల్ ఆంబుష్‌లలో చెప్పుకోదగిన సంఖ్యలో శత్రు బలగాలను నిర్మూలించింది. పశ్చిమ కనుమల్లోని ట్రైజంక్షన్‌లో మరో యుద్ధరంగాన్ని తెరిచే లక్ష్యంతో 2014-2015 మధ్య రాజకీయ-సైనిక క్యాంపెయిన్ నిర్వహించి విశాల ప్రజారాశులను విప్లవోద్యమం వైపు ఆకర్షించింది. మహారాష్ట్ర-మధ్యప్రదేశ్-ఛత్తీస్‌గఢ్(ఎంఎంసీ)లో ఎర్రప్రతిఘటనా

ప్రాంత లక్ష్యంతో పనిచేస్తోంది. ఏఓబీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యమాన్ని పునరుద్ధరించే కృషి సాగుతోంది.

గెరిల్లా బేసుల్లో చొరబడే శత్రువుపై ఇప్పటికీ ఎన్నోచోట్ల పీఎల్‌జీఏ గెరిల్లా యుద్ధం సాగిస్తూ గెరిల్లా బేసులను నిలబెడుతూ, కాపాడుతూ వుంది.

శత్రువు మన విప్లవోద్యమ ప్రాంతాలంతటా సివిల్, మిలిటరీ సప్లయిలను అడ్డుకుని మన గెరిల్లాయుద్ధాన్ని ఓటమిపాలు చేయడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నప్పటికీ స్థానిక వనరులపై ఆధారపడి గన్‌పౌడర్, బూబీట్రాప్స్, క్లేమోర్స్, మైన్స్, విల్లు బాంబులు, ఇంప్రూవైజ్‌డ్ ప్రాథమిక ఆర్టిలరి తయారు చేసుకుని గెరిల్లాయుద్ధాన్ని కొనసాగిస్తూ శత్రు ఎత్తుగడలను తిప్పికొడుతోంది.

దేశవ్యాప్తంగా ప్రజా శత్రువులైన రాజకీయ నాయకులను ఎందరినో పీఎల్‌జీఏ శిక్షించింది. ప్రజా శత్రువులైన కొంతమంది ఎంపీలను, ఎమ్‌ఎల్‌ఏలను, సర్పంచ్‌లను, బూర్జువా, రివిజనిస్టు, నయా రివిజనిస్టు, హిందుత్వ పార్టీల రాజకీయ నాయకులను నిర్మూలించింది. 2003లో అలిపిరిలో ఆంధ్రపదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై, 2007లో అదే రాష్ట్ర ముఖ్యమంత్రి జనార్ధన్‌రెడ్డిపై, 2008లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బుద్ధదేవ్‌పై సాహసిక ఆంబుష్‌లు నిర్వహించింది. 2013లో డీకేలో జీరంఘటీ వద్ద సల్వాజుడుం నాయకుడు, నరహంతకుడయిన మహేంద్రకర్మను తుడిచిపెట్టింది. డీకే, బీజేల్లో కొన్నిచోట్ల ఎస్పీ, ఏఎస్పీ ర్యాంకు పోలీసు అధికారులను నిర్మూలించింది.

శత్రు ఇంటలిజెన్స్-ఇన్‌ఫార్మర్-కోవర్ట్ వ్యవస్థను, విప్లవ ప్రతిఘాతకులను ఒక మేరకు దెబ్బతీస్తూ వస్తోంది.

2008లో ఏఓబీలోని బలిమెల రిజర్వాయర్‌లో ఒక పెద్ద ఆంబుష్ చేసి 38 మంది ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ పోలీసులను, మరో నలుగురు పోలీసులను నిర్మూలించింది. బిహార్-ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఏఓబీల్లో రైళ్లల్లో ప్రయాణించే శత్రు సాయుధ బలగాలపై పీఎల్‌జీఏ ఆంబుష్‌లు నిర్వహించింది. డీకే, బీజేల్లో కొన్నిచోట్ల హెలికాప్టర్లపై దాడి చేసి శత్రువును ఓ మేరకు నష్టపరిచింది. డీకే, బీజేల్లో అనేక చోట్ల నైట్ ఆంబుష్‌లు చేసింది.

ఉద్యమ ప్రాంతాలలో ప్రజాపునాది వున్న చోట విప్లవ ప్రజలను, మిలీషియాను కదలించి పలుమార్లు శత్రు సప్లయిల్ని స్వాధీనం చేసుకుంది, ప్రభుత్వ, విదేశీ బహుళజాతి-స్వదేశీ దళారీ కార్పొరేట్ కంపెనీల, భూస్వాముల, ప్రజా శత్రువుల ఆస్తులపై వందలాది సాబోటేజ్ చర్యల్ని నిర్వహించింది.

ఈ 20 ఏళ్ల కాలంలో దేశంలో దోపిడీ పాలకవర్గాలు నిర్వహించిన బూటకపు పార్లమెంటరీ ఎన్నికలను, అనేక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించే క్యాంపెయిన్లను విజయవంతం చేయడంలో భాగంగా టీసీఓసీలను (టాక్టికల్ కౌంటర్ అఫెన్సివ్ క్యాంపెయిన్)లను చేపట్టింది.

ఈ 20 ఏళ్ల కాలంలో బిహార్-ఝార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఏఓబీ, దండకారణ్యం, పశ్చిమ బెంగాల్‌ల్లో పదుల సంఖ్యలో రెయిడ్లు చేసి విలువైన అనుభవాల్ని సంపాదించింది. ఇందులో ఒక్కో రెయిడ్‌కు ఒక్కో ప్రాధాన్యత వుంది. బీజేలో గిరిడి, జహనాబాద్, జాజ్‌పూర్ రెయిడ్లు, ఏఓబీలో కలిమెల-మోటు సంయుక్త రెయిడ్, ఆర్.ఉదయగిరి మల్టిపుల్ రెయిడ్, కోరాపుట్ క్యాంపెయిన్, డీకేలో మురికినార్, రాణిబోదిలి రెయిడ్లు, పశ్చిమ బెంగాల్‌లో షిల్దా రెయిడ్, సీఎమ్‌సీ ప్రత్యక్ష నాయకత్వంలో ఈస్టర్న్, సెంట్రల్ రీజియన్ల సంయుక్త కమాండింగ్‌లో జరిగిన నయాగఢ్ రెయిడ్లకు ప్రత్యేక ప్రాధాన్యత వుంది.

ఈ సంవత్సరం అంటే 2020లో ఇప్పటి వరకు 99 గెరిల్లా చర్యల్ని నిర్వహించాం. ఇందులో ఒకటి (మినప ఆంబుష్) పెద్ద చర్య, 8 మధ్యరకం చర్యలు, 90 చిన్నరకం చర్యలు. ఇందులో మినప ఆంబుష్ ప్రత్యేకమైంది. మినప ఆంబుష్‌లో - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర పోలీసు బలగాల ముసుగులో దించిన భారత సైన్యపు కొన్ని యూనిట్లను, తెలంగాణ గ్రేహౌండ్స్ కమాండో బలగాలను, కోబ్రా కమాండో బలగాలను, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర కమాండో బలగాల్ని (ఎస్‌టీఎఫ్), జిల్లా స్థాయి కమాండో బలగాలైన డీఆర్‌జీ, పారామిలిటరీ బలగాలను పెద్దఎత్తున సమీకరించి చేపట్టిన ఆపరేషన్ 'ప్రహార్'ను తిప్పికొట్టి నూతనమైన, వున్నతమైన అనుభవాన్ని సంపాదించాం.

ఈ 20 సంవత్సరాల్లో పీఎల్‌జీఏ నిర్వహించిన గెరిల్లా చర్యల్లో శత్రు సాయుధ బలగాలకు చెందిన పోలీసు, పారా మిలిటరీ, కమాండో బలగాలకు చెందిన 2,958 మంది నిర్మూలించబడగా, 3,507 మంది గాయపడ్డారు. ఈ దాడులలో శత్రువు నుండి వివిధ రకాలకు చెందిన 3,208 ఆధునిక ఆయుధాల్ని, 1,52,899 తుటాల్ని పీఎల్‌జీఏ స్వాధీనం చేసుకుంది.

ఈ విధంగా గత రెండు దశాబ్దాల కాలంలో మన పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ అంతర్జాతీయంగా, దేశీయంగా వున్న అనుకూల విప్లవ పరిస్థితిని వినియోగించుకుని మా-లే-మా వెలుగులో దీర్ఘకాల ప్రజాయుద్ధ సూత్రాలను మన దేశ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించడం ద్వారా చెప్పుకోదగిన విజయాలు సాధించింది. దఫదఫాలుగా తీవ్రంగా కొనసాగుతున్న శత్రు బహుముఖ ఎల్ఐసీ వ్యూహాత్మక దాడులను తిప్పికొడుతూ సాధించిన ఈ విజయాలు అంతర్జాతీయంగానూ, దేశీయంగానూ ఎంతో ప్రాధాన్యతను కలిగినవి. ముఖ్యంగా, మన పార్టీ చేతిలో ఒక అద్భుత ఆయుధంగా వున్న పీఎల్‌జీఏ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో కార్మిక, కర్షక, మధ్యతరగతి వర్గాలను, విద్యార్థి-యువజలను, మహిళలను, దళితులను, ఆదివాసులను తరతమ స్థాయిల్లో వివిధ రూపాల్లో సమీకరించి ప్రజా పోరాటాలను నిర్మించడం; కళింగనగర్, నందిగ్రామ్, లాల్‌గఢ్, ప్రత్యేక తెలంగాణ, నారాయణపట్నా, నియంగిరి వంటి ప్రజా విజృంభణలను అభివృద్ధి చేయడం; ప్రజలను వివిధ బహిరంగ-రహస్య ప్రజాసంఘాలలో సంఘటితం చేయడంలో, ప్రత్యేకించి విప్లవోద్యమ ప్రాంతాలలో ఆ పోరాటాలను ప్రతిఘటనా పోరాటాలుగా అభివృద్ధి చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది. వివిధ పీడిత వర్గాల, సెక్షన్ల ప్రజా పోరాటవెల్లువను సృష్టించింది. కశ్మీర్, ఈశాన్య జాతుల విముక్తి పోరాటాలకు మద్దతుగా పీఎల్‌జీఏ దృఢంగా నిలిచింది. ఎర్రప్రతిఘటనా ప్రాంతాలలో/గెరిల్లాజోన్ పర్‌స్పెక్టివ్ ప్రాంతాలలో, గెరిల్లాజోన్లు-గెరిల్లా బేసులలో గెరిల్లాయుద్ధాన్ని-ప్రజాయుద్ధాన్ని తీవ్రతరం చేసింది. వ్యూహాత్మక ప్రాంతాలలో దోపిడీ పాలకవర్గాల రాజ్యాంగయంత్రాన్ని, భూస్వామ్య శక్తుల పెత్తనాన్ని ధ్వంసం చేసి ప్రత్యామ్నాయంగా విప్లవ ప్రజా రాజ్యాధికారాన్ని బీజప్రాయంగా స్థాపించింది.

ఈ రెండు దశాబ్దాలు అంతర్జాతీయంగా ఒక ప్రత్యేకతను కలిగి

వున్నాయి. సుదీర్ఘకాలంగా 'మార్గమధ్యంలో మలుపు'(Bend in the Road)లో వున్న పెరూ విప్లవోద్యమం బలహీనంగానే అయినప్పటికీ కొనసాగుతున్నది. ఫిలిప్పైన్స్‌లో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో విప్లవోద్యమం పురోగమిస్తోంది. టర్కీ విప్లవోద్యమం పునస్సంఘటితమయ్యేందుకు కృషి చేస్తోంది. అయితే నేపాల్‌లో మావోయిస్టు పార్టీ పది సంవత్సరాల పాటు సాగించిన ప్రజాయుద్ధానికి ద్రోహం చేసిన ప్రచండ, భట్టారాయ్‌ల నాయకత్వంలోని ఆధునిక రివిజనిజనిస్టు ముఠా పార్లమెంటరీ మార్గంలో కూరుకుపోయింది. కొలంబియాలో దీర్ఘకాలం పాటు సాయుధపోరాటం సాగిస్తున్న 'ఫార్క్' (FARC) పోరాట సంస్థ దోపిడీ పాలకవర్గాలతో చర్చలు జరిపి పార్లమెంటరీ మార్గాన్ని చేపట్టింది. మొత్తం మీద అంతర్జాతీయంగా విప్లవ శక్తులు తీవ్రమైన ప్రతికూల పరిస్థితుల మధ్య సోషలిజం-కమ్యూనిజం లక్ష్యంతో తమ తమ దేశాలలో విప్లవోద్యమాన్ని పురోగమింపజేయాల్సిన స్థితి ఉంది. ఈ స్థితిలో మన దేశంలో పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ మా-లే-మా అరుణపతాకను ఎత్తిపడుతూ సాధించిన విజయాలు ఎంతో ప్రాధాన్యతను కలిగినవి. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న ప్రజా పోరాటాలను సంఘటితం చేయడానికి, ప్రపంచవ్యాప్తంగా మావోయిస్టు శక్తుల మధ్య పెంపొందుతున్న సంఘీభావాన్ని మరింత బలోపేతం చేయడానికి, ప్రచండ-భట్టారాయ్, అవాకియన్‌ల ఆధునిక రివిజనిజాన్ని ఎండగట్టడానికి, కమ్యూనిజం వైపుగా నూతన సెక్షన్లను గెలుచుకోవడానికి ఈ విజయాలు తోడ్పడతాయి.

### విప్లవోద్యమ ప్రస్తుత స్థితి:

గత రెండు దశాబ్దాలలో మన పార్టీ నాయకత్వంలో విప్లవోద్యమం ఎగుడు-దిగుళ్లు, ఆటు-పోట్లు, వెనకడుగులు-ముందంజలు, మలుపులు-మెలికలు, పురోగమనాలు-తిరోగమనాలతో అసమానాభివృద్ధితో కొనసాగుతూ వచ్చింది. మన పార్టీలో, విప్లవోద్యమంలో 2001 నుండి 2011 వరకు 11 ఏళ్ల పాటు అనుకూల విషయాలు (పాజిటివ్స్) ప్రధానంగా వుండి, ఈ అనుకూలతలు పై చేయిలో వుండి, భారత విప్లవోద్యమం పురోగమన (అడ్వాన్స్) స్థితిలో వుండింది. అయితే గత 20 ఏళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మన ఉద్యమాన్ని నిర్మూలన కోసం అనేక విప్లవ ప్రతిఘాతక పథకాల్ని రూపొందించి తీవ్రమైన దాడులు చేస్తున్నాయి. శత్రు దాడుల్లో - 2004 నుండి 2009 వరకు సల్వాజుడుం, సెంద్ర తదితర శ్వేత మిలిషియాలను ముందుంచి చేసిన దాడులు, 2009 నుండి 2017 వరకు ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడి, 2017 నుండి ఇప్పటి వరకు 'సమాధాన్' దాడి కొనసాగడంతో దేశంలోని ఎర్ర ప్రతిఘటన ప్రాంతాల్లో, గెరిల్లా జోన్లలో మన పార్టీ, పీఎల్‌జీఏ, విప్లవ ప్రజాసంఘాలు, విప్లవ ప్రజా ప్రభుత్వాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కేంద్రకమిటి సభ్యుల నుండి మొదలుకొని గ్రామసెల్స్, గ్రామపార్టీ కమిటీల సభ్యుల వరకు అనేకమంది కామ్రేడ్స్ ప్రాణాలు కోల్పోయారు. అలాగే పీఎల్‌జీఏలో వివిధ స్థాయిల కమాండర్లు, యోధులు అనేకమంది శత్రు దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. అరెస్టు కావడం, దిగజారడం, ద్రోహులుగా మారడం వల్ల వర్గపోరాటానికి-గెరిల్లాయుద్ధానికి నాయకత్వం అందించే పార్టీ, పీఎల్‌జీఏ బలహీనపడ్డాయి. దీనికి ముఖ్య కారణం గెరిల్లాయుద్ధ నియమాలను, రహస్య పని పద్ధతులను సరిగా పాటించడంలో బలహీనత. దీనికితోడు వర్గపోరాటం ఫలితంగా, ప్రపంచీకరణ ఫలితంగా ఉత్పత్తి సంబంధాల్లో-వర్గ సంబంధాల్లో జరుగుతున్న మార్పులను విశ్లేషిస్తూ మన వర్గపోరాట కార్యక్రమంలో మార్పులు చేసుకుంటూ వర్గపోరాటాన్ని సరైన ఎత్తుగడలతో నడపడంలోని లోపాలు, బలహీనతల వల్ల భారత విప్లవోద్యమంలో పలు ప్రతికూల అంశాలు చోటు చేసుకున్నాయి. కొన్ని గెరిల్లాజోన్లు తాత్కాలిక సెట్‌బ్యాక్‌కు గురయ్యాయి. కొన్ని దెబ్బతిన్నాయి లేదా బలహీనపడ్డాయి. కొన్నింటి నుంచి మనం రిట్రీట్ కావాల్సి వచ్చింది లేదా పూర్తిగా ఖాళీ చేయాల్సి వచ్చింది. ఫలితంగా ప్రస్తుతం విప్లవోద్యమ ప్రాంతాలు కొన్ని ప్రధాన గెరిల్లాజోన్లుగా (ఇందులో కొన్ని గెరిల్లాబేసులు ఉన్నాయి), దెబ్బతిన్న గెరిల్లాజోన్లు/ఉద్యమ పునరుద్ధరణకు కృషి చేస్తున్న జోన్లుగా, ఎర్రప్రతిఘటనా ప్రాంతాలుగా/గెరిల్లాజోన్ పర్‌స్పెక్టివ్‌తో పనిచేసే ప్రాంతాలుగా, దెబ్బతిన్న పట్టణ, మైదాన ప్రాంతాలుగా, ప్రాథమిక ఉద్యమ ప్రాంతాలుగా ఉన్నాయి. ఈ ప్రతికూల స్థితిని మార్చి విప్లవోద్యమంలో నూతన వెల్లువను సృష్టించడానికి ఎక్కడికక్కడ ఎస్‌ఏసీ/ఎస్‌జడ్‌సీ/ఎస్‌సీ/ఎస్‌ఓసీలు రాష్ట్ర స్థాయి నుంచి ఏరియా స్థాయి వరకు ప్లీనాలలో ఉద్యమ స్థితిని సమీక్షించి, తక్షణ కర్తవ్యాలను రూపొందించుకున్నాయి, ఉద్యమాన్ని పరిరక్షించడానికి, పునస్సంఘటితం చేసి, బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాయి. ఈ స్థితిలో విప్లవోద్యమాన్ని పురోగమింపజేయటానికి విశాల పీడిత ప్రజానీకాన్ని రాజకీయంగా సమీకరించి, సమైక్యం చేసి వర్గపోరాటాన్ని-గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేయడం నేడు మనముందున్న ప్రధాన కర్తవ్యం.

### విప్లవోద్యమ పురోగమనానికి వర్గపోరాటాన్ని-గెరిల్లా యుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేద్దాం, విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్' దాడిని ఓడిద్దాం:

కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ/ఎన్‌డీఏ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 'సమాధాన్' దాడి మరింత తీవ్రంగా కొనసాగుతోంది. గత సంవత్సరపు ఆగస్టు నెలలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన ఢిల్లీలో 'వామపక్ష ఉగ్రవాద ప్రభావిత' రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం జరిగింది. ఈ సమావేశం రానున్న మూడేళ్ల కాలం (2019-2022)లో 'సమాధాన్' దాడిని సమర్థవంతంగా అమలు చేసే కార్యాచరణ పథకాన్ని (యాక్షన్ ప్లాన్‌ను) రూపొందించింది.

ఈ కార్యాచరణ పథకాన్ని దేశవ్యాప్తంగా మెరుగ్గా సమన్వయిస్తూ, సమర్థవంతంగా అమలు చేయడం కోసం, కశ్మీర్ గవర్నర్‌కు భద్రత వ్యవహారాల సలహాదారుగా వున్న విజయ్‌కుమార్‌ను అక్కడి నుండి బదిలీ చేసి తిరిగి కేంద్ర ప్రభుత్వానికి అంతర్గత భద్రత వ్యవహారాల సలహాదారుగా నియమించారు. విజయ్‌కుమార్ అంతర్గత భద్రత వ్యవహారాల సలహాదారు పదవిని చేపట్టిన వెనువెంటనే డిసెంబరులో 'వామపక్ష ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాల్లో'ని సివిల్, పోలీసు, పారా మిలిటరీ, ఇంటలిజెన్స్ వున్నతాధికారులతో సమావేశం చేసి 'ప్రహార్' పథకాన్ని రూపొందించాడు. దేశంలో ఇప్పటికీ విప్లవోద్యమం బలంగా వున్న 30 జిల్లాల్లో కేంద్రీకరించి దాడులు చేసి పార్టీ, పీఎల్‌జీఏ నాయకత్వాన్ని నిర్మూలించాలనేదే ఈ ప్రహార్ పథకం. ఈ ఆపరేషన్ 'ప్రహార్'ను నిర్వహించడం కోసం గుట్టుచప్పుడు కాకుండా భారత

సైన్యానికి చెందిన కొన్ని యూనిట్లను రంగంలోకి దించారు. ఆయా రాష్ట్రాల్లోని జిల్లా, రాష్ట్ర కమాండో బలగాలను, కోబ్రా కమాండో బలగాలను, సరిహద్దు రాష్ట్రాల కమాండో బలగాలను (ఉదాహరణకు దండకారణ్యంలో చేపట్టే ఆపరేషన్లలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్ బలగాలను దించడం), భారత సైన్యపు యూనిట్లను కలిపి దాడులు చేసేలా ఈ దుష్ట పథకం రూపొందింది.

ఈ ప్రహార్ దాడి ఈ సంవత్సరం జనవరి నుండి విప్లవోద్యమం బలంగా వున్న 30 జిల్లాల్లో కొనసాగుతోంది. సమాధాన్ దాడి మొదలయినప్పటి నుండి శత్రు సాయుధ బలగాలు కొనసాగించే కౌంటర్ గెరిల్లా వార్ దాడుల్లో తీవ్రమైన మార్పులు వచ్చాయి. అప్పటి నుండి శత్రు సాయుధ బలగాలు భారీ సంఖ్యలో దాడులు జరపడం, రెండు-మూడు వలయాలుగా ఏర్పడి దాడులు చేయడం, ఆర్టిలరీ-ఆర్‌పీజీ, మోర్టార్స్, యూబీజీఎల్స్-షెల్లింగ్ చేయడం తీవ్రతరమైంది.

విప్లవోద్యమ ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం బెటాలియన్ల కొద్ది అదనపు పారా మిలిటరీ బలగాలను దించుతూ కార్పెట్ సెక్యూరిటీ వ్యవస్థను విస్తృతం-బలోపేతం చేస్తున్నారు. దీంతో నేడు విప్లవోద్యమ ప్రాంతాల్లో 6 లక్షలకు పైబడిన సంఖ్యలో పోలీసు, పారా మిలిటరీ, కమాండో బలగాలున్నాయి.

విప్లవోద్యమాన్ని పురోగమింపజేయటానికి విశాల ప్రజానీకాన్ని సమీకరించి వర్గపోరాటాన్ని తీవ్రతరం చేస్తూ ప్రజా పునాదిని పెంచుకోవడం ద్వారానే పార్టీని, పీఎల్‌జీఏను పటిష్టవంతం చేసుకోగలం. తద్వారా గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేస్తూ 'సమాధాన్' దాడిని ప్రతిభావంతంగా తిప్పికొట్టగలుగుతాం. అందుకోసం రానున్న కాలంలో కింద పేర్కొంటున్న సైద్ధాంతిక, రాజకీయ, సైనిక, నిర్మాణ, సాంస్కృతిక కర్తవ్యాల అమలుకోసం కృషి చేద్దాం.

మన పార్టీ 16వ వార్షికోత్సవాల సందర్భంగా మన కేంద్రకమిటి, పార్టీని శత్రువుకు అభేద్యమైన, బలమైన రహస్య పార్టీగా తీర్చిదిద్దండనే పిలుపులో భాగంగా ఇచ్చిన కర్తవ్యాల అమలుకు ప్రాధాన్యతనీయాలి.

దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలంతటా ప్రజాపునాదిని పెంచడం వర్గపోరాటంలో ప్రాథమికమైనదనే అవగాహనతో ఉద్యమ బలాబలాలు, ఆయా ప్రాంతాల పీడిత ప్రజల పోరాట సంసిద్ధత ఆధారంగా ప్రజలను చట్టబద్ధ-చట్ట వ్యతిరేక, బహిరంగ-రహస్య పోరాట, నిర్మాణ రూపాల్లో కదిలించాలి/సంఘటితం చేయాలి. ప్రజల దైనందిన, మౌలిక సమస్యలపై సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాన్ని తీవ్రతరం చేయాలి. ఈ పోరాటాల్లో కదిలే క్రియాశీల, సమరశీల నూతన శక్తులను బహిరంగ-రహస్య విప్లవ ప్రజా సంఘాల్లో సంఘటితం చేసుకుని, మన ప్రజా పునాదిని బలోపేతం చేసుకోవాలి. అత్యంత రహస్య పద్ధతుల్లో పార్టీని నిర్మించడం, పటిష్టం చేసుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

గత కొద్ది సంవత్సరాలుగా మనం కొనసాగిస్తున్న బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు వ్యతిరేక పోరాటాల్ని ఉద్యమ ప్రాంతాలంతటా, దేశవ్యాప్తంగా విస్తృతం చేసి, పటిష్టవంతం చేయాలి. మైదాన, పట్టణ ప్రాంత పార్టీ కాడర్లు బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టుల దాడులకు గురవుతున్న పీడిత ప్రజలను సంఘటితం చేసి ప్రతిఘటించాలి.

విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' దాడిని ఓడించడం కోసం దేశవ్యాప్తంగా మనం మొదట మన పార్టీ, పీఎల్‌జీఏను, ప్రజా సంఘాలను, ప్రజా రాజ్యాధికార అంగాలను శత్రు దాడి నుండి కాపాడుకోవాలి. 'సమాధాన్' దాడిని ఓడించడానికి మొదట మన నష్టాల నివారణకు రహస్య పనివిధానం అమలులో, గెరిల్లా యుద్ధ నియమాల అమలులో జరుగుతున్న లోపాలను సరిదిద్దుకోవాలి. మొదట మన శక్తులను కాపాడుకుంటేనే, చురుకైన ఆత్మరక్షణా ఎత్తుగడలలో భాగంగా శత్రువుపై దాడులు చేయగలుగుతాం. రూపొందించుకున్న రహస్య పని విధానపు, గెరిల్లా యుద్ధపు నియమాలను అమలు చేయడంలోని లోపాల ఫలితంగా మన పార్టీ, పీఎల్‌జీఏ బలగాలు నష్టపోవడంతో మన పోరాట సామర్థ్యం తగ్గిపోతున్నది. అందువల్ల నష్టాల్ని నివారించుకుంటూ, మన బలగాల్ని కాపాడుకుంటూ, మన పోరాట సామర్థ్యాన్ని పెంచుకోవాలి. ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాల్లో, గెరిల్లాజోన్లల్లో టీసీఓసీలు చేపడుతూ శత్రువుపై మన శక్తిమేరకు గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించాలి.

ఇందులో భాగంగా శత్రు కార్పెట్ సెక్యూరిటీని బలహీనపరిచేలా, ఆ ప్రాంతాల్లో శత్రువు సంఘటితపడకుండా గెరిల్లాయుద్ధ ఎత్తుగడలను మరింత అభివృద్ధి చేయాలి. మిలీషియా ద్వారా ఆ ప్రాంతాల్లో నిరంతరం శత్రువును చికాకు పరచాలి. ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలు కలిసి ఆ ప్రాంతాల్లో మైన్ యుద్ధతంత్రాన్ని విస్తృతం చేయాలి. స్నైపర్ టీములతోపాటు అనేక రూపాల్లో చిన్న టీముల్ని ఏర్పరచి పోలీసు, పారా మిలిటరీ, కమాండో బలగాలను నిర్మూలించాలి. వీటితోపాటుగా శత్రువుకు మన ఉద్యమ సమాచారాన్ని అందించే ఇంటిలిజెన్స్/ఇన్‌ఫార్మర్ వ్యవస్థను, వాడికి అన్ని విధాలా సహకరిస్తున్న మాజీలను ఎప్పటికప్పుడు దెబ్బతీయాలి. దానికోసం నిరంతరం రాజకీయ-సైనిక-నిర్మాణ కృషిని కొనసాగించాలి. వీటన్నింటి ద్వారా శత్రు కార్పెట్ సెక్యూరిటీని బలహీనపరచాలి.

ప్రజా పునాది, టెర్రయిన్ అనుకూలత, పీఎల్‌జీఏ ఫార్మేషన్ల స్థాయి ఆధారంగా దొరికిన అవకాశాల్ని మెరుగ్గా ఉపయోగించుకుంటూ చిన్న, మధ్య, పెద్దరకపు గెరిల్లా చర్యల ద్వారా సాయుధ శత్రువును వీలైనంత ఎక్కువ మందిని నిర్మూలించి ఆయుధాలు-మందుగుండు స్వాధీనం చేసుకోవాలి. బలగాల కేంద్రీకరణ-వికేంద్రీకరణ ఎత్తుగడలపై పట్టు సంపాదిస్తూ చిన్న, మధ్యరకపు వికేంద్రీకరణ చర్యల్ని విస్తృతం చేస్తూనే అన్నిరకాల సన్నాహాలను పూర్తి చేసుకుని బలగాలను కేంద్రీకరించి శత్రువును పెద్దసంఖ్యలో నిర్మూలించాలి.

కార్పెట్ సెక్యూరిటీ ప్రాంతాల్లో సహితం ప్రజా రాజ్యాధికారాన్ని అమలు చేయడంలో మనకు లభిస్తున్న నూతన అనుభవాల ఆధారంగా విప్లవ ప్రజా కమిటీలను/జనతన సర్కార్లను చురుగ్గా పని చేయించాలి.

సామ్రాజ్యవాద, భూస్వామ్య విషసంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుతూ నూతన ప్రజాస్వామిక సంస్కృతిని అభివృద్ధి చేసేందుకు సాంస్కృతిక రంగంలో సృజనాత్మక పద్ధతులలో కృషి చేయాలి. ప్రజలకు సేవకులుగా, వారితో భుజం-భుజం కలిపి పోరాడే సహయోధులు/యోధులుగా పార్టీ, పీఎల్‌జీఏ శ్రేణులు/బలగాలలో కమ్యూనిస్టు విలువలను పెంపొందించడం కోసం ప్రత్యేక కృషి జరపాలి.

పీఎల్‌జీఏను రాజకీయంగా-మిలిటరీపరంగా-నిర్మాణపరంగా సంఘటితం (కన్సాలిడేషన్) చేసుకోవాలి.

పైన పేర్కొన్న కర్తవ్యాల సాధన కోసం కృషి చేస్తూ రోజువారీగా గానీ, నెల వారీగా గానీ చిన్న చిన్న విజయాల్ని సాధించాలి. చిన్న విజయాల ఆధారంగా పెద్ద విజయాలు సాధించాలి.

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

ప్రస్తుతం కరోనా వైరస్ (కోవిడ్-19)ను అరికట్టే పేరుతో సామ్రాజ్యవాదులు, మనదేశ దోపిడీ పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలతో అంతర్జాతీయ, దేశీయ రంగంలో మౌలిక వైరుధ్యాలు మరింత తీవ్రతరమవుతున్నాయి. 2008 నుండి కొనసాగుతున్న ఆర్థిక సంక్షోభం పరిష్కారం కాని స్థితిలో కరోనా మహమ్మారి ముందుకు రావడంతో సామ్రాజ్యవాదులు, దోపిడీ పాలకవర్గాలు అనుసరిస్తున్న లాక్‌డౌన్ విధానాలతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థికవ్యవస్థ స్తంభించిపోయింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో చిన్న పెట్టుబడిదార్లు చితికిపోతున్నారు, దాన్ని వెన్నంటే పెట్టుబడి అతికొద్ది బహుళజాతి కార్పొరేషన్ల చేతుల్లో కేంద్రీకరించబడుతోంది, సాంద్రీకరించబడుతోంది. లాక్‌డౌన్ విధానాలతో ప్రపంచవ్యాప్తంగా పేదలు, శ్రమజీవులు, వలస కార్మికులు, కార్మికులు చెప్పనలవి కాని ఇక్కట్ల పాలవుతున్నారు. మరింత హీనస్థితికి నెట్టబడుతున్నారు, ఆకలి చావులకు బలవుతున్నారు. ఈ స్థితిలో సామ్రాజ్యవాదుల మధ్య ఆర్థిక, మిలిటరీ రంగాల్లో వైరుధ్యాలు మరింత తీవ్రతరమవుతున్నాయి. పెట్టుబడిదారీ దేశాల్లో బూర్జువా వర్గానికీ, కార్మిక వర్గానికి నడుమ వైరుధ్యాలు, సామ్రాజ్యవాదానికీ వెనకబడిన దేశాల పీడిత జాతులకు, ప్రజలకు నడుమ వైరుధ్యాలు ప్రపంచవ్యాప్తంగా తీవ్రతరమవుతున్నాయి. వీటి ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా పోరాటాలు తీవ్రతరమవుతున్నాయి. సామ్రాజ్యవాదం ఈ భూమండలంపై వునికిలో వున్నంత వరకూ పీడిత జాతుల, కార్మిక, కర్షక తదితర పీడిత ప్రజల బతుకుల్లో మార్పు రాదనీ, సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించి సోషలిజాన్ని-కమ్యూనిజాన్ని స్థాపించడం ద్వారానే సంక్షోభాలకు తావులేని సర్వతోముఖాభివృద్ధి సాధ్యమనే వాస్తవాన్ని స్వయంగా ఆ ప్రజలు గుర్తిస్తున్నారు. ఈ రకంగా ప్రపంచవ్యాప్తంగా విప్లవానుకూల స్థితి పెంపొందుతోంది. ఈ అనుకూల స్థితిని వినియోగించుకుని ప్రపంచ సోషలిస్టు విప్లవంలో భాగంగా మన దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పురోగమింపజేయాలి.

దేశీయంగా చూస్తే, మోడీ ప్రభుత్వం 'న్యూ ఇండియా' పేరుతో 2022 నాటికి బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు రాజ్యాన్ని నెలకొల్పే ఎజెండాను వేగంగా, దూకుడుగా అమలుచేస్తూ వుంది. అందులో భాగంగానే గత సంవత్సరం ఆగస్టులో కశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏలను రద్దుచేసి, దాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడగొట్టింది. ఈ సంవత్సరం ఒకవైపు కరోనా పేరుతో దేశంలో లాక్‌డౌన్ విధించి దిగ్బంధం కొనసాగిస్తూ మరోవైపు ఆగస్టు 5న బాబ్రీమసీదు స్థానంలో రామ మందిరాన్ని నిర్మించడానికి 'భారత రాజ్యాంగానికి' విరుద్ధంగా స్వయంగా ప్రధానమంత్రి మోడీ శంకుస్థాపన చేశాడు. సెప్టెంబర్ పార్లమెంట్ సమావేశాల్లో ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, విద్యార్థి వ్యతిరేక, రైతు వ్యతిరేక, సామ్రాజ్యవాద, దళారి నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాల అనుకూల చట్టాలను కేంద్రప్రభుత్వం రూపొందించింది. ఈ చట్టాలన్నీ ఒకవైపు మనదేశంపై సామ్రాజ్యవాద దోపిడీ, పీడనలను మరింత తీవ్రతరం చేయడానికి, కాలంచెల్లిన భూస్వామ్య వ్యవస్థను బలంగా నిలబెట్టడానికి ఉద్దేశించినవే. నూతన కార్మిక చట్టాలతో కార్మికులు ఉద్యోగ భద్రతను కోల్పోయి, దేశ, విదేశీ కార్పొరేట్ సంస్థల చేతుల్లో తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతారు. నూతన విద్యా విధానం విద్యను ఒక సరుకుగా మార్చి, విద్యారంగాన్ని ప్రైవేటీకరించి, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అనుగుణంగా మార్చడానికి తోడ్పడంతో పాటు పేద విద్యార్థులకు, దళిత, ఆదివాసీ, మత మైనారిటీ విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తుంది. అశాస్త్రీయమైన హిందు మత భావాలతో పాఠ్యాంశాలన్నింటిని తిరగరాసి మధ్యయుగాల నాటి భూస్వామ్య సంస్కృతిని నిలబెడుతుంది. వ్యవసాయ రంగంలో 'విప్లవాత్మకమైన మార్పు' పేరుతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన చట్టాలు కార్పొరేట్ వ్యవసాయాన్ని పెద్దెత్తున ప్రోత్సహించడమే కాకుండా, విదేశీ, స్వదేశీ కార్పొరేట్ సంస్థలకు, భూస్వాములకు సూపర్ లాభాలు చేకూర్చుతాయి, గ్రామీణ రైతాంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టివేస్తాయి.

ప్రపంచ పునర్విభజన కోసం చైనా అమెరికాతో పోటీ పడుతోంది. ఈ ప్రత్యర్థి దేశాలు రెండూ తమ వ్యూహాత్మక ఆర్థిక, సైనిక ప్రయోజనాల కోసం ఇతర దేశాలను తమ పక్కన నిలబెట్టుకుంటున్నాయి. అందులో భాగంగా చైనాకు వ్యతిరేకంగా అమెరికా భారతదేశంతో వ్యూహాత్మక ఒప్పందం కుదుర్చుకుంది. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, భారతదేశాలతో కూడిన 'క్వాడ్' (క్వాడ్రిలేటరల్ సెక్యూరిటీ డైలాగ్-చతుర్ముఖ భద్రతా ఒప్పందం)ని క్రియాశీలం చేస్తున్నది. తద్వారా భారత పాలకవర్గాల విస్తరణవాదకాంక్షను మరింత రెచ్చగొడుతున్నది. దీంతో భారత్, చైనాల మధ్య గత కొద్దికాలంగా ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. అందులో భాగంగా ఈ సంవత్సరం జూన్ 15న లడ్డాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ జరిగి ఇరుపక్షాలకు ప్రాణనష్టం జరిగింది. ఈ ఘర్షణల అనంతరం భారతదేశం ఇప్పటికి 224 చైనా ఆప్‌లను నిషేధించింది. భారతీయులు చైనా వస్తువుల్ని బహిష్కరించాలనీ, అలా బహిష్కరించడమే నిజమైన దేశభక్తికి నిదర్శనమనీ, చైనా వస్తువులు వాడే భారతీయులు దేశభక్తులు కారని ప్రణాళికాబద్ధంగా సంఘ్ పరివార్, కేంద్ర ప్రభుత్వం కలిసి ప్రచారం చేస్తున్నాయి, చేయిస్తున్నాయి. భారతదేశ మార్కెట్‌లో చైనా పెట్టుబడులను వెనక్కి నెట్టి అమెరికా పెట్టుబడుల, అంబానీ తదితర కేంద్ర ప్రభుత్వ ఆశ్రిత దళారీల పెట్టుబడుల ఆధిపత్యాన్ని పెంచే లక్ష్యంతో ఈ ప్రచారం జరుగుతోంది. అవి దీన్ని వెన్నంటే చైనా వ్యతిరేక జాతీయోన్మాదాన్ని, కుహన దేశభక్తిని రెచ్చగొడుతున్నాయి. రానున్న రోజుల్లో దీన్ని మరింత తీవ్రతరం చేయనున్నారు. దేశ ప్రజల దైనందిన, మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైన కేంద్రప్రభుత్వం ప్రజలను అసలైన, నిజమైన సమస్యల నుండి పక్కదారి పట్టించి రానున్న సాధారణ ఎన్నికల్లో తిరిగి అధికారాన్ని హస్తగతం చేసుకునే దుష్ట ప్రణాళికతోనే ఇదంతా కొనసాగిస్తోంది. 2019 నాటి పార్లమెంటరీ ఎన్నికల్లో పుల్వామా ఘటన ద్వారా పాకిస్తాన్ బూచిని చూపించి గెలిచినట్టుగా ఇపుడు చైనా, పాకిస్తాన్ బూచిని ఒక ప్రణాళికలో భాగంగా కొనసాగుతోంది. దీన్ని ప్రజలకు విప్పిచెప్పి మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, దేశద్రోహకర విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమరశీల పోరాటాల్లో కదిలించే కృషిని మనపార్టీ, పీఎల్‌జీఏలు చేపట్టాలి. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టుల కుట్రల్ని

విప్పిచెప్పి ప్రజలను వర్గపోరాటంలో సమీకరించడానికి మనం తక్షణ, దీర్ఘకాలిక పథకాలతో సిద్ధం కావాలి. అందుకోసం బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా భావజాల, రాజకీయ రంగాల్లో పోరాడుతూనే పీడిత ప్రజలపై ఆ ఫాసిస్టు దాడుల్ని ప్రతిఘటించడంలో పీఎల్‌జీఏ ముందుండాలి.

**ప్రజలకు పిలుపు:**

☆ దేశంలో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య దోపిడి, పీడనలను నిర్మూలించి నూతన ప్రజాస్వామిక భారతాన్ని నిర్మించడం కోసం, దేశాన్ని హిందుత్వ ఫాసిస్టుల నుండి కాపాడడం కోసం విస్తృతంగా కదలాలని, సమైక్యం-సంఘటితం కావాలని, సమరశీలంగా పోరాడాలనీ పెద్దఎత్తున పీఎల్‌జీఏలోకి భర్తీ కావాల్సిందిగా సీఎమ్‌సీ దేశ ప్రజలకు పిలుపునిస్తోంది.

☆ దేశవ్యాప్తంగా పీడిత వర్గ ప్రజలపై, పీడిత సాంఘిక సముదాయాలపై హిందుత్వ ఫాసిస్టు మూకల దాడులు పెచ్చరిల్లుతున్నాయి. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఈశాన్య ఢిల్లీలో పౌరసత్వ సవరణ చట్టానికి (సీఏఏ) వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరసనకారులపై హిందుత్వ ఫాసిస్టు మూకలు దాడిచేసి 53 మందిని ఊచకోత కోశాయి. కోర్టులతో సహా మొత్తం రాజ్య వ్యవస్థ హిందుత్వ ఫాసిస్టుల ఎజెండా అమలుకు తోడ్పడుతున్న స్థితిలో శాంతియుత నిరసనలు పీడిత ప్రజలను, పీడిత సాంఘిక సముదాయాలను రక్షించలేవు. అందుకే బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులకు వ్యతిరేకంగా దళితులు, ఆదివాసులు, మత మైనారిటీలందరూ మిలిటెంట్ ప్రతిఘటనకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.

☆ కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో రూపొందించిన రైతు వ్యతిరేక చట్టాలతో దేశవ్యాప్తంగా రైతాంగం మరింత సంక్షోభం పాలవుతారు. స్వదేశీ, విదేశీ కార్పొరేట్ల కార్పొరేట్ వ్యవసాయం ఫలితంగా కోట్లాదిమంది రైతాంగం తమ భూముల్ని కోల్పోయి కూలీలుగా మారిపోతారు. అందుకే కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా, తమ భూముల్ని కాపాడుకోవడం కోసం సాయుధ రైతాంగ పోరాటాలకు సిద్ధం కావాల్సిందిగా రైతాంగానికి పిలుపునిస్తున్నాం.

☆ దేశవ్యాప్తంగా సామ్రాజ్యవాదులు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందాలు కుదుర్చుకుని ప్రాకృతిక సంపదలను దోచుకెళ్తున్నందున లక్షలాదిమంది ఆదివాసులు, రైతాంగం విస్థాపితులవుతున్నారు. పర్యావరణం తీవ్రంగా ధ్వంసమైపోతున్నది. కాబట్టి తమ అడవుల్ని, భూముల్ని, గ్రామాల్ని కాపాడుకోవడం కోసం సమస్త ప్రాకృతిక సంపదలను కాపాడుకోవడం కోసం విస్థాపనకు గురయ్యే ప్రజానీకం సాయుధ ప్రతిఘటనకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.

☆ ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదులు, వారి దళారీ పాలకవర్గాల ప్రకృతి వ్యతిరేక, పర్యావరణ వ్యతిరేక విధ్వంసక విధానాలకు వ్యతిరేకంగా పర్యావరణ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా యావత్తు భారత పీడిత ప్రజలు విశాల పోరాటాలు చేపట్టాలని కోరుతున్నాం.

☆ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు నిర్మిస్తున్న 'నయాభారత్'కు వ్యతిరేకంగా దేశంలోని మొత్తం పీడిత వర్గాలు, పీడిత సాంఘిక సముదాయాలు, పీడిత జాతులు సమైక్యమై, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిస్తున్నాం.

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

పీఎల్‌జీఏ ద్విదశాబ్ది వార్షికోత్సవాల సందర్భంగా గత రెండు దశాబ్దాలలో మన పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ మా-లే-మా ఎర్రపతాకను ఎత్తిపడుతూ పీడిత వర్గాల, సెక్షన్ల ప్రజల ప్రయోజనాలనే తన ప్రయోజనాలుగా ఎంచి, గుండె నెత్తురులు తర్పణ చేస్తూ సాధించిన విజయాలను ఎత్తిపట్టండి. ప్రజాసైన్యం లేకుండా ప్రజలకుండేదేమీ లేదని బలంగా చాటిచెప్పండి. సామ్రాజ్యవాదుల, వారి దళారీ పాలకుల పాలనలో ప్రజలకు దోపిడీ, పీడన, అణచివేత, అత్యాచారాలతో కూడిన దుర్భర జీవితం, పరాధీనత, మరణం తప్ప మరేమీ దక్కదు. ప్రజలకు విప్లవం తప్ప మరో మార్గం లేదు. కనుక, పిడికెడు మందిగా వున్న సామ్రాజ్యవాదులు, వారి దళారీలకు వ్యతిరేకంగా విశాల ప్రజారాశులను సమైక్యం చేయండి. దేశంలోనూ, ప్రపంచంలోనూ అనుకూల విప్లవ పరిస్థితిని వినియోగించుకుని వేగంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తగిన ఎత్తుగడలు చేపట్టి విప్లవ వెల్లువను సృష్టించండి. విప్లవోద్యమంలో లోపాలను చక్కదిద్దుకుంటూ, బలహీనతలను అధిగమిస్తూ, తప్పుల నుండి నేర్చుకున్న పాఠాలపై ఆధారపడి శత్రు వ్యూహాత్మక 'సమాధాన్' పథకాన్ని సాహసోపేతంగా ఎదుర్కోండి. సోషలిజం-కమ్యూనిజం లక్ష్యంతో దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాలో విప్లవోద్యమాన్ని మరిన్ని విజయాలు సాధించే వైపు పురోగమింపజేయండి. అంతిమ విజయం నిశ్చితంగా ప్రజలదే!

☆ విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' దాడిని సాహసోపేతంగా తిప్పికొట్టండి! శత్రువును నిర్మూలిస్తూ ఆయుధాలను స్వాధీనం చేసుకోండి!

☆ స్వీయనష్టాలను నివారించండి, శత్రుదాడిని విఫలం చేయండి!

☆ పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనలను సంఘటితం చేయండి!

☆ విప్లవ ప్రజా ప్రభుత్వాల (ఆర్‌పీసీ)ను బలోపేతం చేయండి, విస్తరించండి.

☆ పీఎల్‌జీఏలో పెద్ద సంఖ్యలో యువతీ-యువకులను భర్తీ చేయండి!

☆ శత్రువు ముందు లొంగుబాటు బానిసత్వంతో సమానం! మోసపూరిత శత్రు లొంగుబాటు పాలసీలను తిప్పికొట్టండి!

☆ సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయండి!

☆ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా సాగుతున్న ప్రజా పోరాటాలను విస్తృతం చేయబడి, సమైక్యం చేయండి!

☆ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి!

☆ పీఎల్‌జీఏ వర్ధిల్లాలి!

☆ సీపీఐ (మావోయిస్టు) వర్ధిల్లాలి!

☆ నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి!

## ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం (పీఎల్‌జీఏ) 20వ వార్షికోత్సవాలకు విప్లవ జేజేలు

## ప్రజా యుద్ధాన్ని పురోగమింప చేస్తాం. వర్గ పోరాటానుభవాల నుండి నేర్చుకుందాం.

## మైదాన, పట్టణ ప్రాంతాల ప్రజల తోటి సంబంధాలను పెంచుకుందాం.

### కొత్త క్యాడర్‌ను రిక్రూట్ చేసుకుందాం. వర్గ పోరాటాన్ని-గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేస్తాం.

### విప్లవ ప్రతిఘాతుక 'సమాధాన్ – ప్రహార్' దాడిని ప్రతిఘటిస్తాం.

భారత దళారీ పాలకులు నిర్వహించిన ఒక కోవర్ట్ ఆపరేషన్‌లో భారత విప్లవ నాయకులు కామ్రేడ్ శ్యాం, కామ్రేడ్ మహేష్, కామ్రేడ్ మురళిలను 1999 డిసెంబర్ 2న పట్టుకుని తీవ్ర చిత్రహింసలకు గురిచేసి హత్య చేసారు. వారు అమరులైన ఒక సంవత్సరానికి వారి గౌరవార్థమూ, వారి హత్యలకు ప్రతీకారం తీర్చుకుంటామనీ, వేలాది అమర వీరుల కలల్ని, పీడిత ప్రజల చిరకాల ఆకాంక్షలను సాకారం చేసే లక్ష్యంతో భారత అర్ధవలస-అర్ధ భూస్వామ్య వ్యవస్థను తుద ముట్టించి ప్రజలను విముక్తి గావిస్తామని ప్రకటిస్తూ 2000 డిసెంబర్ 2న పీఎల్‌జీఏ ఆవిర్భవించింది. భారత దేశంలో కమ్యూనిస్టు సిద్ధాంతం కొరకు దేశ విముక్తి కోసం కమ్యూనిస్టు విప్లవ కారులు వేలాది మంది త్యాగాలు చేసారు. గత 20 సంవత్సరాలలో 4,483 మంది కామ్రేడ్స్ అమరులైనారు. ఇందులో 839 మంది మహిళా కామ్రేడ్స్ అమరత్వం చెందారు.

దేశీయంగా, అంతర్జాతీయంగా ఆర్థిక సంక్షోభం తీవ్రతరమవుతూ మౌలిక, ప్రముఖ వైరుధ్యాలు రోజు రోజుకు తీవ్రతరమవుతున్న స్థితిలో పీడిత వర్గాలు, పీడిత సాంఘిక సముదాయాలు, పీడిత జాతులు దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా పీడిత జాతులు, ప్రజలు పెద్ద ఎత్తున పోరాడుతున్నారు. నేడు ప్రపంచం కరోనా మహమ్మారీతో తల్లడిల్లుతుంది. సంక్షోభం సుడిగుండంలో చిక్కుకొని బయటపడలేకపోతూ కొట్టుమిట్టాడుతున్న సామ్రాజ్యవాదులకు, వారి తైనాతీలకు ఆ మహమ్మారీ మరింత గట్టి సమ్మెట పోటులా తయారైంది.

పెట్టుబడిదారీ దేశాల్లో ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గంతో సహ మధ్యతరగతి ప్రజలు పోరాటాలు చేస్తున్నారు. ఈ స్థితిని ఎదుర్కొవడం కోసం మన దేశంతో సహా, ప్రపంచ వ్యాప్తంగా దోపిడి వర్గాలు జాతీయోన్మాదాన్ని, కుహనా దేశభక్తిని ఫాసిజాన్ని ఆశ్రయిస్తున్నాయి. అందులో భాగంగానే భారత విప్లవోద్యమాన్ని రానున్న 2022 వరకు నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దూకుడుగా దాడులు చేస్తున్నాయి. విప్లవ ప్రతిఘాతుక 'సమాధాన్-ప్రహార్' దాడిని కొనసాగిస్తున్నాయి. ఈ దాడుల నుండి పార్టీని, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనను కాపాడుకుంటూ, స్వీయాత్మక శక్తులను రక్షించుకుంటూ ఉద్యమాన్ని కాపాడుకోవాలి. తాత్కాలికంగా వెనుకంజలో ఉన్న విప్లవోద్యమాన్ని పురోగమింప చేసే లక్ష్యంతో వర్గ పోరాటాన్ని గెరిల్లా యుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేయడం. 20 సంవత్సరాల పీఎల్‌జీఏ వార్షికోత్సవాల సందర్భంగా మన ముందు ఉన్న ముఖ్యమైన కర్తవ్యం.

కామ్రేడ్ మావో చెప్పినట్లుగా 'ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఉ ండేదేమీ లేదు.' భారత విప్లవ చిత్ర పటంపై ఈ చారిత్రక సత్యం మరోసారి రుజువవుతుంది. గత 20 సంవత్సరాల కాలంలో సీపీఐ (మావోయిస్టు) నేతృత్వంలో ఇటువంటి ప్రజాసైన్య నిర్మాణం సాకారమైంది. నేడు ప్రజలు ఆచరణలో దాని శక్తిని అనుభూతి చెందుతున్నారు. తమ కోసం ఒక సైన్యం ఉందని, అది దేశంలోని నలుమూలలా పోరాడుతుందని వారు భావిస్తున్నారు.

### పీడిత ప్రజల చేతిలో ఆయుధం – పీఎల్‌జీఏ

1940-50 దశకాలలో తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ రైతాంగ పోరాటం తరువాత 1960 చివరిలో కామ్రేడ్ చారుమజుందార్, కన్హాయ్ చటర్జి నాయకత్వంలో సాయుధ పోరాటాన్ని తిరిగి భారత విప్లవ ఎజెండాలోకి తెచ్చిన నక్సల్బరీ వసంత మేఘగర్జన, కాంక్సా-సోనాల్‌పూర్ రైతాంగ విప్లవాలు వచ్చాయి. దళారీ పాలక వర్గాల బూటకపు పార్లమెంటరీ పంథాను ప్రత్యామ్నాయంగా దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథా ఎజెండాలోకి వచ్చింది. నక్సల్బరీ వెల్లువ సెట్‌బ్యాక్ తర్వాత తిరిగి సాగించిన కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్-బీహార్ ప్రాంతాలలో (వ్యూహాత్మక ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు) సాయుధ ప్రజాగెరిల్లా దళాలు ఊపిర్లు పోశాయి. భారత పీడిత ప్రజల, ప్రపంచ పీడిత ప్రజల, ప్రజల చిరకాల స్వప్నం ప్రజాసైన్యం ఉనికిలోకి వచ్చింది.

### ప్రజా యుద్ధాన్ని పురోగమింప చేయడానికి వర్గపోరాటానుభవాల నుండి నేర్చుకుందాం

నక్సల్బరీ, శ్రీకాకుళ విప్లవోద్యమాల సెట్ బ్యాక్ తర్వాత, ఆనాడు మనం చేపట్టిన ఎత్తుగడలలోని అతివాద పొరపాట్లను సవరించుకుంటూ, ఆంధ్రప్రదేశ్‌లో విప్లవోద్యమ పునర్నిర్మాణానికి తీవ్రమైన కృషి సల్పాం. కార్మికవర్గ విప్లవ పార్టీలు విప్లవ సిద్ధాంతాన్ని ఆచరణనే మూసలో పరిక్షించడం, ఆ విప్లవ సిద్ధాంతాన్ని వినియోగించి విప్లవోద్యమాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది. భారత దేశంలో విప్లవోద్యమం పరిష్కరించాల్సిన సరైన ఎత్తుగడల కృషికి పోరాటాలే వేదికలు కావడంతో పాటు విజయవంతంగా పరిష్కరించబడినాయి. దాని ఫలితంగానే రాష్ట్రంలో "అదిలాబాద్-కరీంనగర్" రైతాంగ పోరాటాలు ముందుకు వచ్చాయి.

"మార్క్సిజం-లెనినిజం-మావోయిజం" అనే సిద్ధాంత కర దీపికను చేపట్టి ఆంధ్రప్రదేశ్ విప్లవోద్యమాచరణలో గొప్ప అనుభవాలను మన

పార్టీ నేర్చుకుంది. 1977 నుండి 1995 వరకు చూసినట్లయితే, మనల్ని నిర్మూలించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు ఫాసిస్టు నిర్బంధ క్యాంపెయిన్స్ చేపట్టింది. ఈ అప్రకటిత శత్రు నిర్బంధ క్యాంపెయిన్స్‌ను మన పార్టీ తట్టుకుంటూ, ప్రజా రాసులను నిర్బంధాల మధ్య సంఘటిత పరుస్తూ, శత్రుదాడిని తీవ్రస్థాయిలో ప్రతిఘటిస్తూ, మిలిటెంట్ పోరాటాలు చేపట్టడం జరిగింది. గెరిల్లా యుద్ధాన్ని తీవ్రం చేస్తూ, రాష్ట్రంలో గెరిల్లా జోన్లను నిర్మించాం. యన్.టీలో 1988 మధ్య వరకు గెరిల్లా జోన్ ఏర్పడింది.

ఆంధ్రప్రదేశ్‌లో మన నాయకత్వంలో వివిధ రంగాలలో ఫాసిస్టు పాలకవర్గ ప్రభుత్వాల నిర్బంధాల, నిషేధాల మధ్యనే విప్లవోద్యమం సంఘటిత పడింది. 1994 నుండి ఉత్తర తెలంగాణ గ్రామాలలో రాజ్యాధికార సంస్థలైన గ్రామరాజ్య కమిటీల నిర్మాణాలు ప్రారంభమైనాయి. రహస్యంగా ప్రజాసంఘాలు, పార్టీ సెల్స్ పెరిగాయి.

1995-2022 వరకు పార్టీ ఉత్తర తెలంగాణలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను విజయవంతంగా అన్వయిస్తూ, ప్రజా యుద్ధానికి నాయకత్వం వహిస్తూ గెరిల్లా జోన్, గెరిల్లా బేస్, విముక్తి ప్రాంతాల దిశగా విప్లవోద్యమం నడిచింది. పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటన తదితర అత్యద్భుతమైన ఆయుధాలను అభివృద్ధిపరుస్తూ, ఆచరణలో వస్తున్న అనుభవాలను సిద్ధాంతం వెలుగులో పరిశీలించుకుంటూ ఈ క్రమంలో విప్లవ సిద్ధాంతాన్ని అభివృద్ధి చేసిన వర్గ పోరాట క్రమం మనం చూడగలుగుతాము.

1985 తర్వాత లక్ష్మన్‌రావు (ఎస్ఐ), యాదగిరి రెడ్డి (ఎస్ఐ), బుచ్చి రెడ్డి (డీఎస్పి), కేఎస్ వ్యాస్, ఉమేశ్ చంద్ర లాంటి పోలీసు అధికారులను యాక్షన్ టీమ్స్ ద్వారా నిర్మూలించాం.

1987 తరువాత అల్లంపల్లి, సింగపూర్, రాజురాజాకారం, లెంకలగడ్డ, టేకమండ్వ తదితర ఆంబూష్‌ల ద్వారా పోలీసులను హతమార్చడం జరిగింది. సిర్పూర్, కరకగూడెం, అసరెల్లి, పాపన్నపేట, ఏటూర్‌నాగారం, పోలెంపల్లి తదితర పోలీసు స్టేషన్‌ల మీద మన గెరిల్లా దళాలు రైయిడ్స్ నిర్వహించి విజయవంతం చేసాయి.

వర్గ పోరాటం కీలకమైన అండగా చేపట్టి వర్గ సమస్యలపై మిలిటెంట్ పోరాటం చేపట్టింది. ఈ క్రమంలో బలమైన ఐక్యసంఘటనను నిర్మించి గ్రామీణ ప్రాంతాలలో రాజ్యాధికార సంస్థలను నిర్మించడం జరిగింది. ప్రజల రాజ్యాధికారాన్ని నెలకోల్పే ప్రయత్నంలో గొప్ప చరిత్రను ఉత్తర తెలంగాణ ప్రజాయుద్ధం ఆవిష్కరించింది.

భారత విప్లవానికి ప్రయోగశాలగా పని చేస్తున్న ఆంధ్రప్రదేశ్ విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి భారత దళారీ పాలక వర్గాలు అమెరికన్ సామ్రాజ్యవాదుల నుండి దిగుమతి చేసుకున్న యల్ఐసీ వ్యూహన్ని అమలుపరుస్తూ, ఉద్యమనాయకత్వాన్ని నిర్మూలించడానికి విప్లవ సంస్థలలోకి కోవర్టులను చొప్పించడం, ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్‌తో



సమాచారం సేకరించి గెరిల్లా బలగాలపై దాడులు చేయడం, విప్లవకారుల కుటుంబాలను వేధిస్తూ మానసిక యుద్ధాన్ని చేస్తూ, ప్రత్యేక బలగాలతో (గ్రేహౌండ్స్, ఎస్ఐబీ) ఉద్యమాన్ని అణచి వేసింది. ప్రపంచ బ్యాంకు నిధులతో "అభివృద్ధి పేరుతో సంస్కరణలు చేపట్టి, ఈ సంస్కరణలను అమలు చేయడంలో భాగంగా ఒక సెక్షన్‌ను పీడిత ప్రజల నుండి చేరదీసి పాలక వార్గాలు తమకు అనుకూలంగా మార్చుకొని విప్లవోద్యమానికి వ్యతిరేకంగా నిలబెట్టాయి. అంటే యల్ఐసీ పేరుతో కొనసాగిన ఈ బహుముఖ దాడిని సకాలంలో అర్థం చేసుకొని దాన్ని తిప్పికొట్టడంలో, అవసరమైన ఎత్తుగడలు చేపట్టలేకపోవడంతో 2003 నాటికి ఎన్‌టీ ఉద్యమం తాత్కాలిక వెనుకంజకు గురైంది. 2007 ఐక్యత కాంగ్రెస్ 9వ కాంగ్రెస్ యన్‌టీ, ఏపీ, ఏఓబీ తాత్కాలిక సెట్‌బ్యాక్ (తాత్కాలిక వెనుకంజ) కు చేరిందని అంచనాకు రావడం జరిగింది. మన పార్టీ భారత దేశంలో దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాను విజయవంతంగా అన్వయిస్తూ, నాయకత్వం వహిస్తూ గెరిల్లా జోన్స్, గెరిల్లా స్థావరాలు, విముక్తి ప్రాంతాల వైపుగా విప్లవోద్యమాన్ని నడిపిస్తున్నది. పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటన తదితర ప్రధాన సమస్యలను గతితార్కికంగా పరిష్కరిస్తూ విప్లవ

సిద్ధాంతాన్ని అభివృద్ధి చేస్తున్నది. పీఎల్‌జీఏ 20 సంవత్సరాల సందర్భంగా - ఈ అనుభవాల వెలుగులో మనం ఉద్యమాలను నడపాల్సిన కర్తవ్యం మన ముందు ఉంది.

**వర్గ పోరాటం ఫలితంగా-తెలంగాణ ప్రాంతంలో జరిగిన మార్పులు**

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన తీవ్రమైన వర్గపోరాట ఫలితంగా పాత భూస్వామ్య విధానంలో గణనీయమైన మార్పులు జరిగాయి. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో, దక్షిణ్ తెలంగాణలోని మెదక్, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని కొన్ని ఏరియాల్లో సాయుధ దళాల మద్దతు తోటి తీవ్రమైన వర్గపోరాటం జరిగింది. రాష్ట్రంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక మార్పులు జరిగాయి. గ్రామ వర్గ పొందికలో గణనీయ మార్పులు వచ్చి, ఉత్పత్తిలో వక్రీకరించిన పెట్టుబడిదారీ సంబంధాలు విస్తరిస్తున్నాయి. దీని మూలంగా అర్ధ భూస్వామ్యం సాపేక్షికంగా బలహీనపడింది. 90వ దశకానికి ముందు గ్రామాల్లో భూస్వాములు అందులో పెద్ద భూస్వామి ఒక వైపు తక్కిన విశాల ప్రజారాసులు మరోవైపు ఉండి వర్గ పోరాటం సాగేది. నేడు అలాంటి స్థితి లేదు. సామాజిక మార్పులో భాగంగా నూతన భూస్వామ్య వర్గం పుట్టుక, పాత భూస్వాములు తమ ఆస్తులను, పెట్టుబడులను పట్టణ ప్రాంతాల్లోకి తరలించారు. ధనిక, మధ్యతరగతి రైతుల్లో కొంత మంది నేడు నూతన భూస్వాములుగా ఎదిగి గ్రామాధిపత్యం చెలాయిస్తున్నారు. వ్యవసాయేతర గ్రామీణ పెత్తందారీ వర్గం (నాన్ కల్టివేజింగ్ రూరల్ జంట్రీ) నూతన భూస్వాములు, సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా కార్పొరేట్లు కలిసి దోపిడీ కొనసాగిస్తున్నారు. రాజ్యం దన్నుతో ఈ కూటమి (క్లిక్) ప్రజల శ్రమశక్తిని, గ్రామీణ మార్కెట్‌ను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోని మిగులును కొల్లగొడుతున్నారు. దీంతో నేడు వర్గ పోరాటాన్ని ఈ కూటమికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టాల్సిన స్థితి ఏర్పడింది. మన పీఎల్‌జీఏ ప్రజలకు అండగా ఉంటూ వర్గ పోరాటాన్ని నడపాల్సిన అవసరం ఉంది. తెలంగాణ విప్లవోద్యమం తాత్కాలిక వెనుకంజ నుండి - అధిగమించే కృషిలో నూతన పద్ధతులతో గెరిల్లా జోన్‌గా సంఘటిత పడుతుంది.

తెలంగాణ భౌగోళిక స్థితిని పరిశీలించినట్లయితే, రెండవ తరగతి వ్యూహాత్మక ప్రాంతాల కేటగిరిలోకి వస్తుంది. ఇక్కడ పట్టణాలు, మైదాన ప్రాంతాలు, వ్యూహాత్మకంగా అటవీ ప్రాంతాలు ఉన్నాయి. ఈ రెండు దశాబ్దాలలో అక్కడి టెర్రయిన్‌లో, ఉత్పత్తి సంబంధాలలో చోటు చేసుకుంటున్న మార్పులతో పాటు గ్రామ స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం, ఉద్యమ స్థితిపై ఆధారపడి నిర్మాణాలు, పనిశైలి కొనసాగుతున్నది. వీటిపై ఆధారపడే అక్కడి వర్గపోరాటాన్ని, గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించాలి.

2007లో యన్‌టీ-3వ మహసభ జరిగింది. 2011లో జరిగిన యన్‌టీ -రాష్ట్ర పార్టీ మొదటి ప్లీనం నాటికి రాష్ట్ర కమిటీ కొంత మేరకు పార్టీని, నాయకత్వ కమిటీలను సంఘటిత పరిచింది. 2009 నుండి వెల్లువలా ముందుకొచ్చిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని ప్రజాసంఘాలను సంఘటిత పరిచింది. ఈ క్రమంలో పీఎల్‌జీఏను నిలబెట్టుకుంది. రీజినల్ కంపెనీ-2, పీఎల్‌జీఏ బలగాలు కలిసి చిన్న చిన్న చర్యలను కొనసాగించాయి. 2013లో ఈ పరిస్థితిని సమీక్షించిన సీసీ-4వ సమావేశం, ఉత్తర తెలంగాణ ఉద్యమంలో "స్వల్ప ప్రగతి" ఉందని చెప్పింది. 2014లో ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన నేపథ్యం "ప్రజాస్వామిక తెలంగాణ" కోసం పోరాడాలని 2015, ఫిబ్రవరిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర పార్టీ మొదటి ప్లీనం జరిగి- ప్రజలకు మరోమారు పిలుపునిచ్చింది. 2019, డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ పార్టీ 2వ ప్లీనం జరిగింది. పార్టీకి కొన్ని నష్టాలు జరిగినప్పటికీ మూడు రంగాల్లో పురోగతి ఉందని సమీక్షించింది. సీసీ, సీఆర్‌బీ , సీఆర్‌సీ ఇచ్చిన మార్గదర్శకత్వంలో ఈ 14 సంవత్సరాల కాలంలో కొత్త తరహ పనిని చేపట్టింది. మన స్వీయాత్మక శక్తులను సాపేక్షికంగా కాపాడుకుంటూ తెలంగాణ ప్రాంతంలో పీఎల్‌జీఏ పనిని కొనసాగించింది. తెలంగాణ ప్రాంతంలో చేపట్టిన ఎత్తుగడలు, డీకే ఉద్యమ దన్ను, రీజినల్ కంపెనీ-2 (పీఎల్‌జీఏ మెయిన్ ఫోర్స్) దన్నుతో తెలంగాణ ఉద్యమం ఈ కాలంలో అభివృద్ధి చెందుతూ పార్టీకి నూతన అనుభవాలను ఇచ్చింది. ఉద్యమంలో జరిగిన ఈ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నప్పుడు తెలంగాణ ఉద్యమం తాత్కాలిక వెనుకంజ (సెట్‌బ్యాక్) ను అధిగమించే కృషిలో నూతన పద్ధతులలో గెరిల్లా జోన్ సంఘటితపడుతున్నది.

తెలంగాణ విశాల మైదాన ప్రాంతాల్లో గెరిల్లా యుద్ధాన్ని పెంపొందించడంలో భాగంగా భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువా, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను అభివృద్ధి చేయడంతో పాటు రహస్యంగా మిలీషియాను, యాక్షన్‌టీంలను నిర్మించాలి. వ్యూహాత్మక ప్రాంతాల్లో యల్‌ఓఎస్‌లను, యల్‌జీఎస్ నిర్మాణాలను కొనసాగిస్తూ పీఎల్‌జీఏను బలోపేతం చేయాలి. చికాకు పరచడం, చిన్న చర్యలను విస్తృతంగా కొనసాగిస్తూ గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేయాలి.

**విప్లవ ప్రతిఘాతుక ఆపరేషన్ గ్రీన్‌హంట్‌దాడి, వ్యూహాత్మక "సమాధాన్-ప్రహార్" దాడులను ఎదుర్కొంటున్న మన పీఎల్‌జీఏ**

విప్లవ ప్రతిఘాతుక ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడి, విప్లవ ప్రతిఘాతుక సమాధాన్-ప్రహర్ దాడిని బహుముఖ ఎత్తుగడలతో ఎదుర్కొంటూ పురోగమిస్తున్నది. దండకారణ్యం, బీహర్-జార్ఖండ్, తూర్పు బీహర్-ఈశాన్య జార్ఖండ్, ఏఓబీలలో ఏర్పడిన ప్రజల రాజ్యాధికారం (జనతన సర్కార్‌లు) క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయి. వీటికి పీఎల్‌జీఏ దన్నుగా ఉంది. ప్రజల రాజ్యాధికారం స్వాధీనం చేసుకోవడం. ఈ క్రమంలో విప్లవ శక్తులకు, విప్లవ ప్రతిఘాతుక శక్తులకు మధ్య ఘర్షణ జరిగి అంతిమంగా విప్లవం గెలుస్తుంది. కామ్రేడ్ మావో అన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. ఓటమి... గెలుపు... ఓటమి....అంతిమంగా విజయం లభిస్తుందని అన్నాడు. ఈ క్రమంలోనే ప్రపంచ విప్లవ గమనం జరిగింది. మన భారత విప్లవోద్యమం కూడా ఇదే మార్గంలో కొనసాగుతుంది.

(మిగతా 16వ పేజీలో........)

# ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు విముక్తి లేదు!

## పీఎల్‌జీఏ 20వ వార్షికోత్సవం సందర్భంగా

## సీపీఐ(మావోయిస్టు) సెంట్రల్ మిలటరీ కమీషన్ ఇన్‌చార్జ్ ఇంటర్వ్యూ

**ప్రశ్న: పీఎల్‌జీఏను మీరు ఎలా నిర్వచిస్తారు?**

**జవాబు:** విప్లవం హింసాపూరితమైనదని మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కార్ల్ మార్క్స్ ఎప్పుడో చెప్పాడు. మన దేశంలోని ప్రజల ముఖ్యమైన సమస్యలకు కారణం ఈ కుళ్లిన వ్యవస్థ అని మన పార్టీ చెపుతున్నది. ఈ వ్యవస్థను తొలగించాలి అంటే దీని అర్థం ఏమిటీ? అధికారంలో వున్న దళారీ బూర్జువా వర్గం, భూస్వాములనూ, వారికి యజమానులైన సామ్రాజ్యవాదులను అధికారం నుండి తొలగించాలని అర్థం. సమాజంలోని అన్ని పీడిత వర్గాలకు, సామాజిక శ్రేణులకు మరియు జాతులకు అధికారాన్నివ్వాలి. ఇది దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజవంతం చేయటం ద్వారానే లభిస్తుంది. నక్సల్బరీ సాయుధ రైతాంగ పోరాటం, కాంక్షా, సోనార్‌పూర్, శ్రీకాకుళం, బీర్‌భూమ్, లఖింపూర్-ఖేరి వంటి మహత్తర పోరాటాల వారసత్వం నుండి పీఎల్‌జీఏ ఆవిర్భవించింది. ఈ పోరాటాలకు కార్మికవర్గ అగ్రగామి దళమైన కమ్యూనిస్టు పార్టీ(మన పార్టీ) మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సిద్ధాంత వెలుగులో ఈ పోరాటాలను నడిపిస్తున్న క్రమంలో ప్రజల యొక్క సైన్యంగా పీఎల్‌జీఏ ఆవిర్భవించింది. విప్లవోద్యమ విజయానికి గల మూడు మంత్ర దండాలలో ఇది ఒకటి.

పీఎల్‌జీఏ అనేది రాజకీయ సైన్యం. దేశంలోని కార్మికులు, రైతులు, ఇతర పీడిత వర్గాలు, పీడిత సామాజిక శ్రేణులు, పీడిత జాతుల హితం కోసం పనిచేస్తుంది. ఇది ప్రజా విముక్తి సైన్యంగా అభివృద్ధి చెందాలి. గెరిల్లా యుద్ధం ద్వారా గ్రామీణ ప్రాంతంలో స్థావర ప్రాంతాలను నిర్మిస్తుంది. చలన యుద్ధం ద్వారా, మరియు స్థావర యుద్ధం ద్వారా చివరికి పట్టణాలను కూడా ఆక్రమించి ప్రజల రాజ్యాధికారాన్ని స్థాపిస్తుంది.

ప్రస్తుతం దేశంలో 17 రాష్ట్రాలలో విప్లవోద్యమం కొనసాగుతుంది. అందులో 13 రాష్ట్రాలలో వివిధ స్థాయిలలో గెరిల్లా నిర్మాణాలున్నాయి. వర్గపోరాటం, మరియు గెరాల్లా యుద్ధం ఎక్కడైతే తీవ్రంగా జరుగుతుందో అక్కడ రాజ్యాధికార స్థాపన సమస్యను అమలులోకి తెస్తున్నది. ఆ ప్రాంతంలో పీఎల్‌జీఏకి ఉన్నత స్థాయి నిర్మాణాలున్నాయి.

**2.ప్రశ్న: భారత విప్లవోద్యమంలో పీఎల్‌జీఏ పాత్ర ఏమిటీ?**

**జవాబు:** భారత సమాజంలోని ప్రముఖమైన లక్షణాలను గనుక మనం గమనించినట్లయితే విప్లవ యుద్ధంలో పీఎల్‌జీఏ పాత్రను మనం అర్థం చేసుకోగలుగుతాము. ప్రజాస్వామ్యం పేరుతో బూటకపు స్వాతంత్రం విభిన్న పీడిత వర్గాల, సామాజిక శ్రేణుల, జాతుల, ముఖ్యమైన సమస్యలను వేటిని పరిష్కరించలేదు. పారిశ్రామిక కార్మికులతో సహా కార్మికవర్గమంతా తీవ్ర దోపిడీ అణచివేతలకు గురవుతున్నారు. కోట్లాదిమంది కార్మికులను రోడ్ల మీదకి నెడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో సగం జనాభాకు భూమి లేదు. భూమి వున్న రైతాంగంలో 85 శాతం పేద రైతులే వున్నారు. వీరికి 5 ఎకరాల భూమికంటే తక్కువే వుంది. గత 35 సంవత్సరాలుగా సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాల వలన 3 లక్షలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. పేదరికం వేగంగా పెరుగుతున్నది. పెరుగుతున్న నిరుద్యోగంతో విద్యార్థులు, యువకులు హతాసులవుతున్నారు. సామ్రాజ్యవాద, దళారీ బూర్జువావర్గ ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం అమలు జరుపుతున్న విధానాల వలన సూక్ష్మ, మధ్యతరహ పారిశ్రామిక రంగం రోజురోజుకు క్షీణించిపోతున్నది.

పీడిత సెక్షన్ల మీదా రోజురోజుకు బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు దాడులు పెరుగుతున్నాయి. రోజురోజుకు మహిళలపైన అత్యాచారాలు పెరుగుతున్నాయి. దళితుల మీదా సమాజం తలదించుకునేలాగ క్రూరమైన దాడులు జరుగుతున్నాయి. తరతరాల నుండి సాగు చేసుకుంటున్న ఆదివాసీల భూములను ఫాసిస్టు ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నది. భారత విస్తరణవాదానికి వ్యతిరేకంగా పీడిత జాతులు తమ స్వాతంత్రం కోసం చేస్తున్న ఆందోళనలను ఈ ఫాసిస్టులు క్రూరంగా అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు.

**3.ప్రశ్న: ఈ 20 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కిరాయి పోలీసు బలగాలను ఉపయోగించి అమలు జరుపుతున్న విప్లవ ప్రతిఘాతుక అభియాన్‌లకు వ్యతిరేకంగా పీఎల్‌జీఏ గడించిన అనుభవాల గురించి చెప్పండి?**

**జవాబు:** దేశంలో కొనసాగుతున్న విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి అమెరికా సామ్రాజ్యవాదులు తయారు చేసిన ఎల్ఐసీ నీతిని ఉపయోగిస్తున్నారు. ఈ ప్రతిఘాతుక దాడులు విప్లవోద్యమం సాధించిన-అనగా పార్టీ, పీఎల్‌జీఏ, ప్రజలు సాధించిన విజయాలను నష్టపరిచే ప్రయత్నం చేస్తున్నారు. డీఆర్‌జీ, డీవీఎఫ్, డీఎఫ్ వంటి జిల్లా స్థాయి బలగాలు, గ్రేహౌండ్స్, సీ-60, హాక్‌ఫోర్స్, ఎస్‌టీఎఫ్, ఎస్ఓజీ, జార్ఖండ్ జాగ్వర్, తండర్ బోల్ట్ వంటి రాష్ట్ర స్థాయి బలగాలు, కోబ్రా, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ, సీఐఎస్ఎఫ్ ఇంకా సెంట్రల్ రిజర్వ్ బెటాలియన్ వంటి మొత్తం 6 లక్షల బలగాలను విప్లవోద్యమ నిర్మూలన కోసం ఉపయోగిస్తున్నారు. ఈ బలగాలకు తోడు భారత సైన్యంలోని కొన్ని యూనిట్లను మారు వేషాలలో ఉపయోగిస్తున్నారు. ప్రజల మద్దతుతో పీఎల్‌జీఏ ఈ బలగాలను

సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. గత 20 సంవత్సరాలుగా ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకుపోయే క్రమంలో 4,520 మంది కామ్రేడ్స్ తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశారు. విప్లవోద్యమం కొనసాగుతున్న రాష్ట్రాలలో 'జన్‌జాగరణ్', 'సెంద్ర', 'శాంతి కమిటీ', 'హర్మద్ వాహిని', 'సల్వాజుడుం' వంటి తెల్ల మిలీషియాను పీఎల్‌జీఏ ఓడించింది.

ఇటువంటి ప్రతిఘాతుక క్యాంపెయిన్‌లన్నీ విప్లవోద్యమాన్ని నిర్మూలించడంలో విఫలమయ్యాయి. భారత పాలకవర్గాలు 2009లో గ్రీన్‌హంట్ ఆపరేషన్ పేరుతో దేశవ్యాప్త దాడిని ప్రారంభించాయి. పార్టీ గైడెన్స్‌లో ప్రజల క్రియాశీల మద్దతు మరియు భాగస్వామ్యంతో పీఎల్‌జీఏ శత్రువు దమనకాండను తిప్పికొట్టింది. సాహసపూరితమైన ప్రజలు, పీఎల్‌జీఏ సాహసంగా ప్రతిఘటించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్‌హంట్ ద్వారా పెట్టుకున్న లక్ష్యాన్ని సాధించడంలో విఫలమయ్యారు.

దేశవ్యాప్తంగా గెరిల్లా యుద్ధం తీవ్రం అవగా పాలకవర్గాలకు మరొక్క ప్రతిఘాతుక దాడి అవసరమైంది. సామ్రాజ్యవాదుల ఆర్థిక సంక్షోభం వలన సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలు దళారీ బూర్జువా వర్గంతో అనేక ఒప్పందాలు చేసుకున్నారు. పాలకవర్గాలకు పీఎల్‌జీఏ ఒక అడ్డంకిగా వున్నది. విప్లవోద్యమ నిర్మూలన కోసం 2017లో మరింత క్రూరమైన 'సమాధాన్' వ్యూహాన్ని అమలు చేయడం ప్రారంభించారు. ప్రస్తుతం కొనసాగుతున్న వ్యవస్థను ధ్వంసం చేసి నూతన వ్యవస్థను స్థాపించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందనీ ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ప్రజా రాజ్యాధికార స్థాపనలో పార్టీకి, పీఎల్‌జీఏకి ప్రజలు మద్దతిస్తూనే వున్నారు. పార్టీకి, పీఎల్‌జీఏకి ప్రజల మద్దతే నిజమైన బలం.

**4.ప్రశ్న: పీఎల్‌జీఏ విఫలతలు, సఫలతల గురించి చెప్పండి?**

**జవాబు:** పీఎల్‌జీఏ యొక్క సఫలతలు పార్టీ రాజకీయ, మిలటరీ లైన్ పైన ఆధారపడి వుంటాయి. దీర్ఘకాలిక ప్రజాయుద్ధంలో మన పార్టీ లైన్ పరీక్షించబడి బలపడింది. ఈ లైన్ మీదా ఆధారపడి విప్లవ శక్తులు తమను తాము కాపాడుకుంటూ, ప్రజా పునాదిని పెంచుకుంటూ, శత్రువు బలగాలను నిర్మూలించే దాని మీదా పీఎల్‌జీఏ అధిక ప్రాధాన్యతనిస్తుంది. అధికారాన్ని స్వాధీనపరుచుకోవడం విప్లవం యొక్క కేంద్ర కర్తవ్యం. దీనిలో బలప్రయోగం తప్పనిసరి. పీఎల్‌జీఏ ఎక్కడైతే బలంగా వుందో, శత్రువు మీదా దాడులు చేసిందో అక్కడ స్థానిక స్థాయిలో బూర్జువా ప్రభుత్వం ధ్వంసం చేయబడి, ప్రజా ప్రభుత్వ నిర్మాణం జరిగింది. ఇది ఒక ప్రముఖమైన రాజకీయ విజయం.



దీర్ఘకాలిక ప్రజాయుద్ధ సిద్ధాంతం ద్వారా పీఎల్‌జీఏను పీఎల్‌ఏగా మార్చడానికి ప్రయోగాల ద్వారా అభివృద్ధి చేస్తున్నాము. రాజకీయ నిర్మాణ పనులు, గెరిల్లా యుద్ధాన్ని విస్తరించటం, బలోపేతం చేయటం, శత్రువు నుండి ఆయుధాలను స్వాధీనం చేసుకుంటూ పోరాట శక్తిని పెంచుకోవటం, పోరాట ప్రాంతాలను విస్తరించేందుకు మేము నిరంతరం ప్రయత్నం చేస్తున్నాము. ఈ క్రమంలో గడిచిన 20 సంవత్సరాలలో చలనయుద్ధ లక్షణాలతో కూడిన కొన్ని పెద్ద పెద్ద గెరిల్లా చర్యలను నిర్వహించాము.

డీకే మరియు జార్ఖండ్‌లో నిర్వహించబడిన ముఖరం, ఖజ్రా వంటి ఆంబుష్‌లలో పెద్ద సంఖ్యలో శత్రు బలగాలను నిర్మూలించాము. ఖజ్రాలో ప్లాటూన్ సంఖ్యలో శత్రు బలగాలను నిర్మూలించాము. ముఖరంలో కంపెనీ సంఖ్యలో శత్రు బలగాలను నిర్మూలించాము. ఈ పెద్ద చర్యలన్నింటిలోనూ పీఎల్‌జీఏ ఆయుధాలను స్వాధీనం చేసుకొని తన సామర్థ్యాన్ని పెంచుకున్నది. ఈ పెద్ద గెరిల్లా చర్యల్లో చలన యుద్ధ లక్షణాలను చూడవచ్చు. గడచిన 20 సంవత్సరాలలో కేంద్ర, రాష్ట్ర

పోలీసు బలగాలకు చెందిన 3058 మందిని నిర్మూలించాము. 3604 మంది పోలీసులను గాయపరిచాము. 3240 తుపాకులను స్వాధీనం చేసుకునాము. 1,54,247 తుటాలను స్వాధీనం చేసుకున్నాము. ఈ యుద్ధ చర్యల ద్వారా కిరాయి బలగాల దూకుడు ఒక మేరకు తగ్గింది. 2020 మార్చిలో మినప ఆంబుష్‌లో పారామిలటరీ బలగాలకు తోడు సైన్య బలగాలు కూడా మారు వేషాలలో ఈ చర్యలో పాల్గొన్నాయి. ఈ చర్యను విజయవంతం చేయటం ద్వారా ఉన్నతమైన అనుభవంతో కూడిన విజయాన్ని పీఎల్‌జీఏ సాధించింది.

ఏ యుద్ధంలోనైనా యుద్ధ సామగ్రి ప్రాముఖ్యం కలిగిన విషయంగా వుంటుంది. పీఎల్‌జీఏ ఈ విషయంలో అభివృద్ధిని సాధించింది. కామ్రేడ్ అరవింద్‌జీ పీఎల్‌జీఏ మద్దతుతో ఇంప్రూవైజ్డ్ పేలుడు పదార్థాలను తయారు చేసి ఒక నమూనాగా నిలిచారు. (అరవింద్‌జీ, దేవ్‌కుమార్‌సింగ్ సీసీ సభ్యుడు, పీబీ సభ్యుడు 2018 మార్చిలో గుండె జబ్బుతో అమరుడయ్యాడు). బీహార్-జార్ఖండ్ గెరిల్లా జోన్‌లో రసాయనిక పదార్థాలతో ప్రయోగాలు చేసి వచ్చిన అనుభవాన్ని పార్టీ అంతటికి పంచారు.

ప్రభుత్వం ఆపరేషన్ గ్రీన్‌హంట్ సమయంలో ఉద్యమ ప్రాంతంలోని ముఖ్య ప్రాంతాల్లో మోహరించి, సివిల్, మిలటరీ సప్లైయిలను కొనసాగనీయకుండా చేసింది. అయినప్పటికీ ప్రజల మీదా ఆధారపడి పార్టీ, పీఎల్‌జీఏ ఇంప్రూవైజ్డ్ ఆయుధాలను, విస్పోటక పదార్థాలను తయారు చేశాము చేస్తున్నాము. ప్రభుత్వం గెరిల్లాలకు అందుతున్న సప్లైలను అడ్డుకున్నప్పటికీ ప్రజల మీదా ఆధారపడి యుద్ధానికి అవసరమైన యుద్ధ సామగ్రిని తయారు చేయగల సామర్థ్యం పీఎల్‌జీఏ సంపాదించింది. ఇది ప్రజాయుద్ధం సాధించిన ఒక విజయం.

ఇవి పీఎల్‌జీఏ సాధించిన ప్రముఖమైన విజయాలు ఇటువంటి పాజిటీవ్ అనుభవాల మీదా ఆధారపడి శతృవు భవిష్యత్తులో ఎటువంటి ఫాసిస్టు విధానాలను అమలు చేసినా, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామనే విశ్వాసం మాకున్నది.

ఇక పీఎల్‌జీఏ విఫలతల గురించి చెప్పాలంటే, గెరిల్లా నియమాలను అమలు చేయడంలో నిర్లక్ష్యాన్ని పాటించినపుడు విఫలతలు జరిగాయి. అనవసరమైన నష్టాలను నివారించుకోవడంలో విఫలత జరిగింది. పీఎల్‌జీఏ తమ శక్తిని సురక్షితంగా కాపాడుకోవటంలో విఫలత చెందింది. దేశవ్యాప్తంగా జరిగిన శత్రు దాడిలో పెద్ద సంఖ్యలో మేము పీఎల్‌జీఏ శక్తులను కోల్పోయాము. 2011 నుండి ముఖ్యమైన నష్టాలు జరిగాయి. ఈ నష్టాల వలన నెగిటీవ్ ప్రభావం పడింది. రిక్రూట్‌మెంట్‌పై ప్రభావం పడింది. కొంత మంది క్యాడర్లు విశ్వాసాన్ని కోల్పోయారు. బలహీనమైన క్యాడర్లు శత్రువు ముందు లొంగిపోయారు. కొంతమంది ద్రోహులుగా మారారు. ఆయా సమయాల్లో మేము పరిస్థితిని సమీక్షించి ఆచరణలో మార్పు తీసుకురావడానికి తప్పులను సరిదిద్దుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ బలహీనతల నుండి, తప్పుల నుండి అధిగమించి ముందుకు పోతాము. అపజయాలు జరిగాయనీ ఆగిపోము. ప్రజాయుద్ధమనేది అజేయమైనది. ప్రజా సేన కూడా అజేయమైనదే.

**5.ప్రశ్న: పీఎల్‌జీఏ ప్రజలతో ఎలా కలిసిపోతుంది?**

**జవాబు:** పీఎల్‌జీఏ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ప్రజలకు సేవ చేయటం, ప్రజారాజ్య స్థాపన కోసం శతృవుతో పోరాడటం. సామ్రాజ్యవాదులు, దళారీ బూర్జువా వర్గము, భూస్వామ్య వర్గము విశాల ప్రజలకు ఇవి మూడు ప్రధాన శతృవులని ప్రచారం చేస్తుంది. విప్లవ రాజకీయాలను ప్రచారం చేయటం ద్వారా ప్రజలను ప్రేరేపించి వర్గ పోరాటంలోకి వారిని సమీకరిస్తుంది. దోపిడీ నుండి విముక్తి కోసం, ప్రజాస్వామ్య వ్యవస్థ స్థాపన కోసం వారిని సంఘటితం చేస్తుంది. అంతర్జాతీయ కార్మికవర్గానికి మహోపాధ్యాయుడైన కామ్రేడ్ మావో సూత్రికరించిన దీర్ఘకాలిక ప్రజాయుద్ధ సిద్ధాంత నియమాన్ని మన పార్టీ ఈ దేశ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయిస్తుంది. ప్రజల సంస్కృతిని గౌరవించడమే కాకుండా ప్రజల సాంస్కృతిక కార్యకలాపాలలో పీఎల్‌జీఏ విస్తృతంగా పాల్గొంటొంది. వర్గ పంథా, ప్రజా పంథా నియమాన్ని సక్రమంగా అమలు చేస్తున్నది. ప్రజలకు ఎన్నో విధాలుగా సేవ చేస్తున్నది. ప్రజలకు వైద్య సేవలందిస్తున్నది. ప్రజల ఉత్పత్తి కార్యకలాపాల్లో పాల్గొంటున్నది. ప్రజల అటవి ఉత్పత్తుల సేకరణలో పాలుపంచుకుంటున్నారు. ఈ విధంగా పీఎల్‌జీఏ ప్రజల ప్రేమను, విశ్వాసాన్ని పొందింది. పీఎల్‌జీఏను బలోపేతం చేయడం కోసం, ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజలు తమ పిల్లలను పీఎల్‌జీఏలో భర్తీ చేస్తున్నారు. ప్రజలు పీఎల్‌జీఏతో దృఢమైన సంబంధాన్ని కలిగివుండి పీఎల్‌జీఏ తప్పులను విమర్శించడంలో కూడా వెనుకాడటం లేదు. ఈ విధంగా పీఎల్‌జీఏ ప్రజలతో అడుగడుగు కలుపుతూ బలోపేతమైన ప్రజాసైన్య లక్షణాన్ని పెంచుకుంటున్నది. పీఎల్‌జీఏ ఈ విధంగా పార్టీ, మరియు ఐక్య సంఘటనలను బలోపేతం చేస్తున్నది.

**6.ప్రశ్న : పీఎల్‌జీఏలోని మహిళా క్యాడర్ల సాహసోపేతమైన రిపోర్టులున్నాయి. ఈ విధమైన అభివృద్ధి మీరు ఎలా సాధించారు?**

**జవాబు:** మహిళలు సమాజంలో అత్యంత పీడితులుగా వున్నారు. సగ భాగంగా వున్నారు. వారిలో అసమాన్యమైన శక్తి వుంది. పార్టీ, పీఎల్‌జీఏలు శత్రు వ్యతిరేక పోరాటము, పితృస్వామ్య వ్యతిరేక పోరాటం చేస్తున్నారు. ఈ విషయంలో కొంత మార్పును సాధించాము. పార్టీ, పీఎల్‌జీఏ మరియు ఐక్యసంఘటన పార్టీ శ్రేణులలో పితృస్వామ్య వ్యతిరేక పోరాటం ద్వారా మార్పు తీసుకురావడం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాము. వీటి ద్వారా మహిళల శక్తిని, సృజనాత్మకతను పెంపొందిస్తున్నాయి. పీఎల్‌జీఏలో పెద్ద ఎత్తున మహిళల భాగస్వామ్యం పెరగటమనేది వారి ఆకాంక్షలను తెలియజేస్తున్నది. అన్ని రంగాలలోను మహిళా నాయకత్వాన్ని పెంపొందించాలనేది మేము కర్తవ్యంగా పెట్టుకున్నాము.

**7.ప్రశ్న : మిలటరీ కార్యకలాపాలలో పీఎల్‌జీఏ నీతి ఏమిటీ?**

**జవాబుః** పార్టీ వర్గపంథా, ప్రజాపంథా మీదా ఆధారపడి మిలటరీ కార్యకలాపాలను నిర్వహించాలనే నీతిని తయారు చేసింది. పీఎల్‌జీఏ దానిని అనుసరిస్తున్నది. బూర్జువావర్గ సైన్యం ఎక్కువ మంది పీడిత వర్గాల నుండే వస్తారు. అందుకనే మేము సాయుధ బలగాల తుపాకులను ప్రజల మీదా కాకుండా వారి యజమానుల మీదే గురిపెట్టండని చెపుతున్నాము. సాయుధ బలగాలకు ఉద్యోగాలను వదిలిపెట్టండని వారికి మేము విజ్ఞప్తి చేస్తున్నాము. సరెండర్ అయిన శత్రు బలగాలను పీఎల్‌జీఏ నిర్మూలించడం లేదు. శత్రు బలగాల్లో గాయలైన వారికి వైద్యం కూడా చేస్తున్నది. ప్రభుత్వ సాయుధ బలగాలు ప్రజల మీదా, పీఎల్‌జీఏ శ్రేణుల మీదా దారుణమైన దాడులు చేసినప్పుడు వాటిని మేము అంతే వేగంగా తిప్పికొడతాము. పోలీసు ఇన్ఫార్మర్‌లను, వర్గ శత్రువులను పీఎల్‌జీఏ కఠినంగా అణచివేస్తుంది. పార్టీ యొక్క రాజకీయ నిర్మాణ కర్తవ్యాలలో భాగంగా అన్ని పీడిత వర్గాలను ఐక్యం చేసినట్లుగా శత్రుబలగాలలో వున్న పీడిత శక్తులను కూడా ఐక్యం చేయాలనేది ఒక కర్తవ్యంగా వుంది. ఈ మిలటరీ నియమాలను ఉల్లంఘించిన వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుంది.

**8.ప్రశ్నః ఇతర దేశాలలోని మావోయిస్టు పార్టీల ప్రజా సైన్యాలతో పీఎల్‌జీఏకు సంబంధం వుందా?**

**జవాబుః** మన పార్టీ మరియు పీఎల్‌జీఏలు కార్మికవర్గ అంతర్జాతీయతను ఎత్తిపడతాయి. మన పార్టీతో సిద్ధాంత పరంగా సంబంధం వున్న ఇతర దేశాలలోని కమ్యూనిస్టు పార్టీల సైన్యాలతో పీఎల్‌జీఏకు సిద్ధాంతపరమైన సంబంధం వుంటుంది. గతంలో నేపాల్‌లోని పీఎల్‌జీఏ శ్రేణులకు మన పీఎల్‌జీఏ ట్రైనింగ్ ఇచ్చింది. మన పార్టీ ఈశాన్య రాష్ట్రాల్లోని సాయుధ పోరాటాలకు మద్దతు తెలుపుతుంది. పిలిప్పీన్స్, టర్కీ, కుర్దిస్తాన్‌లలో జరుగుతున్న ప్రజాయుద్ధాన్ని మరియు ఇతర సాయుధ పోరాటాల అనుభవాలను అధ్యయనం చేస్తుంది. పిలిప్పీన్స్‌లోని ఎన్‌పీఏతోనూ, టర్కీలోని గెరిల్లా సైన్యంతోను మన పీఎల్‌జీఏ సిద్ధాంతపరంగా భుజం భుజం కలిపి నడుస్తుంది.

**9.ప్రశ్నః పార్టీ, పీఎల్‌జీఏ మరియు ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏంటి?**

**జవాబుః** పార్టీ, పీఎల్‌జీఏ దీర్ఘకాలిక ప్రజాయుద్ధ సిద్ధాంతాలను, రష్యా విప్లవోద్యమ అనుభవాలనూ, చైనా, వియత్నాం విప్లవోద్యమ అనుభవాలనూ, ప్రస్తుతం కొనసాగుతున్న దీర్ఘకాలిక ప్రజాయుద్ధ అనుభవాలను అధ్యయనం చేయాలి. అవగాహనను పెంచుకోవాలి. యుద్ధాన్ని నడపడంలో చొరవను, నైపుణ్యాన్ని పెంచుకోవాలి. పార్టీ కమిటీలు, కమాండ్లు దీర్ఘకాలిక ప్రజాయుద్ధానికి సంబంధించిన నియమాలను ఇక్కడ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించేదానికి ప్రాధాన్యతనివ్వాలి. 50 సంవత్సరాల మన విప్లవోద్యమ అనుభవాలనూ, ముఖ్యంగా గత 20 సంవత్సరాల గెరిల్లా యుద్ధ చర్యలు, రాజకీయ కార్యకలాపాలు, ప్రజలలో పని వంటి విషయాలను ఖచ్చితంగా అధ్యయనం చేయాలి. మన శక్తిని కూడగట్టుకొని మారిన పరిస్థితులకనుగుణంగా దీర్ఘకాలిక ప్రజాయుద్ధాన్ని దేశంలో మూలమూలకు విస్తరింపజేయాలి. అప్పుడే మనం తాత్కాలిక సెట్‌బ్యాక్ నుండి బయటపడి పెద్దపెద్ద విజయాలు సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది. పీడితవర్గ ప్రజలు, పీడిత సామాజిక సెక్షన్లు, జాతులు మన పార్టీ లక్ష్యాన్ని, ఉద్దేశాలను, రాజకీయ లైన్‌ను అర్థం చేసుకోవాలి. ఒక గొప్ప శక్తిగా మనం తయారవడానికి ఒక నిజమైన ఐక్య సంఘటనలో ప్రజలను ఐక్యం చేయాలి. దేశంలోని 130 కోట్ల ప్రజల విముక్తి కోసం ఇదే ఏకైక మార్గం.

---

(12వ పేజీ తరువాయి).......

విప్లవోద్యమ ప్రాంతాలతో సహ దేశ వ్యాప్తంగా సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాల దోపిడీ పీడనలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పీడిత ప్రజానీకాన్ని, పీడిత సాంఘిక సముదాయాలను, పీడిత జాతులను అణచివేయడం నరేంద్రమోడీ ప్రభుత్వం యొక్క లక్ష్యం. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు రాష్ట్రంగా "నయా భారత్"ను నిర్మించడమే "సమాధాన్-ప్రహార్" దాడి లక్ష్యం. ఈ 'హిందూరాష్ట్ర' ఏర్పాటుకు ప్రధాన అడ్డంకిగా ఉన్న విప్లవోద్యమాన్ని 2022 జూన్ నాటికి నిర్మూలించడం కోసం నరేంద్రమోడీ ప్రభుత్వం ఆపరేషన్ ప్రహార్ పేరుతో నిర్ణయాత్మక దాడిని కొనసాగిస్తుంది. ఆయా రాష్ట్రాల్లో ఉన్న అన్ని పార్టీలు కూడా విప్లవోద్యమాన్ని అణచివేయడంలో కేంద్ర ప్రభుత్వంతో మిలాఖత్తయ్యాయి.

**"సమాధాన్-ప్రహార్" దాడి దేశంలోని పీడిత ప్రజలందరిపై యుద్ధం**

అంతర్జాతీయంగా, దేశీయంగా విప్లవానుకూల పరిస్థితి పెంపొందుతుంది. గత రెండు సంవత్సరాలుగా ప్రపంచంలో, దేశంలో ప్రజా పోరాటాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ఇటీవల ముందుకు వచ్చిన రైతాంగ, కార్మిక పోరాటాలే మనకు నిదర్శనం. ఈ ప్రజా పోరాటాలను, విప్లవాల వెల్లువగా అభివృద్ధి చేయాలి. ఈ వస్తుగత స్థితిని మనం అందుకోవాలి. విప్లవోద్యమ ప్రాంతాలతో సహ దేశ వ్యాప్తంగా విశాల శక్తుల తోటి సంబంధాలు పెంచుకోవాలి. మిత్ర శక్తులను సమీకరించుకోవాలి. పీఎల్‌జీఏ 20 సంవత్సరాల వార్షికోత్సవాల సందర్భంగా ఈ విప్లవ పరిస్థితిని సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ బోల్షివిక్ స్పిరిట్‌తో భారత ప్రజా యుద్ధాన్ని పురోగమింప చేద్దాం.

అమరులు, మన ప్రియతమ నాయకులు కామ్రేడ్ శ్యాం, కామ్రేడ్ మహేష్, కామ్రేడ్ మురళిలతో పాటు మరెందరో కామ్రేడ్స్ అమరత్వం చెందారు. వారి యొక్క ఆశయ సాధనకై మన పీఎల్‌జీఏ బలగాలు అభివృద్ధి చెందుతూ పురోగమిస్తాయని ఆశిస్తూ ...

# పీఎల్‌జీఏ పట్ల ప్రజల అభిప్రాయం

తెలంగాణలో పిఎల్‌జీఏ పదాన్ని వాడరు. కాని మావోయిస్టు పార్టీ దళాలు తప్పకుండా కావాలంటారు. ఇక్కడ దళాలు అంటే పిఎల్‌జీఏ అని అర్థం. గతంలో ప్రజలు పార్టీ నాయకత్వంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు చేసి భూస్వాములను తరిమి కొట్టినప్పుడు ప్రజలకు దళాలు మద్దతు, రక్షణ నిచ్చాయి. వాళ్లు స్వాధీనం చేసుకున్న భూములను కాపాడాయి. ఇప్పుడు దళాలు సరిగా వుండడం లేదు కాబట్టి పారిపోయిన భూస్వాములు మళ్ళీ వచ్చి మా భూములు గుంజుకుంటున్నారు. ఓపెన్ కాస్టులు సాగు భూములను నాశనం చేస్తున్నాయి. ఫారెస్టోల్ల జులుం పెరిగింది. ఇప్పుడు మాకు ఏదిక్కు లేదు. ఎవరికి చెప్పుకోవాల్నో అర్థం కాదు. దళాలు (పిఎల్‌జీఏ) లేవు కాబట్టి ఇష్టారాజ్యంగా దౌర్జన్యాలు సాగుతున్నాయి అనే అభిప్రాయాలు ప్రజల్లో బలంగా వన్నాయి.

కొన్ని పల్లెల్ని కలిసినప్పుడు ముందులాగా మావూరు లేదు. ముందు (దళాలు వున్నప్పుడు) మంచిగా వుండేది. ఇప్పుడు ఎవరి దారి వారిదే. ఐక్యత లేదు. డబ్బు వున్నోళ్లదే రాజ్యం. వారికి భయపడి బతకాల్సి వస్తుంది. వాళ్ళకు పోలిసోల్ల బలం వున్నది. రాజకీయ నాయకుల (ప్రభుత్వం) అండ వున్నది. ఎవడైనా అవినీతి చేసినా అడిగే పరిస్థితి లేదు. భూములు లాకున్న అడిగెటోడు లేడు. ఏపల్లెకు వెళ్ళి అడిగిన ఇదే మాట చెబుతుంటారు. కొందరైతే ఇలా మాట్లాడుతుంటారు. "ఊర్లల్ల పెత్తనం చేసేవారు మహిళలపై అత్యాచారాలు చేస్తున్నారు. ఇలాంటి విషయాలు అందరికి తెలిసినా భయంతో ఎవరు మాట్లాడరు". మా ఊర్ల పెత్తనం, అరాచకం, అవినీతి ఎక్కువైపోతుంది. ఎవరినైనా చంపుతేనే గ్రామాలు సరి చేయబడుతాయి. ఇప్పుడు ఫారెస్టోనికి కూడా భయపడాల్సి వస్తుంది. చాలా గ్రామాల నుండి వినిపించే మాట ఇది.

మీరు వుండాలే బిడ్డా మీరులేక ఊర్లన్ని పాడై పోయినయి. కాని ఇప్పుడే తొందరపడి రాకుండి. మీరు జాగ్రత్తగా వుండాలే. రోజులు మంచిగా లేవు. అని పిఎల్‌జీఏ పట్ల వారికున్న ప్రేమ, నమ్మకం, విశ్వాసంతో పిఎల్‌జీఏతో వున్న అవసరాన్ని గుర్తించి పాత తరము వాళ్ళు బాధ్యతగా చెపుతుంటారు. దానితో వున్న బంధాన్ని, గుర్తులను నెమరు వేసుకుంటారు.

ఈ మధ్య అక్టోబర్ నెలలో ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలబాక గ్రామం వద్ద మన పిఎల్‌జీఏ ఒక అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకున్ని చంపింది. వీడు ఆదివాసి ప్రాంతంలో రాజకీయ ఆధిపత్యాన్ని చలాయిస్తూ ప్రజలను భయపెడుతు బ్రతుకుతుంటాడు. వడ్డీ వ్యాపారం, ఎరువులు, విత్తనాల వ్యాపారం చేస్తూ ప్రజలను పీల్చుక తింటాడు. ఇది వాడిపట్ల ప్రజలకున్న అభిప్రాయం. ప్రజల మద్దతుతోనే వీడిని పిఎల్‌జీఏ చంపింది. దీనితో అక్కడి ప్రజలు చాలా సంతోషించారు. ఇదే సందర్భంగా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న ప్రజలు వాళ్లంతటికి వాళ్ళే మావోయిస్టు పార్టీ పేరుతో భూకబ్జాలు, ఇసుక దందాలు, గ్రామాల్లో రాజకీయ ఆధిపత్యం చేస్తున్న వాళ్ళ పేర్లను ప్రకటిస్తూ పోస్టర్లు వేశారు. తమ దోపిడిని ఆపకపోతే బిశ్వేశ్వరావుకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.

ప్రజలకు పిఎల్‌జీఏ ఎవరి కోసం పని చేస్తుందో తెలుసు. దాని అవసరం ఏమిటో తెలుసు. అది ఏ రాజకీయ లక్ష్యం కోసం పని చేస్తుందో వారికి తెలుసు. పిఎల్‌జీఏ ను తమ ఆయుధంగా భావిస్తారు. కనుకనే వాళ్ళు వాళ్ళ సమస్యలన్నింటిని మావోయిస్టు పార్టీ ముందు వుంచుతారు. మావోయిస్టు పార్టీ మాత్రమే పరిష్కరించగలదనే వారికున్న గట్టి విశ్వాసం. సెప్టెంబర్ నెలలో అసిఫాబాద్ జిల్లాలో ఒక గ్రామం వద్ద దళం వుండగా పోలీసులు దాడికి వచ్చారు. ఇది తెలిసిన గ్రామ ప్రజలు దళానికి సమాచారం చేరవేసి వస్తున్న పోలీసులను రాళ్ళ దాడితో అడ్డుకున్నారు. దీనితో పోలీసులు ప్రజలపై కాల్పులు చేశారు. ఇంత తెగింపుతో పోరాడి దళాన్ని కాపాడుకున్నారంటే వారికున్న లోతైనా రాజకీయ లక్ష్యాన్ని అర్థం చేసుకోవచ్చు. గ్రామాల్లో అతి కొద్ది మంది రాజకీయ ఆధిపత్యం నడుస్తుందని మనకు చెప్పుకుంటున్నారంటే అర్థం ప్రజలు ప్రజల రాజకీయాధికారాన్ని కోరుకుంటున్నారన్నమాట. ఈ పరిష్కారానికి మావోయిస్టు పార్టీ నేతృత్వంలోని పిఎల్‌జీఏ ద్వారానే సరైనా మార్గమని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు.

ఒక తెలంగాణలోనే కాదు. దండకారణ్యంలో ఏ ఘటన జరిగినా తెలంగాణ ప్రజలపై ఆ ప్రభావం వుంటుంది. మనం విజయాలు సాధిస్తే సంతోషిస్తారు. మనం ఎన్‌కౌంటర్లలో మరణిస్తే అంతే భాదను, విచారాన్ని వ్యక్తం చేస్తారు. అమరుల శవాల కోసం సరిహద్దులు దాటి వెళ్తారు. వారి అంతిమ యాత్రలకు వేలాదిగా కదులుతారు. ఇది మాసైన్యం అని గట్టిగా నమ్మారు కాబట్టే నిర్బంధపు కంచెను విరగొట్టుకొని వెళ్తారు. ఆ కుటుంబాలకు మద్దతునిస్తున్నారు. వారి స్థూపాలను నిర్మించుకొని నిత్యం స్మరించుకొంటున్నారు. పిఎల్‌జీఏ సాధించిన విజయాలను వారి విజయాలుగా, నష్టాలను వారి నష్టాలుగా భావిస్తారు. అసిఫాబాద్ జిల్లాలో మనం దెబ్బతిని అక్కడికి వెళ్ళకపోయినా ప్రజలు మాత్రం ఒకటి, రెండు గ్రామాలలో ప్రతి సంవత్సరం అమరుల సంస్మరణ జరుపుకొని విప్లవ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు.

దక్షిణ్ బస్తర్ డివిజన్‌లో నేను పరిశీలించినంత వరకు వాళ్ళ జీవితమే ఒక యుద్ధం. యుద్ధంలో భాగస్వామ్యం అవుతూనే తమ స్వంత పనులు చేస్తూ వుంటారు. అక్కడ పిఎల్‌జీఏ గురించి ప్రజలు ఏమనుకుంటారు? అనే ప్రశ్నకు వారే పిఎల్‌జీఏలో భాగమై వున్నారని జవాబిస్తాను. ప్రతి రోజు ఏదో ఒక మూలకు శత్రువు నిత్యం దాడి చేస్తూనే వుంటాడు. వాడి దాడి నుండి రక్షించుకోవడానికి నిత్యం శత్రువుతో యుద్ధం చేస్తూనే వుంటారు. తమ ప్రాణాలను, ఆస్థి పాస్తులను, పిఎల్‌జీఏ ను కాపాడుకోవడానికి ప్రతి గ్రామంలో పగలు, రాత్రులు సెంట్రీలు ఏర్పరచుకొని సాంప్రదాయక ఆయుధాలతో యుద్ధానికి సిద్ధంగా వుంటారు. శత్రువు రాకను గమనిస్తే పటాసులు పేలుస్తారు. శత్రువు వచ్చే అవకాశాలున్న మార్గాల్లో కొయ్య బొంగలు (స్పైక్‌హోల్స్) తవ్వుతుంటారు. శత్రువు వస్తున్న సమాచారాన్ని

తెలుసుకొని ఎప్పటికప్పుడు ప్రజలకు, పిఎల్‌జీఏ కు చేరవేస్తూ వుంటారు. అక్కడ తమ సొంత పనికి ఎంత ప్రాధాన్యత వుంటుందో యుద్ధానికి అంతే ప్రాధాన్యత ఇస్తారు.

జనతన సర్కార్ల నాయకత్వంలో ప్రజలు రాజ్యాధికారాన్ని నెలకొల్పుకుంటున్నారు. భూములు సంపాదించుకున్నారు. ప్రజలంతా సమిష్టిగా భూసమతలీకరణలో పాల్గొంటున్నారు. ప్రజల నిజమైన అభివృద్ధిని విధ్వంసం చేయడానికి అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలు ప్రతిఘాతుక దాడితో విరుచుక పడుతున్నారు. ఇప్పుడు ఫాసిస్టు దాడిని ఓడించడం, జనతన సర్కార్లను కాపాడుకోవడం, భూమిని, అడవిని, ఖనిజ సంపదను కాపాడుకోవడం వాళ్ళ ప్రధాన కర్తవ్యం అయ్యింది. అందుకే పిఎల్‌జీఏను వారి ప్రధాన ఆయుధంగా భావిస్తారు. జనతన సర్కార్ల క్రింద పని చేస్తున్న జన మిలిషియాలోకి తల్లిదండ్రులే తమ బిడ్డల్ని, కొడుకులను పంపిస్తారు. జన మిలిషియాలో చేరిన వారి వ్యవసాయ పనులన్నీ ప్రజలే చేస్తారు. తల్లిదండ్రుల ఆమోదంతో పిఎల్‌జీఏలో భర్తి అవుతుంటారు.

శతృవు దళాలపై దాడులు చేసినప్పుడు మన కామ్రేడ్స్ నష్టపోయిన శవాలు ఇవ్వమని పోలీసులతో తలపడిన ఘటనలు అనేకం వున్నాయి. ముఖ్యంగా ఇలాంటి పోరాటాలలో మహిళలే ఎక్కువ పాల్గొంటుంటారు. ఈ మధ్య కాలంలో బాసగూడెం ప్రాంతంలోని గెల్లూరు గ్రామానికి చెందిన ఒక మహిళా కామ్రేడ్ మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లాలో శతృవు దాడిలో అమరత్వం చెందింది. ఈఘటనను సామాజిక మాధ్యమాల్లో చూసి బీజాపూర్‌కు వెళ్ళి శవాన్ని తీసుకొచ్చుకున్నారు.

శతృవుపై అపర్చునిటీ ఆంబూష్‌లకు వెళ్ళినప్పుడు పిఎల్‌జీఏతో పాటు ప్రజలు తరలి వస్తారు. మనం వాడిపై దాడి చేస్తున్న సంగతి ప్రజలకు తెలిసిన వెంటనే అన్నం, జావ, నీళ్ళు, మంచాలు తీసుకొస్తారు. ఇది ఒక ఘటనలో అని చెప్పలేము. అన్ని ఘటనలలో ప్రజల పాత్ర వుంటుంది. వారి మద్దతు వుంటుంది.

2017 ఏప్రిల్‌లో బుర్కపాల్ వద్ద పోలీసులపై మన పిఎల్‌జీఏ ఒక పెద్ద దాడి చేసింది. అందులో 25 మంది పోలీసులు చనిపోయారు. ప్రజలు ఆ విజయాన్ని పెద్ద ఉత్సవంగా జరుపుకున్నారు. 20 వేల మంది జనం ఒక దగ్గర జమకూడి ఆటలు, పాటలు, నృత్యాలతో రెండు రోజులు పెద్ద ఎత్తున ఈ వేడుక జరుపుకున్నారు. ఆ వేడుకలో పిఎల్‌జీఏ భాగస్వామ్యం అయ్యింది. నేను కూడా పాల్గొన్నాను.

దక్షిణ్ బస్తర్ డివిజన్ గెరిల్లా వార్‌లో భౌగోళికంగా వుండే అనుకూలతల కంటే ప్రజల మద్దతే ప్రధానమైనది. చుట్టూ కార్పెట్ సెక్యూరిటీ వుండి నిత్యం ఆపరేషన్లు కొనసాగిస్తు వున్నా ప్రజల మద్దతుతో శతృవు దాడుల నుండి దళాలు రక్షింప బడుతున్నవి. అమర వీరుల వారోత్సవాలే కాదు పిఎల్‌జీఏ వారోత్సవాలను ప్రతి యేడు ప్రతి గ్రామంలో అదొక ఆనవాయితీగానే జరుపుకొంటున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమున్నాయి.

పిఎల్‌జీఏ, పోలీసులకు నడుమ ప్రజలు నలిగిపోతున్నారని ప్రజలు మాత్రం భావించడం లేదు. నేను ఇప్పటి వరకు ప్రజల ఆలోచనలు, వారి అభిప్రాయాలు, ప్రజా యుద్ధంలో వారి పాత్ర గురించి చెప్పాను. దీనిని బట్టి మనకు అర్థమయ్యేది ప్రజలు ప్రజా యుద్ధంతో విడదీయలేనంతగా పెనవేసుకొని వున్నారని, దీని నుండి విడదీయడానికే దోపిడి పాలక వర్గాలు కుట్రపూరిత పథకాలు పన్నుతున్నాయి. అందులో భాగంగానే నక్సలైట్ల నడుమ ప్రజలు నలిగిపోతున్నారని, ఇన్‌ఫార్మర్ల పేరుతో ఆదివాసులను చంపుతున్నారని, మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులని, ప్రభుత్వాలు, పోలీసులు వారి ఎంగిలి పల్లెం నాకే మేధావులు, మరీ ముఖ్యంగా పని కట్టుకొని హైలెట్ చేసే బూర్జువా మీడియా కలిసికట్టుగా దుష్ప్రచారం చేస్తూ వున్నారు. ఇదంతా ప్రజలు నమ్మే స్థితిలో లేరు. ఎవరు అభివృద్ధి నిరోధకులో ప్రజలకు తెలుసు.

---

**"కార్మికవర్గ అగ్రగామి దళం అయిన కమ్యూనిస్టు పార్టీ, సైన్యంలో రాజకీయ కమిస్సార్లు రాజకీయ శాఖ ద్వారా ఎర్రసైన్యంలో తన నాయకత్వాన్ని అందిస్తుంది. రాజకీయ కమిస్సార్లు మార్గదర్శకత్వం వహించే ఆ రాజకీయ శాఖలు మన సోవియట్ రాజకీయ యంత్రాంగంలో భాగమే. అవి పార్టీ రాజకీయ పంథానూ క్రమశిక్షణనూ ఎర్రసైన్యంలో అమలు చేస్తాయి. ఆ విధంగా, ఎర్రసైన్యంలో పార్టీ సంస్థల పనికి రాజకీయ కమిస్సార్లు కేంద్ర సోవియట్ ప్రభుత్వానికి పార్టీకి చెందిన ప్రతినిధులనీ, అందువల్ల సైనికబలగాల క్రమశిక్షణను పటిష్టం చేయడం వారి రాజకీయ చైతన్యాన్ని అభివృద్ధి చేయడం, వారి పోరాట సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి విషయాల్లో మిలటరీ కమండర్లతో సమానంగా వారు కూడా బాధ్యత వహించాలనీ, చైనా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఎర్రసైన్యానికి జారీ చేసిన మొదటి ఆదేశంలోనే చాలా స్పష్టంగా చెప్పింది. ఎర్ర పోరాట యోధులు ప్రజల రాజకీయ చైతన్యాన్ని అభివృద్ధి చేయడం, సైన్యం పోరాట సామర్థ్యాన్ని, క్రమశిక్షణనూ పటిష్టపరచడం పార్టీకి యూత్ లీగ్‌కూ ఇవి ప్రధాన కర్తవ్యాలు. రాజకీయ కమిస్సార్లు సైన్యానికి మొత్తంగా బాధ్యత వహిస్తారు కనుక, పార్టీ సంస్థలకు కూడా వారే బాధ్యత వహిస్తారు"**

**కామ్రేడ్ ఛూటే**

# దీర్ఘకాల యుద్ధంలో మూడు దశలు

**కామ్రేడ్ మావో**

చైనా-జపాను యుద్ధం దీర్ఘకాల యుద్ధం. చైనాకు అంతిమ విజయం తప్పదు. అందువల్ల ఈ దీర్ఘకాల యుద్ధం మూడు దశలలో కొనసాగుతుందని మనం వూహించుకోవచ్చు. మొదటి దశలో శత్రువు వ్యూహాత్మక దాడి స్థితిలోనూ, మనం వ్యూహాత్మక ఆత్మరక్షణ స్థితిలోనూ వుంటాం. రెండవ దశలో శత్రువు తన ఆక్రమిత ప్రాంతాన్ని వ్యూహాత్మకంగా సంఘటిత పరచుకొనే స్థితిలోనూ వుంటాం. మూడవ దశలో మనం వ్యూహాత్మక ఎదురదాడికి స్థితిలోనూ, శత్రువు వ్యూహాత్మక తిరోగమన స్థితిలోనూ వుంటాం. మూడు దశలలోనూ నిర్దిష్ట పరిస్థితులను ఈనాడు చెప్పటం దుర్లభం. కాని ఈనాటి పరిస్థితులపై ఆధారపడి యుద్ధంలోని కొన్ని ప్రధాన ధోరణులను చెప్పవచ్చు. భౌతిక ఘటనలు చాలా విలువైనవి. అనేక రకాల మార్పులు చెందుతూ వుంటాయి. చైనా-జపాను యుద్ధగతిని గురించి ఎవ్వరం జ్యోతిష్యం చెప్పలేం. అయినప్పటికీ, యుద్ధ వ్యూహాన్ని నిర్ణయించుకొనుటకు, ప్రధాన ధోరణులను గమనించడం మాత్రం ముఖ్యం. ఈనాటి మనం చెప్పే విషయాలు సమగ్రం కాకపోవచ్చు. తర్వాత ఘటనలను బట్టి, అవి మార్పుచెందవచ్చు. దీర్ఘకాల యుద్ధాన్ని సక్రమంగా నిర్వహించుటకు రాబోవు ధోరణులను చూచాయగా చెప్పుకోవటం అవసరమౌతుంది.



మొదటి దశ పూర్తి కాలేదు. కాంటన్, వూహాన్, లాంకేపట్టణాలను స్వాధీనపరచుకొని, వాటిని కలిపేయటం - శత్రువు వ్యూహం ఈ లక్ష్యాన్ని సాధించాలంటే, శత్రువు కనీసం 50 డివిజనుల సైన్యాన్ని లేక 15 లక్షల సైనికులను ప్రయోగించవలసి వుంటుంది. ఒకటిన్నర లేక రెండు సంవత్సరాలు కష్టపడవలసి వుంటుంది. వెయ్యికోట్ల యెన్‌లకు పైగా ఖర్చు చేయవలసి వుంటుంది. చైనా అంతర్గత భూభాగంలోనికి అంతదూరం చొచ్చుకపోవడం అంటే శత్రువు చాలా కష్టాలు ఎదుర్కొనవలసి వుంటుంది. వూహించుటకు వీలులేని ప్రమాదాలకు అతడు గురికాక తప్పదు. కాంటన్ - హాంకౌ రైలుమార్గాన్ని పూర్తిగా ఆక్రమించుకోవాలంటే, శత్రువు చాలా ప్రమాదకరమైన యుద్ధాలు కొనసాగించవలసి వుంటుంది. అప్పటికీ తన లక్ష్యాన్ని పూర్తిగా సాధించలేకపోవచ్చు. మన యుద్ధప్లాన్లు తయారు చేసుకోవడంలో శత్రువు యొక్క ఈ ప్లాను దృష్టిలో వుంచుకోవాలి. శత్రువు పైన చెప్పిన మూడు పట్టణాలను అదనంగా మరికొంత ప్రాంతాన్ని కూడ ఆక్రమించుకోగల్గుతాడని, ఆమూడు పట్టణాలను కలిపి వేయగలుగుతాడని వూహించి మన ప్లాను సిద్ధం చేసుకోవాలి. శత్రువు ఈ లక్ష్యాన్ని సాధించ గలిగినప్పటికి, అతనితో మనం పోరాడుటకు వీలుగా దీర్ఘకాల యుద్ధానికి మన ప్లాను సిద్ధంగా వుండాలి. ఈ దశలో మన పోరాట రూపం ప్రధానంగా మొబైల్ యుద్ధరూపంలో వుంటుంది. గెరిల్లా యుద్ధం, ఒకేచోట స్థిరంగా నిల్చి సాగించే యుద్ధ విధానాలు సహాయకారిగా మాత్రమే వుంటాయి. కొమింగ్‌టాంగ్ మిలటరీ అధికారుల స్వీయాత్మక తప్పులవల్ల, ఈ దశ యొక్క ప్రారంభంలో ఒకే చోట ప్రారంభంలో ఒకే చోట స్థిరంగా నిల్చిసాగించే యుద్ధ విధానం ప్రధాన పోరాట రూపంగా అమలు పరచబడింది. కాని మొత్తం దశను దృష్టిలో పెట్టుకుంటే, ఈ పోరాట రూపం, ఈ దశలో సహాయకారి పాత్ర మాత్రమే నిర్వహించవలసి వుంటుంది. ఈదశలో చైనా విస్తృతమైన ఐక్యసంఘటన నిర్మించుకొంది. గతంలో ఎప్పుడూ లేనంత అంతర్గత ఐక్యతను సాధించుతుంది. సత్వర విజయాన్ని సాధించడానికి, దేశాన్ని పూర్తిగా ఆక్రమించుకోవడానికి, తన లక్ష్యాన్ని సాధించుకోవడానికి చైనాను లొంగిపోయేటట్లు చేయడానికి, శత్రువు చాలా నీచమైన సిగ్గుమాలిన ప్రయత్నాలు సాగిస్తున్నాడు. ఇక ముందుకూడా సాగిస్తాడు. అయినా యిప్పటి వరకు అతని ప్రయత్నాలు విఫలమయ్యాయి. భవిష్యత్తులో కూడా అతని ప్రయత్నాలు నెరవేరవు. పెద్ద నస్టాలు సంభవించినప్పటికీ, ఈదశలో చైనాచెప్పుకోదగ్గ అభివృద్ధి సాధించుకుంటుంది. రెండవ దశలో చైనా తన ప్రతిఘటనను సాగించడానికి ఈ పురోభివృద్ధి పునాదిగా వుపయోగపడుతుంది. ప్రస్తుత దశలోనే సోవియట్ యూనియన్ చైనాకు పెద్దగానే సహాయపడుతూ వుంది. శత్రుపక్షంలో యిప్పటికే మనోనిబ్బరం సడలుతూవుంది. ఈదశ మధ్యలోనే శత్రుదాడి పదునుతగ్గింది. ప్రారంభ దశ కంటే యిపుడు ఆదాడి తీవ్రత యింకా తగ్గిపోతుంది. శత్రు ఆర్థిక రంగంలో కొరత పెరుగుతూ వుంది. శత్రు ప్రజలలో సైనికుల్లో యుద్ధ అలసట అప్పుడే ప్రవేశించింది. యుద్ధాన్ని నడుపుతున్న నాయకత్వంలో నిరుత్సాహం అప్పుడే ప్రారంభం అయింది. యుద్ధ భవిష్యత్తును గురించి, వారిలో అపుడే నిరుత్సాహపూరిత అంచనాలు వేసుకోవడం ప్రారంభమయింది.

**రెండవ దశ :** ఇరుపక్షాలు సమఉజ్జీల స్థాయిలో వుంటాయి.

వ్యూహాత్మకంగా ఎటూ మొగ్గలేని పరిస్థితి. మొదటి దశ యొక్క చివరికాలంలో సైనికుల కొరత వల్ల, మన ప్రతిఘటన వల్ల, అతని వ్యూహాత్మక దాడిని కొన్ని హద్దులు నిర్ణయించుకొని, యిక తన ఆక్రమిత భూభాగాన్ని కాపాడుకొనుటకు పూనుకుంటాడు. తన స్వంతం చేసుకొనుటకు ప్రయత్నిస్తాడు. కీలుబొమ్మ ప్రభుత్వాలు స్థాపించుటకు ప్రయత్నిస్తాడు, చైనా ప్రజలను వీలైనమేరకు దోచుకొనుటకు ప్రయత్నిస్తాడు. కాని ఈదశలో తీవ్రమయిన గెరిల్లా ప్రతిఘటనను ఎదుర్కొక తప్పదు. శత్రు ఆక్రమిత భూభాగానికంతటికి తగినంత రక్షణలేని పరిస్థితిని బట్టి, మొదటి దశలోనే గెరిల్లా యుద్ధం విస్తృతమైన ప్రాంతంలో కొనసాగుతుంది. ఈదశలో మన పోరాట రూపం ప్రధానంగా గెరిల్లా పోరాటం. మొబైల్ యుద్ధ విధానం సహాయకారిగా మాత్రమే వుంటుంది. అప్పటికి చైనాకు పెద్ద రెగ్యులర్ సైన్యం వుంటుంది. పెద్ద పట్టణాలలోను, ఆక్రమిత భూభాగంలోని రవాణా మార్గాలను శత్రువు వ్యూహాత్మకంగా రక్షించుకొనే కార్యక్రమంలో వుంటాడు. చైనా రెగ్యులర్ సైన్యానికి తగినంత అధునాతన ఆయుధాలు లభ్యమైవుండవు. అందువల్ల, ఈరెగ్యులర్ సైన్యం వెంటనే ఎదురుదాడిని ప్రారంభించగల్గిన స్థితిలో వుండదు. ఆత్మరక్షణ చేసుకుంటూ శత్రుదాడిని నేరుగా ఎదుర్కోవడానికి కొద్దిపాటి సైన్యం మాత్రం వుంచి, మన సైన్యంలో పెద్ద భాగాన్ని శత్రు ఆక్రమిత భూభాగంలోనికి పంపవలసి వుంటుంది. విస్తృతమైన ప్రాంతంలో ఈసైన్యం, ఆక్రమిత భూభాగం నుండి శత్రు సైన్యాలపై పోరాటం సల్పవలసి వుంటుంది. ప్రత్యక్షంగా శత్రు స్వాధీనంలో లేని ప్రాంతాలపై ఆధారపడి, స్థానిక సాయుధ ప్రజాదళాలతో సమన్వయం కుదుర్చుకొని, ఈసైన్యాలు శత్రువుపై తీవ్రమైన విస్తృతమైన గెరిల్లా యుద్ధం కొనసాగించవలసి వుంటుంది. తద్వారా శత్రువును నిరంతరం చికాకుపరుస్తూ, మొబైల్ యుద్ధం ద్వారా శత్రు నిర్మూలనకు పూనుకోవలసి వుంది. షాన్సి రాష్ట్రంలో ప్రస్తుతం ఈవిధానమే అమలుపరచబడుతూవుంది. రెండవ దశలో పోరాటం చాల తీవ్రంగా వుంటుంది. దేశం చాలా నష్టాలకు గురికాక తప్పదు. అయినప్పటికి గెరిల్లా పోరాటం విజయవంతంగా పురోగమించుతుంది. దానిని సక్రమంగా నడపగలిగామంటే, శత్రు ఆక్రమిత భూభాగంలో మూడింట ఒక భాగం మాత్రమే శత్రువు చేతిలో వుండి, రెండు భాగాలు మన స్వాధీనంలోనికి తెచ్చుకోగల్గుతాం. అలాంటి పరిణామం శత్రువుకు గొప్ప ఓటమి, చైనాకు గొప్ప విజయం. అప్పటికి శత్రు ఆక్రమిత భూభాగం మూడు రకాలుగా వుంటుంది. మొదటిది శత్రు స్థావరాలు, రెండవది గెరిల్లా పోరాటానికి పునాదిగా ఉండి మన స్వాధీనంలో ఉండే విప్లవ స్థావరాలు, మూడవది యిరుపక్షాల మధ్య యుద్ధం సాగే గెరిల్లా ప్రాంతాలు. ఇరుపక్షాల బలాబలాల మధ్య సంభవించే మార్పులపైన, అంతర్జాతీయ పరిస్థితుల్లో వచ్చే మార్పుబట్టి, ఈరెండవ దశయొక్క కాలపరిమితి నిర్ణయించబడుతుంది. సర్వసాధరణంగా, ఈదశ, సాపేక్షికంగా ఎక్కువ కాలమే సాగుతుంది. తీవ్రమైన కష్టాలు ఎదుర్కొవడానికి మనం సిద్ధంగా వుండాలి. చైనాకు ఈదశ చాలా కష్టమయిన దశ. ఆర్థిక ఇబ్బందులు, విద్రోహుల విచ్ఛిన్నకర సమస్యలు – రెండు పెద్ద సమస్యలుగా తయారవుతాయి. చైనా ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేయడానికి శత్రువు తన శక్తికొద్ది ప్రయత్నించుతాడు. ఆక్రమిత భూభాగంలోని విద్రోహకర సంస్థలన్నీ కలిసి కీలుబొమ్మ ప్రభుత్వంగా రూపొందుతాయి. పెద్ద పట్టణాలన్నీ శత్రుస్వాధీనం కావటం వల్ల, యుద్ధ యిక్కట్లులు తీవ్రం కావటం వల్ల, మనలోని వూగిసలాడేవారంతా రాజీకొరకు ఆదుర్దపడుతారు. నిరుత్సాహం తీవ్రరూపం తీసుకోవచ్చు. అప్పుడు మన కర్తవ్యమేమిటి? దేశ ప్రజలందరిని సంపూర్ణంగా ఐక్యపరచాలి. నిరుత్సాహాన్ని, రాజీధోరణులనన్నిటిని పారద్రోలాలి, తీవ్రమయిన పోరాటానికి ప్రజలను సంసిద్ధుల్ని చేయాలి. కష్టాల నెదుర్కొవడానికి యుద్ధ పాలసీలు అమలుపరచాలి. రెండవ దశలో ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని దృఢంగా కొనసాగించడానికి దేశ ప్రజలందరిని సమీకరించాలి చీలికలను ప్రతిఘటించాలి. పోరాట నైపుణ్యాన్ని క్రమబద్ధంగా పెంచాలి. సాయుధ సైన్యాలను సంస్కరించాలి. ఎదురుదాడికి దశ ప్రజలందరిని సమీకరించి, అందుకు ఏర్పాట్లు కొనసాగించాలి. అప్పటికీ అంతర్జాతీయ రంగంలో జరిగిన ఘటనలకు తలవొగ్గలనే ఛేంబర్‌లీన్ ధోరణులు యింకా అక్కడక్కడా మిగిలి వుండవచ్చు కాని మొత్తం అంతర్జాతీయ పరిస్థితి యింకా జపానుకు వ్యతిరేకంగా తయారవుతుంది. ప్రధాన అంతర్జాతీయ శక్తులు చైనాకు ఎక్కువ సహాయం అందజేయుటకు ముందుకు వస్తాయి. ఆగ్నేయ ఆసియాకు, సైబీరియాకు జపాను ప్రమాదం పెరుగుతుంది. మరొక యుద్ధమే సంభవించవచ్చు. జపానుకు సంబంధించినంతవరకు, దాని అనేక డివిజనుల సైన్యాలు చైనాలో కూరుకుపోతాయి. విస్తృతమైన గెరిల్లాయుద్ధం, జపాను వ్యతిరేక ప్రజాఉద్యమం, ఈగొప్ప జపాను సైనిక బలాన్ని క్రుంగదీస్తాయి. జపాను సైనికులలో యింటికి వెళ్ళాలనే ధోరణులు, యుద్ధ అలసట, యుద్ధ వ్యతిరేక భావాలు పెరుగుతాయి. దీనితో జపాను సైన్యం మనోనిబ్బరం దెబ్బతింటుంది. చైనా దోపిడి వల్ల గెరిల్లా యుద్ధం దెబ్బల వల్ల, జపాను సత్వర ఫలితాలను కాని, తగినంత ఫలితాలను కాని పొందలేదు. ఈ రెండవ దశ మొత్తం యుద్ధానికి మార్పు దశగా వుంటుంది. ఈదశ మనలను తీవ్రమయిన పరీక్షలకు గురిచేసే దశ. దానితో పాటు కీలకదశ కూడాను, చైనా స్వతంత్ర దేశంగా పరీక్షలకు గురిచేసే దశ. దానితో పాటు కీలక దశ కూడాను. చైనాను స్వతంత్ర దేశంగా అవతరిస్తుందా, లేక వలసదేశంగా మారుతుందా అనే సమస్య, మొదటి దశలో పెద్ద పట్టణాలను ఎన్ని పోగొట్టుకున్నాం లేక ఎన్ని నిలబెట్టుకున్నాం అనే సమస్యపై ఆధారపడదు. రెండవ దశలో మొత్తం దేశం చేసే కృషి మీద ఆధారపడుతుంది. రెండవ దశలో ప్రతిఘటనా యుద్ధాన్ని కొనసాగించగల్గుతే, దీర్ఘకాల యుద్ధాన్ని కొనసాగించుతే, చైనా బలహీనమయిన స్థితి నుండి బలమైన స్థితికి పురోగమించుతుంది. మూడు అంశాలున్న చైనా ప్రతిఘటనా యుద్ధ నాటకంలో రెండవ అంశాన్ని పూర్తిచేసిన వారమవుతాం. మొత్తం దేశ ప్రజలందరి కృషి ద్వారా, చివరి ఘట్టాన్ని కూడ విజయవంతంగా ముగింపు చేయగల్గుతాం.

**మూడవ దశ :** పోగొట్టుకున్న భూభాగాన్ని తిరిగి స్వాధీనపరుచుకోవడానికి మనం జరిపే ఎదురుదాడి దశ రెండవ దశలోను మూడవ దశలో కూడా ప్రధానంగా చైనా సమకూర్చుకోగలిగిన బలసంపదపైననే పోగొట్టుకున్న భూభాగాన్ని తిరిగి స్వాధీన పరుచుకోవడం ఆధారపడి వుంటుంది. కాని అందుకు చైనా బలమొక్కటే చాలదు. అంతర్జాతీయ సహకారం పైన, జపానులో వచ్చే మార్పుల పైనకూడా మనం ఆధారపడవలసి వుంటుంది. లేకపోతే గెలుపు అసాధ్యమవుతుంది. అందువల్ల అంతర్జాతీయ ప్రచారం, దౌత్యవ్యవహారాల్లోను చైనా పాల్గొనవలసి వుంటుంది. మూడవ దశలో మన యుద్ధం వ్యూహాత్మక ఆత్మరక్షణ స్థితిలో వుండదు. వ్యూహాత్మక ఎదురుదాడి స్థితికి వెళ్ళుతాం. వ్యూహాత్మకంగా అంతర్భాగ భూభాగంలో నుండి యుద్ధం చేసే స్థితి నుండి వ్యూహాత్మక బాహ్య భూభాగం నుండి యుద్ధం చేసే స్థితికి వెళ్ళుతాం. యాలూనది చేరుకున్నప్పుడే, మన యుద్ధం ముగిసినట్లు. మూడవదశ దీర్ఘకాల యుద్ధంలో కట్టకడపటిదశ. చివరిదాకా యుద్ధం చేయడం అంటే, ఈ మూడవదశ చివరిదాకా పోరాడడమన్నమాట. అప్పటికి మన ప్రధాన పోరాట రూపం మొబైల్ పోరాటరూపమే. అయితే ఒకేచోట స్థిరంగా నిల్చిసాగించే యుద్ధ విధానం యొక్క ప్రాముఖ్యత కూడా ఈదశలో పెరుగుతుంది. మొదటి దశలో, అప్పటికున్న పరిస్థితులను బట్టి, ఒకే చోట స్థిరంగా నిల్చి సాగించే ఆత్మరక్షణకు అధిక ప్రముఖ్యత వుండదు, కాని మూడవదశలో పరిస్థితుల్లో వచ్చిన మార్పును బట్టి, అవసరాన్ని బట్టి, ఈ యుద్ధ విధానం యొక్క ప్రాముఖ్యత పెరుగుతుంది. మూడవదశలో గెరిల్లా యుద్ధం మొబైల్ యుద్ధ విధానానికి, ఒకేచోట స్థిరంగా నిల్చి సాగించే యుద్ధ విధానానికి సహాయకారిగా వుంటుంది. కాని రెండవ దశలోలాగే ప్రధాన పోరాట రూపంగా వుండదు.

ఇది దీర్ఘకాల యుద్ధం : అతి క్రూరమైంది. మొత్తం జపాను ఎప్పుడూ స్వాధీనపరుచుకోలేదు గాని, కొంతకాలం వరకు కొంత భూభాగాన్ని ఆక్రమించుకోగల్గుతుంది. జపానును దేశంలో నుండి చైనా సత్వరం బయటకు తరిమివేయలేదు. కాని అత్యధిక భూభాగాన్ని చైనా చేతిలోనే నిల్పుకోగల్గుతుంది. అంతిమాన శత్రువుకు ఓటమి తప్పదు: మన గెలుపు తథ్యం. కాని ప్రయాణం చేయవలసిన బాట కష్టపరంపరతో కూడింది.

ఈ దీర్ఘకాల అతిక్రూరమయిన యుద్ధంలో పాల్గొంటున్న రాజకీయ పార్టీలుగూడ రాటుదేలుతాయి. ఐక్యసంఘటన పట్టుదలతో కొనసాగాలి ఐక్య సంఘటనను పట్టుదలతో కొనసాగించుట ద్వారానే, యుద్ధాన్ని పట్టుదలతో కొనసాగించగలుగుతాం. ఐక్యసంఘటనను, యుద్ధాన్ని పట్టుదలతో కొనసాగించుట ద్వారానే అంతిమ విజయం సాధించగల్గుతాం. తద్వారానే అన్ని కష్టాలు అధిగమించగల్గుతాం. కష్టపరంపరలతో కూడిన బాటవెంట ప్రయాణం సాగించిన తర్వాతనే విజయపథం చేరుకోగల్గుతాం. యుద్ధం యొక్క సహజమయిన లక్షణం యిది.

మూడు దశల్లోనూ, యిరుపక్షాల బలాబలాలలో ఈకింది విధంగా మార్పు వస్తుంది. మొదటి దశలో శత్రువు బలంగాను, మనం బలహీనంగాను వుంటాము. మన బలహీనతకు సంబంధించి, ప్రతిఘటనా యుద్ధం ప్రారంభమయినప్పటి నుండి మొదటి దశ చివరి వరకూ రెండు రకాల మార్పులకు మనం సిద్ధంగా వుండాలి. మొదటిది: భౌతికంగా ప్రారంభంలో మన బలహీనత యింకా పెరుగుతుంది; భూభాగం, జనాభా, ఆర్థిక బలం, మిలటరీ బలం, సాంస్కృతిక సంస్థలు – మొదలయినవన్ని కొంతమేరకు యుద్ధం ద్వారా నష్టపోతాము. మొదటి దశ చివర చేరుకొనేటప్పటికి ఈ నష్టాలు తీవ్రరూపంలోనే వుంటాయి. ముఖ్యంగా ఆర్థిక రంగంలో నష్టాలు యింకా తీవ్రరూపంలో వుంటాయి. ఈనష్టాలను ఆధారం చేసుకొని మనలోని లొంగుబాటుదారులు లొంగుబాటు సిద్ధాంతాన్ని, రాజీ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకవస్తారు. దీనితో పాటు మనకు అనుకూలమయిన మార్పును కూడా దృష్టిలో వుంచుకోవాలి. యుద్ధంలో అనుభవం, సాయుధ సైన్యాల నైపుణ్యం పెరుగుదల, రాజకీయాభివృద్ధి, ప్రజా సమీకరణ, నూతన దృష్టితో సాంస్కృతిక అభివృద్ధి, గెరిల్లా పోరాటం ముందుకు వచ్చుట, అంతర్జాతీయ సహకారం పెరుగుదల మొదలయిన అంశాలన్నిటిలోనూ మనకనుకూలమయిన మార్పులు వస్తాయి. మొదటి దశలో పాత పరిమాణం పాత పరిణామం తక్కువ స్థాయిలో వుంటాయి. ప్రధానంగా పరిమాణ రూపంలో ఈ కొరత వుంటుంది. అదే సమయంలో నూతన పరిమాణం అభివృద్ధి చెందుతూ వుంటాయి. ప్రధానంగా పరిణామాత్మకంగా యివి అభివృద్ధి చెందుతూ వుంటాయి. ఈ రెండవ మార్పు ప్రాతిపదిక పైననే మనం దీర్ఘకాల యుద్ధాన్ని కొనసాగించ గలుగుతాం. అంతిమ విజయం సాధించగలుగుతాం.

మొదటి దశలో శత్రుపక్షంలో కూడా రెండు రకాల మార్పులు సంభవిస్తూ వుంటాయి. మొదటి మార్పు నష్టకరమైంది. లక్షలాది సైనికుల నష్టం. ఆయుధ సామగ్రి, మందుగుండు సామగ్రి నష్టం. సైనికుల మనోనిబ్బరం దెబ్బతినుట, దేశంలో ప్రజల అసంతృప్తి పెరుగుదల, వ్యాపారం తగ్గిపోవడం, కోటానుకోట్లు డబ్బు ఖర్చు, ప్రపంచ ప్రజల నిరసన మొదలైనవన్నీ శత్రువుకు నష్టకరంగా పెరుగుతాయి. శత్రువుకు కలిగే నష్టాల ప్రాతిపదిక కూడా మన దీర్ఘకాల యుద్ధం సాధించుటకు, అంతిమ విజయం సాధించడానికి తోడ్పడుతుంది. అదే సమయంలో శత్రువుకు అనుకూలమైన మార్పును కూడా దృష్టిలో వుంచుకోవాలి. అతని భూభాగం, జనాభా, వనరులు పెరుగుతాయి అందువల్లే ఈయుద్ధంలో సత్వర విజయానికి తావులేదు. దీర్ఘకాల యుద్ధంగా యిది తయారవుతుంది. శత్రువుకు అనుకూలమైన ఈ అంశాన్ని ఆధారం చేసుకొని, లొంగుబాటుదారులు ఓటమి సిద్ధాంతాన్ని, రాజీ సిద్ధాంతాన్ని, ముందుకు తీసుకువస్తారు. కాని శత్రుపక్షానికి అనుకూలమైన ఈఅంశం యొక్క పాక్షిక స్వభావాన్ని, తాత్కాలిక స్వభావాన్ని కూడా మనం దృష్టిలో వుంచుకోవాలి. జపాను సామ్రాజ్యవాద దేశం. దాని వినాశం అతిత్వరగా సమీపించుతూ వుంది. చైనా భూభాగాన్ని జపాను ఆక్రమించుకోవడం చాలా తాత్కాలికమైంది. తీవ్రమైన గెరిల్లా పోరాటం పెరుగుదల జపాను ఆక్రమిత భూభాగాన్ని

చిన్న చిన్న ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేస్తుంది. అంతేకాదు, చైనా భూభాగాన్ని ఆక్రమించుకోవడం ద్వారా, జపానుకు ఇతర దేశాలకు మధ్య వైరుధ్యాన్ని పెంచుతుంది. సర్వసాధారణంగా ఆక్రమిత భూభాగంలో తక్షణ లాభాలకు అవకాశం లేకుండా పెద్ద స్థాయిలో పెట్టుబడి కుమ్మరించవలసి వుంటుంది. ఈవిధంగా చాలాకాలం కొనసాగవలసి వుంటుంది. మూడు ఈశాన్య రాష్ట్రాల అనుభవం దీనినే రుజువు చేసింది. వీటన్నిటినిబట్టి, ఓటమి సిద్ధాంతానికి రాజీకి తావులేదని రుజువవుతుంది. దీర్ఘకాల యుద్ధం ద్వారా, అంతిమ విజయం సాధ్యమనే సిద్ధాంతం సరైందని మరొకసారి రుజువవుతూవుంది.

రెండవ దశలో పైన చెప్పిన మార్పులే యింకా అభివృద్ధి చెందుతాయి. ఈ మార్పులను సమగ్రంగా ఈనాడే చెప్పటం కష్టం. అయినా ఒకటి మాత్రం నిజం, జపాను పరిస్థితి క్రమంగా మెరుగవుతూ ఉంటుంది. ఉదాహరణకు చైనా గెరిల్లా యుద్ధం ద్వారా జపాను ఆర్థిక మిలటరీ వనరులు తీవ్రంగా తరిగిపోతూ వుంటాయి. జపానులో ప్రజా అసంతృప్తి పెరుగుతూ వుంటుంది. చైనా పక్షంలో రాజకీయ, మిలటరీ, సాంస్కృతిక రంగాలలో పురోభివృద్ధి కొనసాగుతుంది. చిన్న పరిశ్రమల ప్రాతిపదికపైన నూతన ఆర్థికాభివృద్ధి కొనసాగుతుంది. చైనా అంతర్భాగంలో వ్యవసాయం విస్తృతంగా అభివృద్ధి చెందుతుంది. అంతర్జాతీయ సహకరం క్రమంగా పెరుగుతుంది. ప్రస్తుత పరిస్థితికంటే పూర్తిగా భిన్నమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ రెండవదశ దీర్ఘంగానే వుంటుంది. కాని జపాను క్రమంగా క్షీణిస్తూ, చైనా క్రమంగా అభివృద్ధి చెందుతుంది. ఇరుపక్షాల బలాబలాలలో తీవ్రమైన మార్పు సంభవిస్తుంది. జపాను తన ఆధిక్యతను కోల్పోతుంది. చైనా తన బలహీనత నుండి బయటకు వస్తుంది. మొదట రెండు దేశాలు సమానస్థాయికి వస్తాయి. ఆ తర్వాత చైనాపై స్థాయికి, జపాను కింద స్థాయికి మార్పు చెందుతాయి? దీనితో వ్యూహాత్మక ఎదురుదాడికి అవసరమైన ఏర్పాటులను చైనా పూర్తి చేసుకుంటుంది. శత్రువును దేశం నుండి తరిమి వేసేవరకు, వ్యూహాత్మక ఎదురుదాడి దశకు చేరుకుంటుంది. బలహీనమైన స్థితి నుండి బలాధిక్యత స్థితికి చైనా చేరుకోవాలంటే ఎదురుదాడికి అవసరమైన ఏర్పాటులు పూర్తి చేసుకోవాలంటే, మూడు అంశాలు గమనించవలసి వుంటుంది. చైనా స్వంత బలం పెరగాలి. జపాను కష్టాలు పెరగాలి. చైనాకు అంతర్జాతీయ సహకారం పెరగాలి. ఈఅంశాలన్నీ కలిసి వచ్చినప్పుడే చైనా బలాధిక్యత స్థితికి చేరుకోగల్గుతుంది. ఎదురుదాడికి అవసరమైన ఏర్పాటు పూర్తి చేసుకోగల్గుతుంది.

చైనా ఆర్థిక, రాజకీయాభివృద్ధి అసమానంగా వుంది. అందువల్ల మూడవ దశలో వ్యూహాత్మక ఎదురుదాడి, ప్రారంభంలో దేశమంతటా ఒకే సమాన స్థాయిలో వుండదు. ప్రారంభదశలో ఎదురుదాడి ప్రాంతీయ స్వభావం కల్గివుంటుంది. ఒకచోట తల ఎత్తుతూవుంటే, మరియొకచోట తగ్గిపోతూ వుంటుంది. ఈదశలో చైనా ఐక్యసంఘటనను బద్దలు చేయడానికి శత్రువు తన విచ్ఛిన్నకర ప్రయత్నాలు సాగిస్తూనే వుంటాడు. అందువల్ల ఈదశలో చైనా అంతర్గత ఐక్యతను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యత పెరుగుతుంది. అంతర్గత చీలికల వల్ల మధ్యలోనే వ్యూహాత్మక ఎదురుదాడి ఆగిపోకుండా మనం జాగ్రత్త పడవలసి వుంటుంది. ఈదశలో అంతర్జాతీయ పరిస్థితి చైనాకు యింకా ఎక్కువ అనుకూలంగా మారుతుంది. ఈపరిస్థితిని చైనా వుపయోగించుకోవాలి. తద్వారా సంపూర్ణ విముక్తిని సాధించుకోవాలి. స్వతంత్ర ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని స్థాపించుకోవాలి. ఆవిధంగా ప్రపంచ ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమాన్ని బలపర్చగలుగుతుంది.

చైనా బలహీనమైన స్థితినుండి, శత్రువుతో సమాన స్థాయికి చేరుకొని క్రమంగా శత్రువుపై బలాధిక్యత స్థితి నుండి చైనాతో సమాన స్థాయికి తగ్గి, క్రమంగా బలహీన స్థితికి నెట్టబడుతుంది. చైనా ఆత్మరక్షణ స్థితి నుండి, సమాన స్థాయికి వచ్చి ఎదురుదాడి ప్రారంభిస్తుంది. జపాను దాడి పరిస్థితి నుండి ఆక్రమిత భూభాగాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితికి నెట్టబడి తిరోగమించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. చైనా – జపాను యుద్ధం ఈమార్గంలో పయనించక తప్పదు.

అందువల్ల ఈకింది ప్రశ్నలు, సమాధానాలు వుదయించుతాయి. చైనా లొంగిపోతుందా? లేదు. చైనా ఎప్పటికీ లొంగిపోదు, అంతిమ విజయం చైనాకే లభిస్తుంది. చైనా సత్వర విజయం సాధిస్తుందా? లేదు. చైనా సత్వర విజయం సాధించలేదు. ఈయుద్ధం దీర్ఘకాల యుద్ధం, ఈఅభిప్రాయాలు సరైనవేనా? నా అభిప్రాయంలో యివి సరైనవే.

దీన్ని చూసి లొంగుబాటు సిద్ధాంతవాదులు మరొక వాదనతో ముందుకు వస్తారు. "బలహీనమైన స్థితి నుండి జపానుతో సమాన స్థాయికి చేరుకోవాలంటే, జపానుతో సమానమైన ఆర్థిక మిలటరీ బలం చైనాకుండాలి. సమాన స్థితి నుండి జపానుకంటే బలమైన స్థితికి చేరుకోవాలంటే, జపానుకంటే ఎక్కువ ఆర్థిక మిలటరీ బలం చైనాకుండాలి. అయితే యిది అసాధ్యం. అందువల్ల పై అభిప్రాయాలు తప్పు" అని వాదిస్తారు.

"ఆయుధాలు ప్రతి విషయాన్ని నిర్ణయించుతాయి" అనే సిద్ధాంతం యిది. ఇది యాంత్రికమైన, స్వీయాత్మక, ఏకపక్ష ధోరణి, ఈధోరణికి మనం వ్యతిరేకం. మనం ఆయుధాలను మాత్రమే చూడడం లేదు. ప్రజలను కూడా దృష్టిలో ఉంచుకుంటాం. యుద్ధంలో ఆయుధాలు ముఖ్యమైన పాత్ర వహిస్తాయి. కాని నిర్ణయాత్మకమైన పాత్ర వహించలేవు. ప్రజలే నిర్ణయాత్మక పాత్ర వహిస్తారు తప్ప, ఆయుధాలు కాదు. ఇరుపక్షాల మధ్య ఆర్థిక, మిలటరీ రంగాలలో మాత్రమే పోటీ జరుగదు. ప్రజాశక్తి, ప్రజల చైతన్యస్థాయిల మధ్య కూడాపోటీ జరుగుతుంది. ప్రజలే మిలటరీ, ఆర్థిక శక్తిని యుద్ధరంగంలో వుపయోగిస్తారు. అత్యధిక చైనా ప్రజలు జపాను తదితర దేశాల ప్రజలు మన ప్రతిఘటనా యుద్ధాన్ని బలపరుస్తారు. నిర్బంధ పరిస్థితుల్లో కొద్దిమంది ప్రజలు మాత్రమే జపాను తరపున మిలటరీ ఆర్థిక శక్తిని ప్రయోగిస్తున్నారు. అయినపుడు జపాను బలాధిక్యత స్థితిలో ఎలా వుండగలుగుతుందని? అందువల్ల చైనా తక్కువ ఆర్థిక మిలటరీ బలము

కలిగివున్నప్పటికి, బలమైన స్థితిలోకి రాక తప్పుతుందా? ప్రతిఘటనా యుద్ధాన్ని ఐక్యసంఘటనను చైనా పట్టుదలతో కొనసాగించడం ద్వారా, తన ఆర్థిక మిలటరీ బలాన్ని పెంచుకోగల్గుతుంది. దీర్ఘకాల యుద్ధం ద్వారా దేశీయ విదేశీయ వైరుధ్యాల ఫలితంగా జపాను ఆర్థిక మిలటరీ బలం తప్పకుండా క్షీణిస్తుంది. ఈ పరిస్థితుల్లో చైనా బలాధిక్యత స్థితికి రాగలుగుతుందనడంలో సందేహం వుందా? ఇంతేగాదు, ప్రస్తుతం ఇతర దేశాల ఆర్థిక మిలటరీ బలం బహిరంగంగా చైనావైపు వుందని చెప్పలేని మాట వాస్తవమే, కాని భవిష్యత్తులో యిలా జరగదని చెప్పగలమా? జపానుకు చైనా ఒకటే శత్రువు కాదు. భవిష్యత్తులో ఒకటి లేక ఎక్కువ ఇతర దేశాలు జపానుకు వ్యతిరేకంగా తమ మిలటరీ, ఆర్థిక బలాన్ని ఆత్మరక్షణ కొరకుగాని, లేక దాడి కొరకుగాని వుపయోగించవచ్చు. బహిరంగంగా చైనాకు సహాయపడవచ్చు. అపుడు జపానుపై మన బలాధిక్యత యింకా పెరగదా? జపాను చిన్నదేశం, అది అభివృద్ధి నిరోధకమయిన అతిక్రూరమైన యుద్ధాన్ని కొనసాగించుతూవుంది. అంతర్జాతీయంగా దాని ఏకాకితనం రోజు రోజుకూ పెరుగుతూ వుంది. చైనా పెద్దదేశం అది అభివృద్ధికరమైన న్యాయమైన యుద్ధాన్ని కొనసాగించుతూవుంది. అందువల్ల చైనాకు అంతర్జాతీయ సహకారం రోజు రోజుకూ పెరుగుతుంది. ఈ అంశాలన్ని ఎక్కువకాలం పని చేసేటప్పటికి శత్రువుకు, మనకు మధ్యగల బలాబలాల పరిస్థితులలో మార్పు రాదని చెప్పగలుగుతామా?

ఇరుపక్షాల బలాబలాల మధ్య పోటీ జరుగుతుందనే వాస్తవాన్ని సత్వర విజయం కావాలనేవారు గుర్తించరు. ఇరుపక్షాల బలాబలాలలో కొంత మేరకు మార్పు వచ్చేవరకు వ్యూహాత్మక నిర్ణయాత్మక యుద్ధాలు కొనసాగించుటకు, యుద్ధకాలాన్ని తగ్గించుటకు ఎలాంటి అవకాశం లేదు. వీరి అభిప్రాయాలు ఆచరణలో పెట్టటమంటే గోడకు తల బద్దలు చేసుకోవడమే. ఆచరణలో పెట్టవలసిన అవసరం లేకుండా కేవలం తమ స్వంత వినోదం కొరకు మాత్రమే వీరు యిలా వాగుతున్నారేమో. వాస్తవ పరిస్థితి యిందుకు ఎలాంటి అవకాశం యివ్వదు. సత్వర విజయం కావాలనేవారు కేవలం వాగాడంబర వాదులని, కష్టం లేకుండానే లాభం కొరకు ఆశిస్తున్నారని స్పష్టమగుతుంది. ఇలాంటి చెత్తవాగుడు గతంలోనూ చూశాం. ఇప్పుడు చూస్తున్నాం. ఇరుపక్షాలు సమాన స్థితికి చేరుకొనేటప్పటికి మనం ఎదురుదాడి ప్రారంభించేటప్పటికి ఈచెత్తవాగుడు మరొకసారి ముందుకు వస్తుంది. అయితే మొదటి దశలో చైనా నష్టాలు చాలా పెద్దగా వుండి రెండవ దశ చాలా ఎక్కువ కాలం కొనసాగితే జాతీయ ఓటమి, రాజీ సిద్ధాంతాలు మరొకసారి ప్రముఖంగా ముందుకు వస్తాయి. అందువల్ల ఓటమి సిద్ధాంతవాదులకు వ్యతిరేకంగానే మన పోరాటం కేంద్రీకరించవలసి వుంటుంది. సత్వర విజయం సాధ్యమనే వారికి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి రెండవ ప్రాముఖ్యత యివ్వవలసి వుంటుంది.

యుద్ధం దీర్ఘకాలం సాగుతుంది. ఎలాంటి సందేహం లేదు. ఎన్ని నెలలు లేక ఎన్ని సంవత్సరాలు కొనసాగుతుంది? ఎవ్వరమూ చెప్పలేం. ఇరుపక్షాల బలాబలాలలో వచ్చే మార్పులపైననే అది ఆధారపడుతుంది. యుద్ధకాల పరిమితిని తగ్గించాలని కోరేవారంతా, శత్రు బలాన్ని తగ్గించడానికి మన బలాన్ని పెంచడానికి తీవ్రంగా కష్టపడి పనిచేయాలి. మరొక మార్గంలేదు. నిర్దిష్టంగా చెప్పాలంటే, యుద్ధరంగంలో ఎక్కువ విజయాలు సాధించాలి. శత్రుబలాన్ని క్షీణింపచేయాలి. గెరిల్లా పోరాటాన్ని తీవ్రపరచాలి. శత్రు ఆక్రమిత భూభాగాన్ని వీలైనమేరకు తగ్గించాలి. ఐక్యసంఘటనను విస్తృతపరచి, జాతీయ శక్తులన్నిటిని సమీకరించాలి. నూతన సైన్యాలు తయారు చేసుకోవాలి. నూతన యుద్ధ పరిశ్రమలు స్థాపించుకోవాలి. రాజకీయ ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి సాధించాలి. కార్మికులు, రైతులు, వ్యాపారస్తులు, మేధావులు - మొత్తం ప్రజలందరిని సమీకరించాలి. శత్రుబలాన్ని క్షీణింపచేస్తూ శత్రు సైనికులను మనవైపు తిప్పుకొనుటకు కృషి చేయాలి. అంతర్జాతీయ సహకారం పొందుటకు తీవ్రంగా ప్రచారం సాగించాలి. జపాను ప్రజల, తదితర అణచబడు ప్రజల సహకారం పొందుటకు కృషి చెయ్యాలి; పై కర్తవ్యాలు నిర్వహించడం ద్వారానే యుద్ధకాల పరిమితిని తగ్గించగలుగుతాం; ఇంతకంటే, అద్భుతమైన దగ్గరి మార్గంలేదు.

---

**క్రమశిక్షణను చైతన్యపూర్వకంగా అమలు చేసే తత్వాన్ని పెంచి పోషించడం ద్వారా వ్యక్తులుగా కమాండర్లు యోధుల్లో విడివిడిగా గల విధేయతను, సాహసాన్ని, క్రమశిక్షణ తత్వాన్ని మనం యావత్తు సైన్యపు సర్వసామాన్య గుణాలుగా మార్చివేయగలుగుతాం. క్రమశిక్షణను చైతన్యవంతంగా పాటించినట్టయితే ఎర్రసైన్యం ఉక్కు ముక్కలా బలంగా ఉంటుంది.**

**కామ్రేడ్ ఛూటే**

# రక్తపోటు (High blood pressure)

స్త్రీలలో మరో ప్రధాన సమస్య రక్తపోటు. ప్రతిరోజు ఉదయాన్నే తలనొప్పి రావడం, అధిక నిస్త్రాణ, తల తిరగడం, చెవులు గింగిర్లెత్తినట్టు వుండటం, ప్రతి చిన్న విషయానికి కూడా చిరాకు పడటం, త్వరగా కోపం రావడం, రాత్రులు సరిగా నిద్రపట్టక పోవడం... ఇవన్నీ కూడా రక్తపోటు లక్షణాలు. దీన్నే ఎక్కువ 'బీ.పి' (High blood pressure) అంటారు.

కొంచెందూరం నడిస్తే అలసిపోవడం, ఊపిరాడకపోవడం, ఎడమభుజం నొప్పి, గుండె దడదడగా వుండటం, అప్పుడప్పుడు నొప్పిగా అనిపించడం... ఇవి కూడా అనుమానించవలసిన రక్తపోటు లక్షణాలే.

రక్తపోటును పరీక్ష చేయించుకుని... ఉందని తెలిస్తే దాన్ని కంట్రోల్‌లో వుంచుకోవడానికి శాశ్వతంగా మాత్రలు వాడాల్సి వుంటుంది.

గుండె ధమనులలోకి రక్తాన్ని పంపే వేగాన్ని సిస్టాలిక్ ప్రెషర్ (Systolic pressure) అనీ, రక్తనాళాల్లో పటుత్వం, బిగువుపోయి మందంగా అయినందున పెరిగిన రక్తవేగాన్ని డయాస్టాలిక్ ప్రెషర్ (Diastolic pressure) అనీ అంటారు. దీని ఆధారంగా బీ.పి నిర్ధారిస్తారు.

## ఆహారంలో కొవ్వు

మనం తీసుకునే ఆహారంలో ఎక్కువగా నూనె, నెయ్యి, వనస్పతి వాడితే రక్తంలో కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్స్ అనే కొవ్వు శాతం ఎక్కువవుతుంది.

ఈ కొవ్వు చిన్న చిన్న ధమనుల లోపలికి అతుక్కుని వాటిని ఇరుకుగా చేసి డయాస్టాలిక్ ప్రెషర్‌ను పెంచుతుంది.

కొవ్వు తక్కువగా వుండే ఆహారం తీసుకునే వారిలోని కొందరిలో రక్తంలోనే కొవ్వు ఎక్కువగా వుండవచ్చు కూడా. ఎందుకంటే... బియ్యం, గోధుమలు, జొన్నలు, మైదావంటి పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకున్నా కూడా... అవి అదనపు ఆహారం అయితే... అవి శక్తినిచ్చే పదార్థాలే అయినా కొవ్వుగా మారిపోయి నిలువ వుంటాయి.

అందువలన... మితాహారం తప్ప మితిమీరి తినినా ఆహారం కొవ్వుగా మారుతుంది. నూనె పదార్థాలు ఎక్కువగా తినేవారిలో ధమనుల పటుత్వం పోయి మందం అయ్యి రక్తపోటుకు గురవుతున్నారు. నూనె పదార్థాలు బాగా తక్కువ తినే వారిలో కూడా శరీరంలో కొవ్వు లేకపోవడం వలన... ధమనులు దెబ్బతిని రక్తపోటుకు గురవుతున్నారు. అంటే... ధమనులు ఆరోగ్యంగా వుండడానికి శరీరంలో కొంత కొవ్వు అవసరం.

కొవ్వు రెండు రకాలుగా వుంటుంది. నెయ్యి, డాల్డా, కొబ్బరినూనె వంటి ఘనపదార్థాలలో కొవ్వు ఘనరూపంలో వుంటుంది. వేరుశనగ, నువ్వుల నూనెలలో కొవ్వు ద్రవ రూపంలో వుంటుంది. ఘనరూపంలోనున్న కొవ్వు ఎక్కువగా హాని చేస్తుంది.

ఆహారంలో ఎక్కువగా ఉప్పు, పచ్చళ్ళు, ఊరగాయలు తినేవాళ్ళలో ఎక్కువగా రక్తపోటు వచ్చే అవకాశాలుంటాయి. మనం తినే ఆహారంలో కాల్షియం తక్కువైనా కూడా రక్తపోటు రావచ్చు. అందువలన కాల్షియం సమృద్ధిగా వున్న పాలు, ఆకుకూరలు, పప్పు ఎక్కువగా తినాలి.

## స్థూలకాయం

కొంతమంది రోజురోజుకూ లావవుతూ బరువు పెరుగుతుంటారు. ఇలా... శరీరంలో లావవుతుందంటే ముఖ్య కారణం – తినాల్సిన దానికన్నా ఎక్కువగా తినడమే!

శరీరం పెరిగిపోతున్నా, పెరగలేని గుండె – భారీ శరీరానికి నలుమూలలా రక్తం అందించటానికి చాలా కష్టపడవలసి వస్తుంది. దీనివలన సిస్టాలిక్ ప్రెషర్ ఎక్కువ అవుతుంది.

ఆహారం అవసరమైన దానికన్నా ఎక్కువ తీసుకున్నా – శరీరానికి తగిన వ్యాయామం లేకపోతే రక్తంలో కొవ్వు పెరిగి ధమనుల గోడలు మందమై డయాస్టాలిక్ ప్రెషర్ పెంచుతాయి.

వంశపారంపర్యంగా తాత, ముత్తాతలకు, తల్లిదండ్రులకు ఎవరికైనా రక్తపోటు వున్నా మనకు వచ్చే అవకాశం వుంది. కాబట్టి... శరీరం లావవ్వకుండా తగిన వ్యాయామం చెయ్యడం, మానసిక వత్తిడి లేకుండా జాగ్రత్తపడాలి.

దీర్ఘకాలంగా మూత్రనాళంలో ఇన్‌ఫెక్షన్ వున్నా కూడా రక్తపోటు వస్తుంది. మూత్రపిండ వ్యాధుల వలన రక్తపోటు మరీ ఎక్కువవుతుంది. మూత్రపిండ సమస్యలేమున్నా ఎంత త్వరగా నయం చేసుకుంటే అంతమంచిది.

## మానసిక ఒత్తిడి 'ఆందోళన'

స్త్రీలలో రక్తపోటు పెరగడానికి ముఖ్య కారణాలు – మానసిక ఒత్తిడి, ఆందోళన. వీటికి వయసుతో సంబంధం లేదు. నిజానికి మానసిక ఒత్తిడి లేకుండా ఎవరూ వుండరు. కానీ స్పందించే తీరులోనే వుంది అసలు అనర్థమంతా.

ఒకే పరిస్థితి ఇద్దరిలో కలిగితే –ఒకరు విపరీతంగా ఆందోళన చెందుతూ మానసిక వత్తిడికి గురవుతారు. మరొకరు అంతగా స్పందించరు... తేలికగా పరిస్థితిని అధిగమిస్తారు. ఇందుకు వారిలోని వ్యక్తిత్వాలు – అవగాహనే ముఖ్య కారణాలు.

వ్యక్తిత్వాలు ముఖ్యంగా రెండు రకాలు... ఒకటి 'ఏ' టైప్ పర్సనాలిటీ, రెండు 'బి' టైప్ పర్సనాలిటీ.

'ఏ' టైప్ పర్సనాలిటీ వాళ్ళు అధికంగా మానసిక ఒత్తిడికి గురవుతారు. చిన్న విషయానికి కూడా పెద్దగా కంగారు పడటం, ఆందోళన చెందటం కనపడుతుంది. వీరు ప్రతీదీ వాళ్ళనుకున్నట్లే జరగాలనుకుంటారు. అలా జరగకపోతే భరించలేరు. వీళ్ళ నడక...

మాటలతీరు అన్నీ స్పీడుగానే వుంటాయి. వీళ్ళెప్పుడు రిలీఫ్, రిలాక్స్ అవ్వాలని ప్రయత్నించరు.

'బి' టైప్ పర్సనాలిటీ వాళ్ళు ఇందుకు పూర్తి భిన్నంగా వుంటారు. వీళ్ళలో మానసిక ఒత్తిడి – ఆందోళన తక్కువగా ఉంటుంది. 'ఏ' టైప్ పర్సనాలిటీ గలవాళ్ళే ఎక్కువగా రక్తపోటుకు గురవుతారు.

ఒక వ్యక్తి... తాను వున్న పరిస్థితులకు, వుండే పరిసరాలకూ అనుకూలంగా మారలేకపోవడం వల్లనే మానసిక ఒత్తిడికి గురవుతున్నాడు. వాళ్ళ వృత్తిలో, వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే సమస్యలు ఇందులో ప్రధాన పాత్రలు వహిస్తాయి.

ఎవరి మటుకు వారు తమ పర్సనాలిటీని తెలుసుకొని సరిదిద్దుకోవాలి. అనవసరపు ఆందోళనను మానుకోవాలి. మానసిక ఒత్తిడిని అధిగమించడానికి రిలాక్సేషన్ టెక్నిక్స్ సాధన చేయాలి. అపుడు – గుండె జబ్బులు, రక్తపోటులకు దూరంగా వుండగలరు.

## రక్తపోటుని గుర్తించడం

హార్ట్ ఎటాక్ రావడానికి – అధిక రక్తపోటు, ధూమపానం, రక్తంలో కొవ్వుశాతం అధికంగా ఉండటం ఎంత కారణమో... మానసిక ఒత్తిడి, ఆందోళన కూడా అంతే కారణం. రక్తపోటు హానికరం కాదు... అయితే సకాలంలో గుర్తించి మందులు వాడాలి.

– కోపం, చిరాకు, కంగారు, ఆందోళన, గాబరా, ఆవేశం వంటి మానసిక పరిస్థితులు 35 శాతం రక్తపోటు రోగుల్లో కనపడతాయి.

– గుండెదడ 32 శాతం రక్తపోటు రోగుల్లో కనపడుతుంది. తలతిరగడం 30 శాతం మందిలో, ఛాతినొప్పి 26 శాతం మందిలో, తలనొప్పి – కణతలు అదరడం 23 శాతం మందిలో, డిప్రెషన్ గురయిన వారిలో 7 శాతం మందిలో కనపడుతుంది.

– 40 సంవత్సరాలలోపు వారిలో రక్తపోటు వుంటే ఆవేశం ఎక్కువగా కనపడుతుంది. ఆకలి, అరుగుదల సరిగ్గా వుండవు. రాత్రులు నిద్రసరిగా పట్టదు. ఎక్కువ చెమట పడుతుంది.

– 40–45 సంవత్సరాలు దాటిన వారిలో రక్తపోటు వున్నప్పుడు – తాము ఇదివరకటిలాగా పని చేయలేకపోతున్నామని శక్తి సన్నగిల్లిపోతుందని మానసికంగా బాధపడుతుంటారు. లైంగిక పటుత్వం తగ్గిపోయిందనే బాధకూడా ఎక్కువగా వుంటుంది.

– రక్తపోటు వున్నవారికి ఆయాసంతో పాటు దగ్గుకూడా వస్తుంది. ఎక్కువగా మూత్రవిసర్జన కూడా జరుగుతుంది.

సాధారణంగా రక్తపోటు వస్తే – పూర్తిగా నయమవడం అంటూ వుండదు. ఆహార విషయంలో జాగ్రత్తగా వుంటూ... రక్తపోటు అదపు చేసే మాత్రలు రోజూ వాడుతూ వుండాలి. శరీర వ్యాయామం కూడా చాలా అవసరం.

చాలామంది... అపుడపుడూ బీ.పి చెక్ చేయించుకుంటూ నార్మల్‌లో వుంటుంది కదా అని మందులు మానేస్తారు. అది ప్రమాదకరం. ఒకసారి రక్తపోటు వచ్చిన తర్వాత రీడింగ్ నార్మల్ చూపిస్తున్నా – దాని ప్రభావం గుండెమీద పని చేస్తూనే వుంటుంది. దీనివలన లోలోన రక్తపోటు పెరిగి అకస్మాత్తుగా పక్షవాతం, హార్ట్ఎటాక్ రావచ్చు.

## తగు జాగ్రత్తలు

వరుసగా మూడు రోజులు ఒకే సమయంలో రికార్డు చేసిన రక్తపోటు 140/90 కంటే ఎక్కువగా వున్నట్లయితే... అది రక్తపోటు వుందనడానికి ఒక సూచన.

రాత్రిపూట బాగా నిద్రపోవడం వలన ఉదయాన రక్తపోటు మామూలుగా వుండి సాయంత్రం పెరగవచ్చు. అందువలన ఉదయం, సాయంత్రం కూడా రక్తపోటును రికార్డు చేయడం అవసరం.

సాయం కాలాలపుడు రక్తపోటు ఎక్కువగా ఉంటుంది... అది రక్తపోటు వస్తున్న దానికి గుర్తు. ఉదయం, సాయంత్రం రెండుపూటలా ఎక్కువగా వుంటే – తప్పక రక్తపోటు వుందని నిర్ధారించాలి. 40 సంవత్సరాల వయసులో వున్నవారికి రక్తపోటు రావడం ప్రమాదకరం. వీరు అశ్రద్ధ చేయకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలి.

బీ.పి వుందని గ్రహించిన వారు తప్పనిసరిగా – రక్తంలో కొవ్వు శాతాన్ని తెలిపే కొన్ని పరీక్షలు చేయించుకోవాలి. అవి... కొలెస్ట్రాల్, టోటల్ ట్రైగ్లిజరైడ్స్, లేక కొవ్వు ఎక్కువ సాంద్రత కల్గిన లిపోప్రోటిన్ కొలెస్ట్రాల్ మొదలైనవి.

ఇవే కాకుండా – మధుమేహం, మూత్రపిండాలు సరిగ్గా ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి బ్లడ్‌యూరియా, మూత్రపిండాలు సరిగా పనిచేస్తున్నాయో తెలుసుకోవడానికి మూత్ర పరీక్ష, ఇ.సి.జి., కళ్ళు కూడా టెస్ట్ చేయించాలి. ఇవన్నీ పరీక్షించిన తర్వాతే రక్తపోటుకు చికిత్స ప్రారంభించాలి.

## ఆహార నియమాలు

బీ.పి వుందని తెలిసి వాళ్ళు – ఆహారంలో ముఖ్యంగా నూనెలను తగ్గించాలి. నెయ్యి, చక్కెర, మిఠాయిలు పూర్తిగా మానెయ్యాలి. బియ్యం, గోధుమ వంటి ధాన్యాలను సగానికి తగ్గించాలి. చాలా మందిలో అన్నం కన్నా, గోధుమ రొట్టెలు తింటే మంచిదని , గోధుమ రొట్టెల కన్నా జొన్నరొట్టెలు తింటే ఇంకా దోషం తగ్గుతుందనే అభిప్రాయాలుంటాయి. ఇందులో నిజం లేదు. ఏ ధాన్యాహారం తీసుకున్నా తగ్గించి తినడమే ప్రధానం.

పప్పులు ఎక్కువగా తినవచ్చు. కాయగూరలన్నీ మామూలుగా తినవచ్చు. బంగాళదుంపలు, గడ్డకూరలు తినకూడదు. అరటి, మామిడి, ద్రాక్ష, జీడిపప్పు, బాదం, సారపప్పు, ఎండు ఖర్జూరం, కిస్‌మిస్ వంటివి తినకూడదు. గుడ్లు, మాంసం మానెయ్యాలి. చేపలు తగ్గించి తినవచ్చు.

ఆహారపదార్థాలలో ఉప్పును బాగా తగ్గించాలి. ఊరగాయలు, చెట్నీలు తినకూడదు. మనసును స్థిమితంగా వుంచుకోవడం... ఎక్కువగా విశ్రాంతి అవసరం. పాటలు, సంగీతం వినడం వలన మానసిక ప్రశాంతత కలుగుతుంది. రోజూ వ్యాయామం, ధ్యానం

చెయ్యడం వలన ఎన్నో ప్రయోజనాలుంటాయి.

### దుష్పరిణామాలు

రక్తపోటుకు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే కలిగే దుష్పరిణామాలు చాలా వున్నాయి. ఇది క్రమంగా శరీరంలో అవయవాల్ని దెబ్బతీస్తుంది. రక్తం ఎప్పుడూ వేగంగా ప్రవహించడం వలన ధమనుల గోడలు, వాటిమూలంగా అనుబంధమైన అవయవాలు దెబ్బతింటాయి.

గుండెకు రక్తాన్ని తీసుకుపోయే ధమనులు పాడయితే – గుండెపోటు వస్తుంది. మూత్రపిండాలు కూడా దెబ్బతింటాయి. క్రమంగా మెదడుకు రక్తాన్ని తీసుకుపోయే ధమనులు పాడయి, రక్త సరఫరాకు అడ్డు ఏర్పడితే – పక్షపాతం రావచ్చు.

గుండె క్రమేణా సైజు పెరుగుతుంది. తలనొప్పులు, మూర్ఛ వంటివి రావచ్చు. కంటిలోపలి భాగమైన రెటీనా పాడయే అవకాశం వుంది. ఛాతిలో నొప్పి వుంటుంది.

### రక్తపోటుకు చికిత్స

రక్తపోటు ఎక్కువ స్థాయినుండి క్రమేపి నార్మల్ రావాలంటే – తప్పనిసరిగా మందులు వాడాలి, ఆరోగ్య నియమాలు పాటించాలి.

రక్తపోటు 140/90గానీ, అంతకన్నా ఎక్కువగా వుంటే – ఆరోగ్య సమస్యలు తప్పకుండా ఎదురవుతాయి. నడి వయసు దాటిన వారిలో సిస్టాలిక్ ప్రెషర్ 180/90 వరకూ వుండవచ్చు. ఆ వయసులో వారికి దీనివలన ఇతర సమస్యలు లేక పోవచ్చుగానీ, వయసలో వుండే వారికి మాత్రం సమస్యలు ఎదురవుతాయి.

రక్తపోటుకు చికిత్స డాక్టరు పర్యావేక్షణలో వుండటం అవసరం. ఒక్కసారి మందులు వాడటం మొదలు పెడితే శాశ్వతంగా వాడవలసి వుంటుంది. మందులు వాడేవాళ్ళకు అపుడపుడూ మందులు మార్చాల్సిన అవసరం కూడా వుంటుంది.

మందులు వాడుతున్నప్పుడు ఇతర దుష్ఫలితాలుంటే డాక్టరును సంప్రదించి పరీక్ష చేయించుకుని మార్చిన మందులు వాడాలి .

రక్తపోటుకు వాడే మందుల మీద కొంత అవగాహన కలిగి వుండటం మంచిది. ఇవి శాశ్వతంగా వాడవలసిన మందులు కాబట్టి మందులు వాడుతున్నపుడు ఇతర సమస్యలు ఏమన్నా కలుగుతున్నప్పుడు ఆ లక్షణాలను డాక్టరుకు విపులంగా చెప్పడానికి వీలుంటుంది.

**డయూరెటాక్స్ :** ఈ మందులు వాడడం వలన ఎక్కువగా మూత్రవిజర్జన చేయాల్సి వుంటుంది. మూత్రపిండాల సమస్యలు గానీ, మధుమేహం వున్నవారు గానీ ఈ మందులు వాడకూడదు. ఈ మందులు రోజుకు ఒకటి, రెండు సార్లు తీసుకోవాల్సి వుంటుంది.

**థయోజైడ్, ఫ్యూరసమైడ్, స్పిరనోలాక్టోన్ ట్రామ్‌లీన్ :** ఇవి చాలా వరకూ ఉదయాన్నే గానీ, రాత్రులు గానీ వేసుకోవాల్సి వుంటుంది. వీటి వలన శరీరంలో పొటాషియం స్థాయి తగ్గిపోయే ప్రమాదం వుంది. ఈ మందులను ఎండకాలంలో మోతాదులను మార్పు చేయవలసి రావచ్చు – లేదా పూర్తిగా మానేయాల్సి రావచ్చు. వీటి మూలంగా... శరీరం నుండి నీరు బైటికి పోయి అతిసార వ్యాధి, లేకపోతే – డిహైడ్రేషన్ సమస్య రావచ్చు.

**కాల్సిగార్డ్ నెఫిడిపైన్స్ :** ఈ మందులు రోజుకు 3–4 సార్లు వేసుకోవాల్సి వుంటుంది. వీటిని ఒకేసారి ఆపేయకూడదు. నీళ్ల విరేచనాలు, మడుములు వాచడం, గుండెదడ, తలనొప్పి, ఒళ్ళంతా ఆవిర్లొస్తున్నట్లు వుండడం వంటి సమస్యలు రావచ్చు. వెంటనే డాక్టరును సంప్రదించాలి.

**ప్రొప్రొనలాల్, మెటప్రొలాల్ :** ఈ మందులు వాడుక వలన వాపులు, దుద్దుర్లు, అకస్మాత్తుగా రక్తపోటు పడిపోవటం జరగవచ్చు. ఇది గుండె మీద ప్రభావం కలిగి ఉబ్బసాన్ని ఎక్కువ చేసే ప్రమాదముంది. నీళ్ళ విరేచనాలు, మలబద్ధకం, నాడి పడిపోవటం వంటి లక్షణాలుంటే వెంటనే డాక్టరును సంప్రదించాలి. మధుమేహం, ఉబ్బసం, గుండెజబ్బులున్న వారు ఈ మందులు వాడకూడదు. వీటిని తప్పకుండా డాక్టరు పర్యావేక్షణలోనే వాడాలి.

**ఆల్ఫామిథైల్ డోపా :** ఇవి చాలా ఉపయోగకరమైన మందులు. ఖరీదు ఎక్కువ. అలసట, కండరాలలో శక్తి లేనట్లుండటం, నోరెండిపోవడం వంటి లక్షణాలు కనపడవచ్చు. ఈ మందులను ఒక్కసారి ఆపేయకూడదు.

**రిసైర్పైన్, గ్వానెథిడిన్ :** ఈ మందుల వలన నీళ్ల విరేచనాలు, ముక్కు దిబ్బడ వేయడం, కడుపులో మంట వంటి లక్షణాలు కనిపించవచ్చు. డాక్టరు సలహాపై ఒక్కోసారి ఈ మందులను పూర్తిగా ఆపేయాల్సి వుంటుంది.

**దీర్ఘకాలిక ప్రజాయుద్ధం చెయ్యడానికి జపాన్ వ్యతిరేక గెరిల్లాలు అవలంబించవలసిన మంచి పద్ధతి ఏమంటే, శతృవు ఆర్థిక వ్యవస్థను అడ్డుకోవడం ద్వారా కావలసినన్ని వస్తువులు, నిల్వలూ సంపాదించడం. లేకుంటే మన ప్రభుత్వం నుంచీ, ప్రజల నుంచీ తరచూ సహాయం పొందాలి. అయితే గెరిల్లా ప్రాంతాలలో ఇలా చెయ్యడం కష్టం. అందుకని, కష్టమైన పరిస్థితులలో, బయట నుంచీ సహాయం లేకుండా తట్టుకుని ఉండడానికి సిద్ధమై ఉండాలి.**

**కామ్రేడ్ మావో**

(ఆఖరి పేజీ తరువాయి).......

స్పెషల్ కాన్ఫరెన్స్‌కు పార్టీ బేసిక్ డాక్యుమెంట్లు, రాజకీయ తీర్మానం, రాజకీయ నిర్మాణ సమీక్షలను రూపొందించడంలో, గెరిల్లాజోన్ల ఆచరణను సమీక్షించడంలో తన పాత్ర నిర్వహించాడు. ఈ క్రమంలో పార్టీలో ఎదిగి వస్తున్న కొత్తతరం నాయకత్వ టీంలో ఒకడిగా ఎదిగాడు.

నిశితమైన పరిశీలన, నిర్మొహమాటంగా మాట్లాడడం, సాదాసీదా జీవితం, సాహసం, కామ్రేడ్స్ యెడల అనురాగం, నిస్వార్థ ఆచరణతో కేడర్ల ఆదరాభిమానాల్ని చూరగొన్నాడు.

90వ దశకం మధ్యకాలంలో వివిధ పోస్టు మాడర్నిస్టు ధోరణులు, అస్తిత్వ ఉద్యమాలు తలెత్తి మార్క్సిజానికి కాలం చెల్లిపోయిందనీ, మార్క్సిజంలో ఖాళీలు వున్నాయనీ, మహిళా, కుల సమస్యలను విప్లవోద్యమం పట్టించుకోలేదనే వాదనలు బయలు దేరాయి. ఈ వాదనలను తిప్పికొట్టి మార్క్సిజాన్ని ఎత్తిపడుతూ కామ్రేడ్ శ్యాం రచనలు చేశాడు. ప్రత్యేక తెలంగాణా సమస్యను అధ్యయనం చేసి అవసరమైన ఎత్తుగడలను రూపొందించడానికి కేంద్ర కమిటీ ఏర్పరిచిన టీంకు నేతృత్వం వహించాడు. 1998లో ఉదారవాద మేధావులతో కామ్రేడ్ మహేష్‌తో కల్సి చర్చలు జరిపి వారి అవగాహనలోని లోపాలను ఎత్తి చూపాడు. వుద్యమం నుండి జరుగుతున్న లోపాలను అంగీకరించి సరిదిద్దుకుంటామని హామీనిచ్చి, తప్పులను పార్టీ సభ్యుల దృష్టికి తీసుకెళ్లడానికి ఒక సర్క్యులర్ రూపొందించాడు.

ఉత్తర తెలంగాణా ఉద్యమాన్ని గెరిల్లాజోన్ ఉద్యమంగా ఎదిగించడంలో కామ్రేడ్ శ్యాం పాత్ర కీలకమైనది. కేంద్ర కమిటీ సెక్రటేరియట్ సభ్యుడిగా ఉత్తర తెలంగాణా వుద్యమానికీ, ఆంధ్రప్రదేశ్ ఉద్యమానికీ మార్గదర్శకత్వం అందించాడు. ఆనాడు రాష్ట్రాన్ని చంద్రబాబు ప్రపంచబ్యాంకు సంస్కరణలకు ప్రయోగశాలగా మార్చినప్పుడు దానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను ఉద్యమింప జేయడంలో తన పాత్ర ముఖ్యమైనది.

## దొడ్డి కొమురయ్య ఒడిపిన రక్తాన్ని దోసిళ్లకెత్తుకొని పోరు విత్తనాలుగ జల్లిన కామ్రేడ్ ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి (మహేష్)

వీర తెలంగాణా పోరుకు తొలి నెత్తుటిని చిందించిన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య పుట్టిన వరంగల్ జిల్లా కడవెండి గ్రామంలో 1960 జూలై 17న కామ్రేడ్ మహేష్ (ఎర్రంరెడ్డి సంతోష్ రెడ్డి) ఒక ధనిక రైతు కుటుంబంలో పుట్టాడు. పోరు వారసత్వాన్ని నిలుపుకున్న ఆ గ్రామం మలి తెలంగాణా పోరుకు తిరిగి స్పందించింది. పుల్లారెడ్డి తదితరుల మితవాద రాజకీయాలను వ్యతిరేకించి గ్రామంలో పీపుల్స్‌వార్ రాజకీయాలను వ్యాపింపజేసిన తొలితరంలో కామ్రేడ్ మహేష్ ఒకరు. వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బి.ఎస్సీ చదువుతూ రాడికల్ విద్యార్థి నాయకుడయ్యాడు. అక్కడే పూర్తి కార్యకర్తగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఎస్సీ.(టెక్)లో చేరాడు. జార్జిరెడ్డి అమరత్వం తర్వాత 7, 8 యేళ్ల నుంచి నెలకొన్న స్తబ్దతను బద్దలు కొట్టాడు. రాష్ట్ర రాజధానిని విప్లవ విద్యార్థి ఉద్యమ కేంద్రంగా అభివృద్ధి చేశాడు. 1981లో ఏర్పడిన మొదటి జంట నగరాల కమిటీలో సభ్యుడయ్యాడు. 1984 జనవరిలో ఆనాటి పార్టీ నాయకుడు కె.ఎస్.ను జైలు నుండి విడిపించిన చర్యలో కామ్రేడ్ మహేష్ ఒక ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆ తర్వాత ఆయనను పోలీసులు అరెస్టు చేసి తీవ్ర చిత్రహింసలకు గురిచేశారు. బెయిల్‌పై విడుదలైన వెంటనే విప్లవ కార్యకలాపాలలోకి దిగాడు. 1984 చివరలో ఖమ్మం జిల్లా బాధ్యుడిగా వెళ్లాడు. ఖమ్మం అటవీ ప్రాంతాన్ని సర్వే చేసి అక్కడ ఉద్యమానికి పునాదులు వేశాడు. 1985లో అరెస్టయి అయిదున్నరేళ్లు వంటరిఖైదులో మగ్గాడు. జైలును రాజకీయ పాఠశాలగా మలిచి తను రాజకీయంగా అభివృద్ధి చెంది, మిగతా కామ్రేడ్స్ అభివృద్ధికి కృషి చేసి మరింత పరిపక్వత చెందిన నాయకుడిగా 1990లో విడుదలయ్యాడు. 1991లో ఏర్పడిన మొదటి ఉత్తర తెలంగాణా ఫారెస్ట్ డివిజనల్ కమిటీకి కార్యదర్శిగా, రీజనల్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టాడు. 1992లో రాష్ట్ర కమిటీ సభ్యుడయ్యాడు. దక్షిణ తెలంగాణాలో జరిగిన నాయకత్వ నష్టాల రీత్యా 1993లో దక్షిణ తెలంగాణా రీజనల్ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలను స్వీకరించి ఉద్యమాభివృద్ధికి కృషి చేశాడు. 1995లో జరిగిన 14వ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయ్యాడు. అదే సంవత్సరం జరిగిన అఖిల భారత ప్రత్యేక కాన్ఫరెన్స్‌లో కేంద్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. కేంద్రకమిటీ సభ్యుడిగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు, తమిళనాడు ఉద్యమానికి కూడా మార్గదర్శకత్వం వహించాడు.

1997లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రాష్ట్రాన్ని ప్రపంచబ్యాంకుకు ప్రయోగశాలగా చేశాడు. విజన్ 2020 పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేయడానికి పూనుకున్నాడు. ఈ విధానాలను ప్రజలకు అర్థం చేయించడానికి రాష్ట్ర కమిటీ చేపట్టిన కార్యక్రమాలకు కామ్రేడ్ మహేష్ నాయకత్వం వహించాడు. పార్టీలో పెరుగుతున్న కార్మికవర్గేతర ధోరణులను పారదోలడం కోసం 1999లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన దిద్దుబాటు ఉద్యమానికి నాయకత్వం వహించి పార్టీకి విలువైన అనుభవాన్నిచ్చాడు. ప్రజా సంఘాలను బలోపేతం చేయడానికి అవి ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి తీవ్రమైన కృషి చేశాడు. పౌరహక్కుల ఉద్యమం పరిధి, నిబద్ధత, నిమగ్నతలపై మొత్తం పార్టీకి ఒక స్పష్టతనిచ్చాడు. ఉదారవాద మేధావుల పరిమితుల్ని వివరించి, వారి తప్పుడు అభిప్రాయాలను ఓడించడానికి చేసిన సైద్ధాంతిక కృషిలో తన పాత్ర ప్రధానమైంది. మితవాద అవకాశవాదానికి వ్యతిరేకంగా ఆయన చేసిన రాజకీయ పోరాటం చెప్పుకోదగినది. పార్టీ సిద్ధాంతంపై, ఆచరణపై కువిమర్శలు చేస్తూ బాలగోపాల్ రాసిన 'చీకటి కోణాలు'కు జవాబుగా పార్టీ తరపున 'చీకటి దారి' పుస్తకం రాయడంలో కామ్రేడ్ శ్యాంతో పాటు కామ్రేడ్ మహేష్‌ది ముఖ్యమైన పాత్ర.

## కత్తుల వంతెనపై కాలాన్ని నడిపించిన కామ్రేడ్ శీలం నరేష్ (మురళి)

ఉత్తర తెలంగాణ ఉద్యమం 1995 నుంచి ప్రత్యేక జోనల్ వుద్యమంగా ఏర్పడి ముందుకు సాగింది. 1997లో కామ్రేడ్ మురళి (శీలం నరేష్) ఎన్‌టి ఎస్‌జడ్‌సికి కార్యదర్శి అయ్యాడు. కామ్రేడ్ మురళి (39) కరీంనగర్ జిల్లా జగిత్యాల పట్టణంలో పుట్టాడు. సిరిసిల్లాలో పాలిటెక్నిక్ చదువుతూ ఆర్.ఎస్.యు.లో భాగమయ్యాడు.

1982లో వృత్తి విప్లవకారుడయ్యాడు. 1984లో నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యుడయ్యాడు. 1985 నుండి మొదలైన నిర్బంధ కేంపెయిన్‌లో పోలీసు, పారా మిలటరీ మోహరింపులు, ఎన్‌కౌంటర్లు, దాడుల నడుమ చాకచక్యంగా తాను ప్రతిఘటిస్తూ తోటి కామ్రేడ్స్‌ను ప్రతిఘటింప జేస్తూ అనుభవజ్ఞుడైన సేనానిగా ఎదిగాడు. నిత్య నిర్బంధంలోనే ప్రజలను పార్టీ వెనుక సమీకృతులను చేసి అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. 1987లో జిల్లా కార్యదర్శిగానూ, రీజనల్ కమిటీ సభ్యుడిగానూ ఎంపికయ్యాడు. తన ప్రత్యక్ష మార్గదర్శకత్వంలో నిజామాబాద్, కరీంనగర్ జిల్లా ఉద్యమాలు మరింతగా అభివృద్ధి చెందాయి. 1989లో ఉత్తర తెలంగాణా రీజనల్ కమిటీ కార్యదర్శి అయ్యాడు. ఈకాలంలో శత్రు దాడులను తిప్పికొట్టడానికి కామ్రేడ్ మురళి చూపిన చొరవ ప్రత్యేకంగా చెప్పుకోదగినది. ఈ కాలంలోనే ఉత్తర తెలంగాణ, దండకారణ్య ఉద్యమాలు గెరిల్లా జోన్లుగా అభివృద్ధి చెందాయి. 90 నాటి వెసులుబాటు కాలంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించాడు. ఉవ్వెత్తున ఎగిసిన ప్రజా ప్రభంజనాన్ని ప్రభుత్వ వ్యతిరేక పోరాట దిశగా మలచడంలో తను ముఖ్యమైన పాత్ర వహించాడు.

1990లో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్లీనంలో కామ్రేడ్ మురళి రాష్ట్ర కమిటీలోకి ఎన్నికయ్యాడు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉత్తర తెలంగాణా పోరాట అనుభవాల వెలుగులో మిగతా ప్రాంతాల్లో వర్గపోరాటాన్ని తీవ్రతరం చేయడానికి తగిన నిర్ణయాలు చేయడంలో మంచి పాత్రను పోషించాడు. తాను రీజనల్ కమిటీ కార్యదర్శిగా వున్న 1989-95 కాలంలో రెండవ అప్రకటిత యుద్ధం నడుమనే ఉద్యమం నిలదొక్కుకుని నష్టాలను పూరించుకొని ముందుకు సాగింది. 1995లో జరిగిన అఖిల భారత ప్రత్యేక కాన్ఫరెన్స్‌లో కేంద్రకమిటీ ప్రత్నామ్నాయ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. 1997లో ఉత్తర తెలంగాణా స్పెషల్ జోనల్ కమిటీకి కార్యదర్శిగా, కేంద్రకమిటీ సభ్యుడుగా అయ్యాడు. 1990-96 కాలంలో తీవ్రమైన బీభత్సం నడుమనే ఉద్యమం అభివృద్ధి కావడంతో దిక్కుతోచని శత్రువు ఓటమిని అంగీకరించక మరో దాడికి సిద్ధం అయ్యాడు. ఈ నిర్బంధం మధ్యలో వుద్యమాన్ని నిలబెట్టడానికి కామ్రేడ్ మురళి తీవ్రంగా కృషి చేశాడు.

స్థానిక శక్తులు, చిన్న రాజకీయ పార్టీల పట్ల వారిలో అసంతృప్తిని నాటి మన నుండి వేరు చేయటానికి, విడదీసి ఒక్కొక్కరినే నాశనం చేయటానికి బెదిరింపులను, ఆకర్షణలనూ మిళితం చేస్తారు.

కామ్రేడ్ చౌఎన్‌లై

" సిద్ధాంతతానికి దూరమైన ఆచరణ చీకట్లో తడుముకోవటం లాంటిది. ఆచరణకు దూరమైన సిద్ధాఆంతానికి ప్రయోజనం లేదు." సిద్ధాంతాన్ని ఆచరణతో మేళవించాలని చెప్పడానికే సోవియట్ మిలటరీ అకాడమీ వాళ్లు ఈ నినాదాన్ని వచ్చేవారు. సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక వ్యవసాయ విప్లవ యుద్ధం నుంచీ ఉద్భవించిన మన చైనా రైతుల, కార్మికుల ఎరసైన్యం వాస్తవానికి చాలా గొప్ప ఆచరణ అనుభవమే కలిగి ఉంది. కాని నేడున్న పరిస్థితుల మూలంగా సిద్ధాంతపర అధ్యయనం లోపించటమనేది సాధారణంగా వుంది. వ్యవసాయ విప్లవాన్ని, జాతీయ విముక్తి పోరాటాన్ని కొనసాగించటం, భూస్వామ్య విధానాన్ని కూలదోసి, దేశవ్యాప్తంగా సోవియట్ రాజ్యాధికారాన్ని నెలకొల్పాలనే గొప్ప కర్తవ్యాన్ని తన భుజస్కంధాలపై వేసుకుని ఉంది. పస్తుతం సామ్రాజ్యవాదుల పోద్బలంతో కొమింటాంగ్ యుద్ధ పభువులు మనపై పెద్ద ఎత్తున కొనసాగిస్తున్న నాలుగు " చుట్టుముట్టి అణచివేత" క్యాంపెయిన్‌ల మధ్యలో ఉండి ఒక వైపు చైనా కార్మిక రైతాంగ సాయుధ బలగాలకీ, సామ్రాజ్యవాదులకీ మధ్య ముఖాముఖీ ఘర్షణలు జరుగుతున్న నేటి తరుణంలో, మునుపెన్నటికంటే ఎక్కువగా మన ఎరసైన్యం సైద్ధాంతిక అధ్యయనం, ఆచరణల ద్వారా తన సైనిక ఎటుత్వావాన్ని పెంచుకోవలసినఅవసరం ఉంది. ఎరసైన్యపు కమాండర్లు, రాజకీయ కమిస్సార్లు ఈ విషయంలో పత్త్యేకంగా ఆదర్శంగా ఉండాలి.

కామ్రేడ్ ఛూటే




జీరగూడెం దాడిలో స్వాధీనం చేసుకున్న ఆయుధాలు



అమరులకు నివాళ్ళు అర్పిస్తున్న పీ.ఎల్.జీ.ఏ



కసల్‌పాడ్ ఆంబూష్‌లో స్వాధీనం చేసుకున్న తుపాకులు

# భారత విప్లవ నేతలు కామ్రేడ్స్ శ్యామ్, మహేష్, మురళిల అమరత్వాన్ని ఎత్తిపడదాం!

విప్లవోద్యమ చరిత్రలో తమ నులివెచ్చని రక్తాన్ని త్యాగం చేసి ఎర్రజెండాకు మరింత వన్నె తెచ్చిన నాయకులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలు. నక్సల్బరీ అనంతరం మూడు దశాబ్దాల విప్లవోద్యమ చరిత్రలో భాగమై, భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు దీర్ఘకాల ప్రజాయుద్ధ సూత్రాలను అన్వయించి, దాదాపు రెండు దశాబ్దాలకు పైగా సాయుధ పోరాట నిర్మాణంలో స్వయంగా పాలుపంచుకొని నిరంతరం ప్రజలను అంటిపెట్టుకుని ఉద్యమాన్ని ఉన్నత స్థాయికి పెంపొందించారు. వారు రెండు పదుల జీవితం నుండి నాలుగు పదుల జీవితం వరకూ వెనుదిరిగి చూడకుండా నమ్మిన ఆశయం కోసం విప్లవోత్తేజం ఉట్టిపడేలా ఆదర్శంగా మెలిగారు. వీరు ముగ్గురూ ఆంధ్రప్రదేశ్ రాడికల్ విద్యార్థి ఉద్యమంలో చేరి, విద్యార్థి పోరాటాలకు నాయకత్వం వహించి ముందుకు నడిపారు. రైతాంగ విప్లవోద్యమంలో ముందు పీఠిన నిలిచారు. 70వ దశకంలో మునుపటి సిపిఐ (ఎం-ఎల్) అనుసరించిన దుందుడుకువాదం నుండి ఉద్యమాన్ని బయటపడేసి పార్టీని ప్రజాపంథా బాట పట్టించడంలో వీరి కృషి ప్రముఖమైంది. కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ జిల్లాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు, అనేక సమస్యలపై రైతాంగ పోరాటాలకు నాయకత్వాన్ని అందించి నూతన పర్‌స్పెక్టివ్ ప్రాంతాల ఉద్యమానికి పదును పెట్టి భారత విప్లవ నేతలుగా ఎదిగారు. కార్మిక, కర్షక, విద్యార్థి, మహిళా, ప్రజాస్వామ్య వుద్యమాలకు నాయకత్వం వహించారు. రాజకీయ, సైద్ధాంతిక అంశాలను అధ్యయనం చేసి వుద్యమానికి అన్వయించి పార్టీ, రైతాంగ గెరిల్లా దళాల, ప్రజా శ్రేణుల మన్ననలను చూరగొన్నారు.







## జగిత్యాల జైత్రయాత్ర చరిత్రకిచ్చిన అమూల్య కానుక కామ్రేడ్ నల్లా ఆదిరెడ్డి (శ్యాం)

కామ్రేడ్ శ్యాం(45) జగిత్యాల జైత్రయాత్ర నుండి ఎగిసిన పోరుకెరటం. జగిత్యాలకు జన్మనిచ్చిన కరీంనగర్ జిల్లాలోని కొత్తగట్టు గ్రామంలో ఆయన పుట్టాడు. నక్సల్బరీ, శ్రీకాకుళాల ప్రేరణతో విప్లవాల బాట పట్టిన విద్యార్థుల్లో ఆయన ఒకరు. 1974-75లో రాడికల్ విద్యార్థి సంఘం (ఆర్.ఎస్.యు.)లో భాగమై కరీంనగర్ విద్యార్థి శక్తిగా ఎదిగాడు. ఎమర్జెన్సీ కాలంలో డిగ్రీ చదువును మధ్యలోనే వదిలేసి పూర్తికాలం కార్యకర్తగా రహస్య జీవితంలోకి వచ్చాడు. కరీంనగర్- ఆదిలాబాద్ జిల్లాల్లో పనిచేసి జగిత్యాల జైత్రయాత్రకు దారులు వేసినవారిలో ఒకరిగా నిలిచాడు. 1978లో కరీంనగర్-ఆదిలాబాద్ జిల్లా కమిటీ కార్యదర్శి అయ్యాడు. ఈ రెండు జిల్లాలు విడిపోయిన తర్వాత ఆదిలాబాద్ మొదటి జిల్లా కమిటీకి కార్యదర్శి అయ్యాడు. 1980లో రాష్ట్ర కమిటీ సభ్యుడై, 1984లో రాష్ట్ర కమిటీ కార్యదర్శి అయ్యాడు. విద్యార్థి, రైతాంగ పోరాటాల్లో, నిర్మాణంలో విశేషమైన అనుభవాన్ని గడించిన ఆయన సింగరేణి ఉద్యమానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించి కార్మిక రంగంలోనూ విశేషమైన కృషి చేశాడు. 1984 నాటికి ఉద్యమం గణనీయంగా అభివృద్ధి చెందింది. ఉద్యమాన్ని ఎదిగించే క్రమంలో 1986లో కామ్రేడ్ శ్యాం శత్రుచేత చిక్కి జైలు పాలయ్యాడు. రెండేళ్ళ జైలు జీవితం తర్వాత వీరోచితంగా జైలు నుండి తప్పించుకుని ఉద్యమంలో భాగమయ్యాడు. 1990లో కేంద్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడయ్యాడు.

పార్టీ ఎదుర్కున్న రెండు సంక్షోభాలనూ ఓడించి పార్టీని ఐక్యంగా నిలబెట్టడానికి విశేషమైన కృషి చేసిన ముఖ్యుల్లో కామ్రేడ్ శ్యాం ఒకరు. కె.ఎస్. పార్టీ నుండి బహిష్కృతుడైన తర్వాత కొత్తతరం నాయకత్వం త్వరలోనే చేతులెత్తేస్తుందనే ఎద్దేవాను తిప్పికొడుతూ సైద్ధాంతికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందిన నాయకత్వ టీంలో కామ్రేడ్ శ్యాం ఒకరు. 1995లో జరిగిన అఖిల భారత ప్రత్యేక కాన్ఫరెన్స్‌లో కేంద్ర కమిటీకి ఎన్నికయి కార్యదర్శివర్గంలో సభ్యుడయ్యాడు.

సి.ఓ.సి. ఆధ్వర్యంలో ప్రారంభమైన మిలటరీ పత్రిక 'జంగ్' సంపాదక మండలి సభ్యుడిగా పనిచేశాడు. 1995 అఖిల భారత

(మిగతా 27వ పేజీలో........)